UNIVERSAL
LIBRARY
OU_204485
UNIVERSAL
LIBRARY

శ్రీ

సంపూర్ణరామాయణము

(ఆఱంకముల నాటకము.

కాంతామతి, శ్రీకృష్ణరాయబారము, గోపనార

మొదలగు నాటకములు రచియించిన

బద్దిరెడ్డి కోటీశ్వరరావుగారిచే

రచియింపఁబడినది.

ప్రకటనకర్త.

కురుకూరి సుబ్బారావు.

సరస్వతీ బుక్కుడిపో.

బెజవాడ, కృష్ణాజిల్లా.

కాకినాడ:

కె. సుబ్బారాయసోదరులచే

స్కేప్ అండ్ కో., లో ముద్రింపఁబడియె.

1928.

కాపీరైటురిజిష్టర్డు]

[వెల 1-4-0.

ఆంధ్ర నాటకములు.

శారదావిజయం	0	12
చంద్రకాంత	0	12
మహానంద	0	12
పాదుకాపట్టాభిషేకం	1	0
రామ రాజోద్వాహము	1	0

రామ నారాయణ కవులచే రచియింపఁబడినవి.

పాండవ జననము	0	10
పాండవ ప్రవాసము	0	12
పాండవోద్యోగము	0	12
పాండవ విజయము	0	12
పాండవాశ్వమేధము	0	12
సంపూర్ణ భారతము	1	4
సంపూర్ణోత్తర రామాయణం	1	4
ద్రౌపదీ వస్త్రాపహరణం	1	0
సంపూర్ణ శ్రీకృష్ణచరిత్ర	1	0
అహల్యాశాప విమోచనం	0	12
రామదాసు (భక్తిరసం) చక్కని సాంగులు కలవు	1	0
సత్యహరిశ్చంద్ర	0	12
పురూరవ	0	12
కుశలవ	0	12
శ్రీరామవిజయం కో॥ వేం॥	0	10
లలితా విజయము షో॥ వేం॥	1	0

బద్దిరెడ్డి కోటీశ్వరరావుగారిచే రచియింపఁబడినవి.

సంపూర్ణరామాయణం	1	4
శాంతామతి	0	12
రోషనార జహ్వారిబాయి	0	12
హనుమద్రామ సంగ్రామం	0	12

ఆంధ్ర నాటకములు.

మహానంద	1	0
జయంత జయపాలము	0	12
వైరాగ్యచింతామణి	1	0

శనగవరపు రాఘవశాస్త్రి గారిచే రచియింపఁబడినవి.

సంపూర్ణ భాగవతము	0	12
కబీర్ దాసీయము	0	12
ఫాలాఫ్ విజయనగర్	0	12
కృష్ణదేవరాయవిజయం	0	12

జమ్మలమడక లక్ష్మీనరసింహం గారిచే రచియింపఁబడినవి.

శ్రీరామ పట్టాభిషేకం	1	0
విజయ భాస్కరము	1	0
సత్యాబాయి	0	12
సురాజుద్దౌల లేక అసామాన్య	0	8
ప్రభాకర (వేశ్య)	0	8

ముత్తనేని వేంకటచెన్న కేశవులుగారిచే రచియింపఁబడినవి.

తులసీదేవి అనుసతీతులసి	1	0
చండిక (భయానకము)	1	0

నాటక సరస్వతి కవిగారివి.

వరవిక్రయం	1	0
రాధాకృష్ణ	1	0
మధుసేవ	1	0
చిత్రనళీయము	1	0
లవకుశ	1	0

ద్రోణంరాజు సీతారామారావు గారిచే రచియింపఁబడినవి.

శ్రీరామ జననము	0	8
శ్రీరామప్రవాసము	0	8

వలయువారు :— కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

శ్రీ

సంపూర్ణరామాయణము

(౭ అంకముల నాటకము.)

కాంతామతి, శ్రీకృష్ణరాయబారము, రోషనార మొదలగు నాటకములురచియించిన

బద్దిరెడ్డి కోటీశ్వరరావుగారిచే

రచియింపఁబడినది.

ప్రకటనకర్త,

కురుకూరి సుబ్బారావు

సరస్వతీ బుక్కుడిపో,

బెజవాడ, కృష్ణాజిల్లా.

ప్రథమముద్రణము 2000

కాకినాడ.

కె. సుబ్బారాయ సోదరులచే స్కేప్ అండు కో., లో

ముద్రింపఁబడియె.

1928.

కాపీరైటు రిజిష్టరు]

[వెల **1—4—0.**

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు :—

పురుషులు.

శ్రీ మహావిష్ణువు
బ్రహ్మేంద్రాదులు
దశరథుడు
వశిష్ఠుడు
విశ్వామిత్రుడు
శ్రీరాముడు
లక్ష్మణుడు
భరతుడు
శత్రుఘ్నుడు
పరశురాముడు
జనకమహారాజు
సుమంతుడు
గుహుడు
హనుమంతుడు
సుగ్రీవుడు
వాలి
అంగదుడు
సుషేణుడు
జటాయువు
రావణుడు
ఇంద్రజిత్తు
విభీషణుడు
మారీచుడు
అగ్ని
కొందఱు రాక్షసులు

స్త్రీలు.

భూదేవి
సీత
మండోదరి
త్రిజట
హావిర్జట
రక్తాక్షి
తాటక
తార - సుగ్రీవుని భార్య

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణరామాయణము.

ప్రథమాంకము.

ప్రథమదృశ్యము—క్షీరసాగరము.

[సముద్రమునకు దూరముగ బ్రహ్మాదిదేవతలు ప్రవేశము.]

అందరు— (అనుబంధము.)

(ప్రార్థనా నంతరము, లక్ష్మీద్వితీయుండైన విష్ణువు శేషతల్పుండై సముద్రమునం బ్రత్యక్షమగును.)

అందరు—హే లక్ష్మీనారాయణా! మాంపాహి. మాంపాహి.

విష్ణు—బ్రహ్మాదిదేవతలారా! మీరు వచ్చిన కారణమేమి?

ఇంద్రుడు—హే రమారమణా! ఆర్తత్రాణపరాయణా! నారాయణా!

సీ॥ దిక్కులేలిన మేము । దిక్కులేకున్నాము
పక్షిరాడ్వాహనా । పాహిపాహి

యముడు— యమలోకపరిపాల । నము దూరమయ్యెను
కరిరాజపోషణా । శరణుశరణు

ఋషులు— మునిలోకమున నగ్ని । కణములు జెలరేగ
భక్తచింతామణీ । పాహిపాహి

భూదేవి— భూభారమునకు నేను । మోయంగజాలను
నాథ! శ్రీలక్ష్మిప । నాథ! శరణు

బ్రహ్మ—గీ॥ సర్వమయ! సర్వలోకేశ! । సర్వసాక్షి
నీలవర్ణ! నిరంజనా! । నిర్వికార

యాపదుద్ధార! మా మొఱ లాలకించి
యభయ మొసఁగుము దైత్యుల నడఁపఁ దండ్రి!

జనకా! ధరాతలయమునఁ బులస్త్యకుమారుఁడగు రావణుఁ డస్మదీయ వర ప్రభావగర్వంబున జగత్త్రయము జయించి పాపభీతిలేక సంచరింపుచున్నాఁడు. వాని మూలమున లోకాలోకములు బెగ్గడిలుచున్నవి. భూదేవి భూభారమును సహింపలేక, దేవతలు తలయెత్తి తిరుగలేక, ఋషులు తపస్సమాధులయందు నిలువలేక, నిదే నిన్ను ధ్యానింపుచున్నారు. జారచోర దురాచారములు వానిసొమ్ము. అతండు మనుజునివలనఁ జచ్చునట్లు విధించితిని. నీవా లోకకంటకుని గీటడఁగింపకున్న నింక గత్యంతరము లేదు. తండ్రీ! భూభార నివారణార్థము నీ వవతరించినఁగాని, భువనత్రయమునకు శాంతి లేదు.

విష్ణు—బ్రహ్మాది దేవతలారా! తొల్లి కశ్యపమహర్షి, నన్నుఁ దనకు కుమారునిగ జన్మించుమని ప్రార్థించెను. అతఁడే యిప్పు డయోధ్యానగరమున దశరథుండను పేర రాజ్యమేలుచున్నాఁడు. నేనింక వానికిఁ బుత్రుండనై పుట్టెదను. యోగమాయ సీత యను పేర నయోనిజయై జనకభూపాలునకుఁ బుత్రిక గాఁగలదు. తన్మూలమున.

(అనుబంధము) [అంతర్ధానము నొందును.]

అందరు—ధన్యోస్మి. ధన్యోస్మి. (అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయ దృశ్యము—అయోధ్యానగర కొలువుకూటము.

[ఉచితాసనముల దశరథుఁడు, వశిష్ఠుఁడు కూర్చుండియుందురు]

దశ—మహాత్మా! పుత్రకామేష్టియాగమువలన, నాలుగు వేదములో యనఁ నలువురుపుత్రులనుబడసితిని. మీ కృపావలోకనమునఁ బుత్రులు విద్యాబుద్ధులం దసమానులై యున్నారు. పెద్దవాఁడనగుటచే వారి వివాహమహోత్సవముఁగూడ గన్నులారఁజూచి యానందించుకాల మెప్పుడాయని యువ్విళ్లూరుచుంటినిగదా?

వశి—రాజా! కొలఁదికాలములో నీయభీష్టమట్లే నెఱవేఱుఁగాక.

దశ—వశిష్ఠమునీంద్రా! నీయనుగ్రహమున్న నాకేది కొదువ?

సేవకుఁడు—(ప్రవేశించి) మహారాజా! విశ్వామిత్ర మునీంద్రులవారు దయచేసి యున్నారు. ఏమియాజ్ఞ?

దశ—ఓరీ! సత్వరము దోడ్కొనిరమ్ము.

సేవ—చిత్తము (నిష్క్రమించును.)

విశ్వామిత్రుడు—(ప్రవేశము.)

దశ—(ఎదురేగి) మహర్షితిలకా! వందనము. ఈయున్న యాసనమలంకరింపుడు.

(అనుబంధము.)

విశ్వా—(కూర్చుండి) రాజేంద్రా! సబాంధవముగ నీకుఁ గుశలమే గదా?

దశ—గాధినందనా! మీదయవలనఁ గుశలమే. దేవా! మీహోమజపాధ్వరాదులు నిర్విఘ్నముగ నెఱవేఱుచున్నవి గదా?

విశ్వా—దశరథేశ్వరా! ఏమని చెప్పవలయునో తెలియకున్నది.

దశ—అట్లనుచుంటిరేమి?

గీ॥ ఆర్య! భవదీయ హోమజ । పాధ్వరాదు
లేలకొనసాగకున్నవి? । యెవరువిఘ్న
కారకులో చెప్పుఁడు వారి । కంఠలూలుతు
భూరి తేజోజ్వల దివ్యత । పోధనాఢ్య!॥

మీరు విచారింపవలదు. మీయభిమతము మీరేర్చెదను. కోరినదెల్ల నొసంగెదను. కారణమేమో యెఱిఁగింపుడు.

విశ్వా—రాజేంద్రా! గొప్ప యుపద్రవమేమియు లేదు. కాని, నేనొక యాగముఁ జేయఁదలపెట్టితిని. కొందఱు రాక్షసులా యజ్ఞమునకు విఘ్నము నొసరింప వేచియున్నారు. కావున, యాగసంరక్షణార్థమై నీకుమారులగు రామలక్ష్మణులను నావెంటఁ బంపించితివేని, యజ్ఞము నిర్విఘ్నముగఁ గొనసాగించుకొని, వెండియు నీబిడ్డలను నీకప్పగించిపోయెదను.

దశ—(ఆశ్చర్యముతో) ఏమి! రామలక్ష్మణులనా?

విశ్వా—అవును.

దశ—మహాత్మా! మీరునన్నుఁ బరిహసించుటలేదుగదా?

విశ్వా—రాజా! పరిహాసముగాదు. నీకుమారద్వయమును నావెంటఁ బంపవలసినదని చెప్పుచున్నాను.

దశ—మునికులతిలకా! మీపలుకు లత్యాశ్చర్యము. మీకోరిక దురవగాహము. ఏమింటిరేని.

సీ॥ ఒకచెంపనెత్తుటి । నొకచెంపఁ బాలును
కొట్టఁగాఁ గారెడి । కుఱ్ఱవాఁడు
స్మృతిమించి కేరెడి । శుకపికధ్వనులకే
భీతిల్లి పోయెడి । పిన్నవాఁడు
పూఁదోట సంచార । మున నుస్సురంచును
సేదఁదీర్చుకొనెడి । చిన్నవాఁడు
పలికింపఁగా ముక్కు । పచ్చలారని కడుఁ
గసిగందుఁడైన నా । కన్నవాఁడు
గీ॥ భయదకీలాగ్ని శస్త్రముల్ । పట్టఁగలఁడ?
క్రూరదైత్యాన్వయంబును । గూల్చఁగలఁడ?
బాలుఁడేడ? మఖంబుఁగా । పాడుటేడ?
దశరథుఁడు లేఁడ? చక్కఁ । దపసితేఁడ !॥

ఆ దుష్టరాక్షసులెవరు ?

విశ్వా—దశరథా ! ఆ నిశాచరులు మారీచ సుబాహులు రావణుని పంపున మిన్ను మన్నెఱుఁగక వర్తింపుచున్నారు. ఆ దురాత్ములు శ్రీరామునియొక్క శిలీముఖాగ్నులఁగాని దహింపఁబడరు. కుమారులు పిన్నవారనెడి ప్రేమాలాపన మింకఁ గట్టిపెట్టి నావెంటఁ బంపుము. శుభములు వడయఁగలరు.

దశ—(భయాశ్చర్యదుఃఖములతో) దేవా ! ఇదియొక్కకోరిక (అనుబంధము 3)

గీ॥ విలయకాలాగ్ని పిడుగు నా । మీఁదఁబడిన
వార్ధులుప్పొంగి నను ముంప । వచ్చియున్న
నోర్చెదను; రామునెడబాసి । యున్న నిముస
మొక్క యుగమౌట, నెడబాటు । కోర్వఁగలనే? ॥

లోకవిద్రావణుఁడగు రావణుని పనుపున విహరించుచున్న రక్కసుల నుక్కడంప మానవమాత్రులకే గాదుగదా? బ్రహ్మేంద్రాదులకైనఁ దరమా? భండనమున కోదండపాణులై, దండితారాతికండలఁ జెండాడ నాపసికూనలకుఁ దరమా? ఈపట్ల నన్ను క్షమింపవలెను.

విశ్వా—అసత్యవాది ! అర్కవంశోద్భవుండవై రాజరాజేంద్రుఁడవై, మావంటి ఋషీశ్వరుల కభయమిచ్చి వెనుకాడుచుంటివా? (అనుబంధము)

గీ. సత్యసంధునివోలెనగ ౹ సత్కరించి
అడిగినది యిచ్చువాడ నం ౹ చభయమొసఁగి
యన్నృత మాడంగఁదగునె? స్వ ౹ ల్పాంశమునకు
బుట్టబోఁడిఁక నీవంటి ౹ భూవిభుండు॥

ఛీ! ఛీ! సూర్యకులమునకుఁ గళంకముఁ దెచ్చిన నీముఖావలోకనము మహానంతి వారికి కళంకముసుమా! నీకులగురుని ప్రబోధమిదియే కాబోలును! ఓప సిష్ఠా! పాపభూయిష్ఠా! నీవు దుర్వృత్తిచేఁ బొట్టబోసికొనువాఁడవు గనుక నే, శిష్యునిగూడ నీయంతవానిగఁ జేసి కులుకుచున్నావు, లేదేని, నీవయిన మందలించి మదభీష్టంబు నెఱవేర్చకుందువా ద్రోహీ!

వసి—(స్వగతము) "ఉలుముతినిని మంగలముమీఁదఁబడి" నట్లున్నది వీనికోపము. నేనిప్పుడు వీనితో వాగ్వాదమునకుఁ బూనుకొంటినేని కార్యభంగమగును. రామలక్ష్మణులను వీనివెంట బంపుటె ముఖ్యకర్తవ్యము. (ప్రకాశముగ) రాజేంద్రా! ఆడితప్పుట యన్నృతదోషమేగాక, సుక్షత్రియవంశమునకొక మచ్చఁ గల్పించినవాఁడవగుదువు. కావున, రామలక్ష్మణులు బాలురని శకం పక, వీనివెంటఁబంపుము. ఇతం డఖిలాస్త్రశస్త్రవేది. మహామహిమాన్వితకీర్తి విస్తారుఁడు. వీనిమూలమునఁ గుమారకు లపారధనుర్వేదపారంగతులై, యశఃకాములై, వీరవిజయహర్షితులై శుభములు వడయఁగలరు. విచారముడిగి, నాయాజ్ఞఁ బాలింపుము.

దశ—గురువర్యా! మీరు లోకజ్ఞులు, మీయాజ్ఞ శిరమున ధరించితిని. (విశ్వామిత్రునితో) మునిచంద్రమా! లేక లేకఁగలిగిన సుకుమారులగుటచేతను, పసిబాలురగుటచేతను, పుత్రవాత్సల్యముచేతను, వెనుకాడిన నాయపరాధము మన్నింపవలయును. నాతనయుల నిదే మీవెంటఁబంపించెదను. సేవకా! నాయాజ్ఞగా రామలక్ష్మణులను తోడ్కొనిరమ్ము.

సేవ—చిత్తము. (లోనికేగి రామలక్ష్మణులతో బ్రవేశము.)

రామలక్ష్మణులు—జనకా! వందనము. గురూత్తమా! నమస్కారము.

దశ—వసి—కల్యాణమస్తు.

దశ—కుమారులారా! విశ్వామిత్ర మహర్షికి నమస్కరింపుఁడు.

రామలక్ష్మణులు—మునీంద్రా! వందనములు.

విశ్వా—కల్యాణమస్తు.

దశ—మునికులోత్తమా!

గీ॥ బిడ్డలేకేక, నరువది । వేలయేండ్లు
కవల హరికృపచేఁగంటి । నాత్మజులను
పుత్రి వాత్సల్యమున నేను । బొగిలకుండఁ
ద్వరగఁ దోడ్కొనిరమ్ము ప్ర । తిజ్ఞఁగొమ్ము॥

(వానికప్పగించును.)

విశ్వా—రాజేంద్రా! నీవుమాత్రము చింతింపవలదు. కుమారు లఖండవిజయశంఖారవంబులతోఁ జెంగటికుమారునివలెనచ్చి, నిన్నానందవారిధినోలలాడింపఁగలరు.

దశ—చిత్తము. బిడ్డలారా! మీరీమహర్షిసత్తమునితోఁ బోయి యాగసమాప్తిఁ జేసి వెంటనేరండు.

రామలక్ష్మణులు—చిత్తము. (వసిష్ఠునకు, దశరథునకు నమస్కరింతురు.)

దశ—వసి—శుభమస్తు.

దశ—నాయనలారా! మిమ్ముఁ గొంతదూరము సాగనంపివచ్చెద పోవుదము రండు. మహాత్ములారా! దయచేయుఁడు. (మునులవెంటనే దశరథుఁడు, బిడ్డలతో నిష్క్రమించును.)

—♦—

తృతీయప్రవేశము—అరణ్యము.

—విశ్వామిత్ర, రామ, లక్ష్మణులుప్రవేశము.—

రాము—దేవా! మనమిప్పుడు గంగానదిని దాటి వచ్చితిమి గదా! గమ్యస్థలమింకెంతదూరమున్నది?

విశ్వా—రామా! ఈభీకరారణ్యమే గమ్యస్థలము.

లక్ష్మ—మహాత్మా! మదగజశరభశార్దూలగండభేరుండ ఖడ్గకంఠీరవగవయవరాహ మహిషమహోరగాది సంయుతంబగు నిమ్మహాటవి చూపరులగుండె లవియఁజేయును గదా?

రాము—మునీంద్రా! దురవలోక్యమై, దుర్గమోగ్రమై, దురవగాహమై, దుష్టమృగసంకులంబైన నీవనమిట్లుండుట కేమి కారణము?

విశ్వా—రామలక్ష్మణులారా! ఈప్రదేశము తొల్లి కరూశదేశమని పిలువఁబడు చుండెడిది. తాటకియను దుష్టరక్కసి, మారీచసుబాహులను పుత్రులఁగాంచి, దేశమంతయు నాశనముఁజేసియున్నకతన, నాఁటినుండి నేఁటివఱకిట్లరణ్యముగనున్నది. దీని సమీపమందే యారక్కసి నివసించుచుండును. దానినే మీరిప్పుడు వధింపవలసియున్నది.

లక్ష్మ—దేవా! ఏమంటిరి?

గీ॥ క్షాత్రముగఁ గేలనస్త్రశ । స్త్రములఁబట్టి
యబలఁజంపునె? సుక్షత్రి । యాన్వయుండు

రాము— స్త్రీఁ జంపుటవీరమే? । సిగ్గుగాదె?
పాతకముఁగాదె? దుర్గతిఁ । బడయవలదె?.

విశ్వా—శిష్యులారా! మీనుడులు సత్యమే. కాని, లోకోపకారార్థమై లోకకంటకియగు రక్కసి నుక్కడంచుట ధర్మేతరముఁ గాదు. మీరీవిషయమున సంశయింపక నాయాజ్ఞఁ బాలింపుఁడు.

రాము—లక్ష్మ—చిత్తము.

విశ్వా—నాయనలారా? మీరింక ధనుర్జ్యారావముఁగావింపుఁడు. ఘుంకారవాక్రాంతమగు ధ్వని నాకర్ణించినంత నాదానవి మిమ్ముఁ జూడవచ్చును.

రాము—మీయాజ్ఞఁబాలించెదము. ఇదే ధనుష్టంకారము సేయుచున్నాము.

(ఇరువురు నారులు మ్రోగింతురు.)

తాటకి—(ప్రవేశించి మహాకోపముతో) అరే! దురాత్ములారా! ఛీఛీ! నావనమున నారులు మ్రోగించి, మృత్యువును వెంటఁగొని తెచ్చుకొనిన మీర లెవ్వరురా? (మీఁది కుఱుకును.)

లక్ష్మ—అన్నా? ఏమీ వికృతాకారము?

రాము—తమ్ముఁడా! దీనిఁజూచిన జగత్త్రయమైన నడఁగనుగదా?

విశ్వా—రామా! రామా; ఆలసింపకు. శరముఁబ్రయోగింపుము.

రాము—చిత్తము. (బాణము సంధింపుచుండును.)

తాటకి—(అనుబంధము 3) (మీఁదికేగును.)

రాము—దుర్మతీ! ఇదేచచ్చితివి. (బాణము విడుచును,)

తాటకి—హా! హా! (అని నేలఁగూలును.)

విశ్వా—రామచంద్రా! ఇది నేలఁగూలినది. ఇంక భయము లేదు.

రాము—మునిచంద్రా! మీ యాగమింక నిర్విఘ్నముగ జేసికొనవచ్చునుగదా ?

విశ్వా—రామా! దీనితో నైనదా? దీనికి కుమారులగు మారీచసుబాహులున్నారు. వారుఁగూడ మడిసినఁగాని యాగము పూర్తికాదు. కొలదిసేపటికి వారు రాక్షసులుఁగూడ రావచ్చును.

రాము—రానిండు. వారియొక్క మార్గమున కడ్డగించెద.

లక్ష్మ—అయ్యలారా! భగవానుఁడు పశ్చిమసముద్రమునఁ గ్రుంగుచున్నాఁడు. సంధ్యానుష్ఠానములను దీర్చుకొనివచ్చిన బాగుండునుగదా!

విశ్వా—అట్లనే యొనర్చెదము. రామభద్రా! నావద్ద నభేద్యములగు దివ్యాస్త్రశస్త్రము లనేకములుగలవు. అవన్నియు నీకొసంగెద. ఆకసంబున నదీతీరమునకుఁ బోవుదము రమ్ము. నీ వందు సుస్నాతుఁడవై పరిగ్రహింపవలయును. రండు పోవుదము.

రాము—చిత్తము. (అందఱు నడచుచుందురు. రాముని పాదస్పర్శవలన పాషాణ మహల్యయగును.) దేవా! ఏమీయద్భుతము?

విశ్వా—కౌసలేయా! ఈమె గౌతమఋషిభార్య. అహల్యాదేవి.

అహ—(చేతులు మోడ్చి) హేరామచంద్రా! పతిశాపవశమునఁ బాషాణమై యనేకవేలసంవత్సరములనుండి పడియుంటిని. నేఁడు మీపాదస్పర్శభాగ్యమున శాపవిముక్తయైనది. నీచరణసరోజములకివే సహస్రవందనములు.

రాము—సాధ్వీశిరోమణీ! ఇంక నీభర్తను గూడి సుఖింపుము.

అహ—విశ్వామిత్రమహర్షీ! వందనములు. పతినన్వేషింప నసమర్థను.

విశ్వా—అమ్మా! చింతింపకుము. మా వెంటరమ్ము, నిన్ను నీభర్త సన్నిధానమునకుఁ జేర్చు మార్గముఁజూపించెద. (నడచుచుందురు.)

అహ—చిత్తము. (అందరు నిష్క్రమింతురు.)

—♦—

చతుర్థదృశ్యము. జనకునియాస్థానము.

[విదేశరాజబృందముతో జనకుఁడు సింహాసనాసీనుఁడై యుండును, రామలక్ష్మణులు విశ్వామిత్రునితో నున్నతాసనములఁ గూర్చుండియుందురు]

రావణుఁడు—(లేచి నిలువఁబడి) జనకరాజేంద్రా! మహేశ్వరుని విల్లు విఱువ మనుజేంద్రు లసమర్థులు. శివభక్తాగ్రగణ్యుఁడు లంకాధినాథుఁడు సమస్తసురాసుర

మర్త్యలోక విద్రావణుఁడగు నీరావణుని దేవిల్లునెత్తి రెండుముక్కలుగఁ జేసి, విజయలక్ష్మీ కరగ్రహణ మొనరింపఁగలవాఁడు. చూచెదము! (పోయి విల్లుస్పృశించును)

జన—(గాధేయునితో రహస్యము) మహాత్మా! ఈరావణునివలన నాకేమైన కీడు రాదుగదా?

విశ్వా—రాజేంద్రా! ఆపరాక్రమము వానికసాధ్యము. భయపడవలదు. చూచుచుండుము.

రావ—(విల్లు లేవనెత్త నిలువలేక సిగ్గుపడి కన్నుమూసి తనలో) ఆహా! ఈచాపమువలన నాబ్రతుకు వ్యర్థమైనదిగదా?

విశ్వా—జనక రాజేంద్రా! భూచక్రమునగల మహారాజులందరీ విల్లువిఱువలేక సుఖాసీనులై యున్నారుగదా! ఇదిగో చూడుము. వీరిద్దరు దశరథనృపప్రియసుతులు. రామలక్ష్మణులు. దశరథాత్మజులు (రాముని చేయిఁ బట్టుకొని) ఈ నీలమేఘశ్యాముఁడు—తాటకాసుబాహుసంహారుఁడు—అహల్యాశాపమోచనుఁడు—శ్రీరామచంద్రుఁడీ శివధనుస్సు ద్రుంచును. ఆజ్ఞనొసంగుము.

జన—చిత్తము.

రావ—(స్వగతము) నాచేఁ బట్టలేని విల్లా? ఔరా! ఎంతటి శాస్త్రజ్ఞులు గేఁబడించిన ధనుర్ధరులు. మంచిది. (నిలఁబడి చూచుచుండును)

విశ్వా—రామా! దశరథరామా! విజయరామా! ఈశ శరాసన మారోపింపుము:

రాము—చిత్తము. (నమస్కరించును)

విశ్వా—విజయీభవ. కల్యాణమస్తు.

రాము—(విల్లుఁ జేతఁబట్టి)

మ॥ గురుఁడో రాజఋషీశ్వరుండు మదినెంచన్ । కోదండ శస్త్రాస్త్ర శౌ
ర్య రమావైభవ కీర్తినాకొసఁగినాఁ । డాతండు చేఁబట్టు విల్
విఱువన్ నాకాజ్ఞనొసంగె; చాపమ! కృపన్ । వీక్షించి సీతాస్వయం
వరశుల్కంబవు గానఁ ద్రుంపవలసెన్ । వైరస్యముల్ వీడుమా॥

(విఱువఁగ రెండగును. పరరాజులందఱు నిష్క్రమింతురు)

అందరు—భళిభళీ! (చప్పట్లు గొట్టెదరు. పైనుండి పుష్పవృష్టి గురియును)

జన—(సీతతో) కుమారీరత్నమా! పుష్పదామము మీరాకుమారుని గళమున నలంకరింపుము.

సీత—(రాముని స్కంధమున పుష్పమాల వైచి సలజ్జయై నిలువఁబడును)

(అందరు జయజయధ్వానములు సేయుదురు)

జన—మహాత్మా! అవతారపురుషుఁడగు శ్రీరామచంద్రుని నల్లునిగఁ బడయుటచే నేనెంతయు ధన్యుఁడ నైతిని. వెంటనే దశరథేశ్వరునకు శుభలేఖ వ్రాయించి వివాహప్రయత్నములు సలిపెదను. లోనికేఁగుదము దయచేయుఁడు. (సీతతో జనకుఁడు లోనికేగును)

విశ్వా—మంచిది. రామలక్ష్మణులారా! పోవుదముగాక. (జనక విశ్వామిత్రులు లోనికేగుదురు)

——

పంచమదృశ్యము—అయోధ్యామార్గము.

[రథారూఢులై రామలక్ష్మణ దశరథ వసిష్ఠాదులు ప్రవేశము]

(తెరలో)

ఓ క్షత్రియసంభూతులారా! అయోధ్యానగరవాసులారా! శివధనువు విఱిచిన దశరథాత్మజుఁ డెందున్నవాఁడు ?

దశ.—(భయభ్రాంతుఁడై) భూసురోత్తముఁడగు భృగురాముఁడు క్షత్రియ కాలానలుండై యిదె వచ్చుచున్నాఁడు? శివధనుర్భంగమునకు కోపోద్దీపితుఁడై మమ్మేమిసేయు నోగదా ?

వసి.—రాజేంద్రా! భయపడవలదు. పరశురాము విక్రమాటోపదర్పాపహరుండగు మన రాముండు లేఁడా ?

లక్ష్మ—జనకా! అతండు క్షత్రియాంతకుఁడని కదా! భయపడుచుంటివి.

గీ॥ రాక్షస విరాముఁడగు రఘు। రాముఁడుండ
పరశురామునిఁగని భయ। పడఁగనేల ?

రాము—జనకా! కులగురువులగు వసిష్ఠమునీంద్రుల కరుణావలోకనము, మీదయావిశేష మపారముగనప్పుడు

గీ॥ భార్గవుఁడెకాదు, ముక్కంటి। వచ్చియున్నఁ
బోరి, జయలక్ష్మిఁ బడసెదఁ। బొగలకయ్య!॥

(పరశురాముఁడు పరశువుఁబూని ప్రవేశము)

పర—మదోన్మత్త క్షత్రియహతకులారా ?

చ॥ మఱచెనె? రాజవంశముల । మారణఁ జేసిన మా కుఠారమున్
మఱచెనె ? గర్వచిత్తుఁడయి । వీరముఁ జూపఁ బురారిచాపమున్
విఱువఁగఁ జేసినట్టి రఘు । వీరుని రాముని ఖడ్గపాణి నీ
పరశువుచేతఁ గూల్చి, యిన । వంశము ధ్వంసముఁ జేతుఁ జూడుఁడీ॥

హరధనుర్భంగవిజయగర్వాంధకారసంచారపరాయణుండగు రాముఁ డెందున్న వాఁడు ?

రాము—(నిర్భీతితో) లోకైకవీరవిజయభార్గవ భగవానునకు రాముఁడిదే నమస్కరించుచున్నాఁడు.

పర—ఏమి నీవా రాముఁడవు? ఓరీ ! మనుకులపవిత్రా !

ఉ॥ ధీరుని గార్తవీర్యుని వ । ధించియు; నిర్వది యొక్కమాఱు వే
ర్వేరుగ నేఱియేఱి పృథి । వీశులఁ బట్టి పరశ్వధంబుతోఁ
జీరిన వానికంఠమున । జీవములుండఁగ నెగ్గుఁ జేసి నా
వార ! పినాకముం విఱచి । యల్పునిఁ జేసితె క్రైణుకేయునిన్॥

శివశిష్యుఁడఖిలాస్త్రశస్త్రములు సన్యసించియు, గురుధనుర్భంగవ్యళీకమువలన వెండియు శత్రుశేషము నిర్మూలింప వచ్చియున్నాఁడు. ఇంక నీమగంటిమిఁ జూపి సమరవిజయివి కమ్ము.

రామ—మీయాశీర్వచన మమోఘమగుఁగాక. మహానుభావా ! భవదీయ గురుచాపము నాకరస్పర్శమాత్రమున విఱిఁగినదిగాని, నేఁ జేసిన దేమియు లేదు.

పర—ఓరీ ! కపటీ ! అట్టులయిన పరశువువలన ప్రతిఫల మనుభవింపుము.

రాము—దేవా ! జన్నిగట్టులపై నిక్ష్వాకువంశజులు కత్తిఁ గట్టఁజాలరు.

పర—ఏమంటివి ? సమస్త రాజరక్తప్రవాహముల నీధరావలయము నీ రేణుకం జేసిన పరశురాముఁడు నట్టి పాఱుఁడని తలంచితివిగా ?

రాము—అట్లనుకొనలేదు. నీవు నీతల్లినిఁ జంపి, భూమి నీ రేణుకం జేసితివని తలంచితిని.

పర—ఓయవివేకీ !

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణ రామాయణము

ద్వితీయాంకము

ప్రథమదృశ్యము — కైకమందిరము.

[కైక, మంథర ప్రవేశము.]

కైక — మంథరా! నీ వింతదనుక నెక్కడ నుంటివే?

మంథ — ఎక్కడ నుంటే నేమి? ఏడ్చుచున్నాను.

కైక — అదేమే! నీ కింత కష్ట మేమివచ్చినది?

మంథ — ఏదో కొంచెము కష్టమైన దుఃఖపడనేల? నేఁడు నీవు దిక్కుమాలినదాన నగుదునని కలనైనం దలంపనైతిని.

కైక — ఛీ! కేకయరాజపుత్రి పతిరక్షితనగు నేనేల దిక్కులేనిదాన నైతినే?

మంథ — కాగలున్నది. ముందు నీకిది తెలియకున్నది గదా? “[illegible] రాముని న బూషితరాలివి” దనిపించుకున్నది.

కైక — మంథరా! అట్టులుంటే నేమి? నీకేమైన మతిభ్రంశమాయెనా? నాకేమి? దుర్గతి సంభవించు టేమి?

మంథ — నీవు దశరథరాజేంద్రుని ప్రాణాధిక వగుట నింతకాలము, స్వేచ్ఛగ విహరించితివి. ఇంకేమున్నది? నీటనుండి వెలువడిన చేపగతి సంప్రాప్తమయినది?

కైక — ఓసీ! ఇప్పుడు నీకేమిముప్పు వాటిల్లినది? నావలన నీకేమైన ననాదరణ గలిగెనా?

మంథ — నీవు చేయలేదు. చేయుచున్నారు.

కైక—చేయున దెవ్వరు? చేసెడిదేమి?

మంథ—చేయునది రామపట్టాభిషేకము. ఇఁకఁ జేయఁబోవునది దాసీత్వము.

కైక—(సంతోషముతో) ఏమే! నా శ్రీరామచంద్రుని పట్టాభిషేకమహోత్సవమా? ఆహా! నేఁడెంత సుదినము. నీవీ శుభవార్తఁ దెచ్చినందులకు ముక్తాహారము గ్రహింపుము. (తన మెడనున్న హారము మీయఁబోవును.)

మంథ—వలదు. వలదు. అది నీయొద్దనే యుండనిమ్ము.

కైక—సంతోషసమయమున పారితోషికము నిరాకరించెద వేమే?

మంథ—కంపెడు దుఃఖ మంధకారమై నన్నావరించుచున్నను, విచారింపక సంతోసింపుచున్న నిన్నుఁ జూచి పారితోషికముఁ బుచ్చుకొనలేకపోయితిని.

కైక—ఓసీ! మందమతీ! రామపట్టాభిషేకసమయమున నాకు దుఃఖ మేమిటే? నీకేమైన మతి చలించెనా?

మంథ—నాకేమియు మతిభ్రమణము కలుగలేదు. నేఁటితో నీరాజ్ఞత్వమునకుఁ దిలోదకములు విడువవలయును కదా? ఏమనిన, శ్రీరామపట్టాభిషేకమే కారణము. రాముఁడు పట్టభద్రుఁడైన మరుదినమునుండి, నీసవతి కౌసల్యకు రాజమాతృత్వభాగ్యోదయమైనట్లగుఁగదా? ఇంక, నీవామె సేవకురాలవు. నీకుమారుఁడగు భరతుఁడు రామునకు భృత్యుఁడు. ఇప్పుడు గాకింకేమున్నదమ్మా! దశరథుఁడు నీగీచినగీత దాటఁడని మురిసిపడితివిగదమ్మా! ఎంతమాయకాఁడమ్మా! నీమీఁద లేనినెనరుఁజూపి, చిట్టచివరకు ముసలి కౌసల్యను పెద్దఁజేసి, నీకు గొంతుకోఁత దెచ్చినాఁడుగదమ్మా! నీపతికి నీయందనురాగమే శాశ్వతమైన నీకుమారుని పట్టభద్రుని జేయకుండునా? ఏమి చేసెదవు? నీకర్మమిట్లు కాలిపోయినదమ్మా!

కైక—మంథరా! నీవు నా శ్రేయముఁ గోరుదానవగుట నిజమే వచించితివి. రామపట్టాభిషేకానంతరము నాపతి నా మోమైనఁ జూడఁడు.

మంథ—నిజము. కౌసల్యాదేవికి మాత్రి ముఖాషిగము సేయవలదా?

కైక—హా! హతభాగ్యనుగదా!

మంథ—అంతేకాదు. ఇంక మీజీవితమే దుఃఖభాజనము.

కైక—మంథరా! ఇంకనాగతియేమి? నేనీ పరాభవాగ్నిఁబడి దహింపఁబడవలసినదేనా? నాకుమారుని జీవితానందచంద్రిక యస్తమింపవలసినదేనా? అయ్యో! తరుణోపాయములేదా?

మంథ—నేనదే యోచించుచున్నాను.

కైక—నిరాధారజీవితమునకు మరణమే శరణ్యముగదా!

మంథ—కైకేయీ! తొందరపడకుము. రేపుగదా పట్టాభిషేకము. కొలదిసేపటికి నీనాథుండు నిన్ను సందర్శింపవచ్చును. ఏదేని యుపాయ మాలోచించి నాథునిఁ బ్రసన్నుని జేసికొనుము. నేటిరాత్రికి నీపతి నీవలలోఁ జిక్కి యుండును. యోచింపుము.

కైక—అయ్యో! నాకెంత యదృష్టమా!

మంథ—అదృష్టదేవత నీయందు మూర్తీభవించి యున్నది. ప్రియయుక్తముల నెంతటి కార్యమైన సాధ్యమగును.

కైక—మంథరా! నీమేలు మఱువను. నీవే యేదైన నుపాయముఁ జెప్పి నన్నుద్ధరింపుము. నీకంటె నాకాప్తులు లేరుగదా?

మంథ—(యోచించి) కైకేయీ! చెప్పెద వినుము. తొల్లి శంబరాసురయుద్ధంబున, నీనాథుఁడు నీకు రెండువరము లిచ్చియుండెనుగదా!

కైక—అవును. అయిన;

మంథ—నీపతి యొసంగిన వరములు జ్ఞప్తికిఁ దెచ్చి, యావరముల నిరాకరింపక జేయవలసినదని చెప్పుము.

కైక—బహుబాగుగ మంథరా! విషమావస్థయం దిట్టిసాయముఁ గావించిన నీకిదే బహుమానము. (ఆహార మొసఁగును)

మంథ—(పుచ్చుకొని) అంతయు నీదయావిశేషమే గదా!

కైక—మంథరా! ఒకమాట. రాజేంద్రుఁడిందులకు సమ్మతించునే యనుకొనుము. రాముఁడసూయాగ్రస్తుండై భరతునకేదేని యపకృతి సేయఁడుగదా?

మంథ—అవును. అదియును విచారింపవలసినదే. దానికొకయుపాయముఁ జెప్పెద వినుము. రెండవవరము, పదునాలుగేండ్లు రాముఁడరణ్యవాసము సేయునట్లు కోరుకొనుము. పితృవాక్య పరిపాలనార్థమై రాముఁడడవికేగుట నిజము. పిమ్మట భరతరాజ్యము వర్ధిల్లఁగలదు.

కైక—మంథరా! బలేయుక్తి వెదకితివే! నిరాటంకముగ రాజ్యశ్రీల నపహరింపఁగలను. కాని, నీవు నావెనువెంటనే యుండవలయునుసుమా?

మంథ—అట్లేయుండెదను. కాని, నీవు నీభర్త వచ్చుసరికి, యలంకారరహితవై శూన్య మందిరమునఁ బవ్వళించి యుండుము. రాజేంద్రుఁడు వచ్చినవెను

క నీయూరావచ్చుశక్తి నుపయోగించి, వానినోటనుండి వరము వచ్చునట్టుల పలి
కించి, పిమ్మట కర్తవ్యమునకుఁ గడంగుము. నేఁబోయివచ్చెద.

కైక—పొమ్ము. నేను నాపనిమీఁదనుండెద. (ఇరువురు నిష్క్రమింతురు.)

ద్వితీయదృశ్యము—అంతఃపురము.

[ముసుగువెట్టుకొని కైకపరుండియుండును—దశరథుఁడు ప్రవేశము.]

దశ—(దిశలుబరికించి) ఔరా! ఏమియాశ్చర్యము. కేకయరాజపుత్రి విస్మృతాకార
ముగ నేలఁబండెనేమి చెప్పుమా?

సీ॥ సారంగనేత్రి! మేల్ । శయ్యాతలముఁబాసి
ముసుఁగిడి, నేలపైఁ । బొరలనేల?
పుష్పవతీ! పట్టు । పుట్టంబు గొల్లక
గుసుఁజీర్ణచేలంబు । గట్టనేల?
కేకయరాజపుత్రి! । కీల్జడవిదలించి
క్రొవ్విరుల్ నేలపైఁ । గొట్టనేల?
కంజాక్షి! మణిమయ । కనకభూషణములు
మేన్ధరింపకఁ బార । వేయనేల?
గీ॥ ఇందుముఖి! నాదుకీర్తికా । సుందరాకృతి
ముసుఁగు తొలఁగించి, నాయందు । దోసములున్న
దండనము సేయరాదె? దా । సుండఁగానె?
కరుణఁజూడవె! కావవే! । కౌఁగిలియవె!॥

(ముసుఁగుఁదీయఁబోవును)

కైక—(విదలించుకొని లేచి ముందుకువచ్చి) చాలుఁజాలు. అవలఁబొమ్ము.

దశ—దేవీ! నావలనగలిగిన యపరాధమేమి? [అనుబంధము 6]

[అనుబంధము 7]

కైక—అబలనగుట, నీకపటానురాగపాశబంధీకృతమే యపరాధమునకు గారణము.

దశ—ప్రియసఖీ! అకారణముగ నన్నేలదూఱెదవు?

కైక—అవును. నిన్నుదూఱుట నాదే లోపము.

దశ—కైకేయీ! నీవలన లోపముగల్గనని నేఁజెలుపఁగలనా? ఏల యీనిష్ఠురోక్తులు. కారణముఁ దెలుపరాదా?

కైక—కారణమా? పట్టంపురాణియగు నీకౌసల్యాదేవితో మంతనములాడుచు, రామపట్టాభిషేకోత్సవమున లగ్నమైయున్నవాని కొక కారణముఁగానల యునా? ఈకైకేయి యేమూలఁబడి చచ్చిననేమి?

దశ—ప్రాణేశ్వరీ! నిష్కారణముగ నిష్ఠురములాడుకొని నన్నుఁగలఁచ వెట్టెదవేల? నావలన నీకేమిలోపముఁగలిగెనదో నదింపుము. నాప్రాణమైన నర్పించెదను.

కైక—తొల్లి నాకిచ్చెదనని వాగ్దానముఁ జేసిన వానినిచ్చినఁజాలు. మఱియొండవసరములేదు.

దశ—నే జేసిన వాగ్దత్తమేమి?

కైక—అదియుఁగూడ జ్ఞప్తిలేదా?

దశ—నిజముగ జ్ఞప్తిచాలదు. నీవు చెప్పఁగూడదా?

కైక—మంచిది. చెప్పెదవినుము. తొల్లి శంబరాసురయుద్ధంబున, రెండు వరములు మీరు నాకిచ్చియుంటిరి. నిజమేకదా:

దశ—అవును.

కైక—ఇప్పుడా రెండువరములు నాకు దయచేయవలయును.

దశ—అబలా! ఇంతమాత్రమున కింత రాద్ధాంతమేల? అట్లె యిచ్చెదను. కోరు కొనుము.

కైక—ఆడి తప్పవుకదా?

దశ—అర్కవంశజు లనృతవాదులుకారని యెఱుంగవా?

కైక—అవును. చెప్పెదవినుము. మొదటివరము నాకుమారుఁడగు భరతుని పట్టాభిషేకము. రెండవవరము రాముఁడు పదునాలుగేండ్లరణ్యవాసముఁ జేయుట.

దశ—(గుండెబాదుకొనుచు) ఆ! కైకా! కైకా! ఏమంటివి?

కైక—భరతునకు పట్టాభిషేకము. రామునకరణ్యవాసము.

దశ—హా! రామా! రామా! (మూర్ఛిల్లి లేచి) ఓసీ! పాపినీ! రాక్షసవంశనాశనీ! ఎంతద్రోహముఁ దలపెట్టితివే? ఎంతమాయ బన్నితివే?

ఉ. చక్కనిచుక్కనంచు మన । సారనుఁగోరి వివాహమాడి పె
క్కువఁజూపినందులకు । మాయురె! క్షణకాలసర్పమై

గ్రక్కుతివా! విషాగ్ని; చిర । కాలపరివర్ధిత వంశవృక్షముఁ
జక్కడఁగింప; నోసి! కుల । నాశని! యెక్కడ దాపరించితే? ॥

కైక — అవునవును. నీవిచ్చినవరములు బ్రసాదింపుమని నందులకా? నేను భీషణకాలసర్పమైతిని? సత్యసంధునివోలె మొదట డాంబికములును, పిదప నప్రియములునా? నీ వనృతవాదివని తెలిసినచో నేనేల నిన్నడిగెదను. నావలన నీ కెందులకీ కోపతాపములు? ఇప్పుడు మించిపోయిన దేమి? నీవరములువలదు. నీరాజ్యము వలదు. నేనిఁక నీటనో, త్రాటనో, విషాగ్నినో, ప్రాణత్యాగ మొనర్చుకొనెదఁగాక. (పోఁబోవును.)

దశ — (ఆమెను పట్టుకొని) కైకా! తొందరపడకుము. నేనాడితప్పను. నీయభిమతమీడేర్చెదను. భరతుని రాజుఁజేసెదను. కాని, నా రాముని, జగదభిరాముని, నాయూఁతవప్రాణుని, భాస్కరవంశసోముని, శ్రీరాముని మాత్రమరణ్యములకుంబంపు వరమును వదలుకొనుము. నా ప్రాణమైన నిచ్చెదఁగాని సీతారాముని విడచి నిముసము బ్రతుకఁజాలను. కైకేయీ! నా యీప్రాణ దోసివేయకుము. పుత్రభిక్ష బెట్టుము. నన్ను మన్నింపుము.

కైక — రాజేంద్రా! నీవలె నే నాడినమాటఁ దప్పఁజాలను. నీవు నన్నర్థింపవలదు. వరములిచ్చెదవా? నన్నుఁ జచ్చుటకై చావుమనెదవా?

దశ — హా! ఇంకేమున్నది? సర్వనాశనము. ఇది స్త్రీకాదు. కేవలము రాక్షసి. రఘుకుల క్షీరవారాశిని హాలాహలముఁ జేయ నాకెల్లాలైనదిగాని వేఱుకాదు. హా! రామచంద్రా!

గీ॥ రాజరాజగు నిన్నుత । రాజుఁజేసి
భరతునకు పట్టముంగట్టి । పదియునాలు
గేండ్లు వనవాస మొసఁగెంప । నేగుమనుచుఁ
బలికి, నేనింక జీవింపఁ । గలనె తండ్రి!॥

రామా! సుగుణాభిరామా! నీపట్టభంగము విని జగంబునఁగల నాబాలగోపాలము నన్నెంతదూరునోగదా! నీతల్లి కౌసల్య నీదుర్గతి విన్నచో గుండెపగిలి చచ్చునుగాని మఱి బ్రతుకఁగలదా? నేనామె మొగ మెట్లు చూచెదనోయీ! ఏమని యూరడించునోయీ! హా రామా! రామా! (కంటనీరుఁగార్చును)

కైక — రాజా! మాటాడవేమి? వరములిచ్చెదవా? లేదా?

దశ—వరములా ? (తలపంకించును.)

కైక—ఓహో! మరల మొదటికివచ్చితివే? ఇదేమిగ్రహచారము? నన్నిట్లు వేధించెద వేల ? లేక కౌసల్యవలన భయపడుచుంటివా? ఆడుదానికిచ్చిన వరములు తిరిగి యిచ్చుటకే నీకు స్వతంత్రములేదని గ్రహింపకొనలేకపోతివిగదా ? నృపాలా! కాలవిళంబమునకే నింక నోర్వఁజాలను. అటుచూడుము! తూర్పు రేఖలు తెల్లవారుచున్నవి. అల్లదే ! మంగళధ్వనులుఁగూడ వినవచ్చుచున్నవి. నీవాలసించిన రాముఁడే రాజగును. నేఁజచ్చుట నిజమగును. నీ వీదురభిప్రాయమందుంచుటచేతనే మౌనము ధరించితివి. (చప్పుడాలించి) ఎవరా వచ్చునది. (తెఱవైపుఁజూచి) ఓహో! సుమంత్రుఁడితఁడు వచ్చుచున్నాఁడు. నేనే వీనికిఁ బ్రత్యుత్తరమిచ్చి కార్యము సాధించెదఁగాక.

సుమంత్రుఁడు—(ప్రవేశించి) మహారాజా! వందనము.

దశ—(దుఃఖాశ్రువులరాల్చుచు మాటాడకుండును.)

సుమం—అమ్మా! కేకయరాజపుత్రీ! మహారాజు దుఃఖసముద్రమున మునిగినట్లుండెనేమి ?

కైక—చెప్పెదను. నీవు వచ్చినకారణమేమి ?

సుమం—కారణమా ? శ్రీరామ పట్టాభిషేక సమయముగదా ! అభిషేకమంటపమున, రాజులు, రాజర్షులు, గురువులు, సమాత్యబంధుమిత్రులాదిగ నలంకరించియున్నారు. లగ్నము వేళ సమీపించుచున్నది. మహారాజు రానికారణమున నేను వచ్చియుంటిని.

కైక—సుమంత్రా ! మహారాజుగారి యాజ్ఞయైనదని, ముందు రామచంద్రునిటకు దోడ్కొనిరమ్ము.

సుమం—చిత్తము. (నిష్క్రమించును.)

కైక—(స్వగతము) ఈతఁడు రామునిఁజూచి దుఃఖవశమున కర్తవ్యము మఱువఁగలఁడు. కావున, నేనే, తండ్రివాగ్దత్తము రామునకెఱింగించెద. ఆతఁడు తండ్రియాజ్ఞఁ బాలింపకఁ దప్పఁడు. (వెనుదిరిగిచూచి) అదుగో! సీతారామలక్ష్మణులిటే వచ్చుచున్నారు.

[సీతారామలక్ష్మణ సుమంత్ర ప్రవేశము.)

రాము—సీత—లక్ష్మణ—అమ్మా! వందనములు.

రాము—అమ్మా! కైకమ్మా! నాన్నగారేల దుఃఖాశ్రువులరాల్చుచు, మమ్ము గన్నెత్తియైనఁ జూడకున్నారు? వారియెడ నేనేమైన నపచారముఁ గావించి యుండనుకదా? లేక మఱేమైన కారణమున్నదా?

కైక—రామా! దాచిననేమిలాభము. చెప్పెదవినుము. వెనుక శంబరాసురయుద్ధంబున మీతండ్రిగారు నాకు రెండువరముల నిచ్చెదమనిరి. అవి నేనిప్పుడు కోరుకొంటిని.

రాము—తల్లీ! అందు నష్టమేమున్నది? వరములు చెల్లించినారుకదా?

కైక—మీతండ్రిగారు మాటలతోఁ జెల్లించినారు. నీవు పాలింపవలయును.

రాము—అమ్మా! అందులకు బద్ధుఁడను. కార్యమేమో చెప్పుము?

కైక—భరతునకు పట్టాభిషేకమొకటి. నీవు పదునాలుగేండ్లరణ్యవాసముఁ జేయుటరెండు. ఇందులకు మీ నాన్నగారంగీకరించి, నీతోఁ జెప్పుటకు విచారించుచున్నారు. తండ్రియాజ్ఞఁ బాలించెదవా?

రాము—(సంతోషముతో) కైకమ్మా! శిరమున ధరించెదను. ఈమాత్రపు భాగ్యమునకుఁ దండ్రిగారికి విచారమేల?

లక్ష్మ—అన్నా! రామచంద్రా! ఇదేమి వైపరీత్యము? తండ్రిగారు నీకా పట్టభంగముఁ జేయునది?

సీత—హా! విధీ! ఎంతలో నెంతమార్పుఁ గల్పించితివి?

రాము—దేవీ! తమ్ముఁడా! లక్ష్మణా! మీరు విచారింపనేల? నేనెంతయు ధన్యుండనుసుమా?

గీ॥ తల్లికైకమ్మకోరికఁ । దండ్రికోర్కె
తనయుఁడద్దానిఁ బాలింపఁ । దలఁచుకంటెఁ
బుణ్యమార్గము వేఱొండు । భూమిఁ గలదె?
సాధుసంపర్కమటవి పూ । జ్యంబుఁగాదొ?॥

లక్ష్మ—హా! హతవిధీ! రామపట్టాభిషేక మహోత్సవముఁ జూడ నీ కన్నులోర్వలేకపోయెనా?

సీత—మనోహరా! నామనవి వినవలయును.

రాము—సీతా! సంశయమేల? చెప్పుము?

సీత—

ఉ॥ ఓ మహాప్రియమూర్తి ! భయ । దోగ్రవనంబుల కేగ మీరు, చే
తోముదమౌనె నాకు, పతి । తోడిదెలోకము స్త్రీలకౌట శ్రీ
రామ! జయాభిరామ! ఖల । రాక్షసవంశవిరామ! సద్గుణ
స్తోమ ! యరణ్యసీమ ననుఁ । దోడ్కొనిపొమ్ము! నమస్కరించెదన్॥

రాము—ప్రాణేశ్వరీ ! భయంకరసింహశార్దూలవిషోరగాదిజంతుసంయుతారణ్యమేక ? అసూర్యంపశ్యవగు నీవు నివసించుటెడ?

సీ॥ రమణీయ మందిరా । రామసీమలుఁగావు
కంటక శిలలమా । ర్గములుఁగాని
హంసతూలికల శ । య్యాతలంబులుఁగావు
పచ్చితృణ రచిత త । ల్పములుఁగాని
భర్మనిర్మిత శుభ్ర । ప్రాసాదములుఁగావు
మొంపటాకులఁగప్పు ! పూరిండ్లుఁగాని
ఆతత చీనిచీ । నాంబరములుఁగావు
జటిలకాషాయ వ । స్త్రములుఁగాని
గీ॥ నాతి! చవులూరు షడ్రసా । న్నములుఁగావు
వనుల సంప్రాప్త కాయ దుం । పలునుగాని
జానకీ ! కష్టములనోర్వఁ । జాలవీవు
కాలమును వెళ్ళఁబుచ్చు టి । క్కడనెయుండి॥

మీరటులనఁదగునా ?

సీత—ప్రాణపతీ ! నేను మీకర్ధాంగి నగుటఁ, గష్టసుఖములయందు నాకును సమభాగముఁగలదు. కావున, మీరెక్కడనున్న, నాకక్కడనే యానందము. వెండియు.

గీ॥ ఇంటనున్న, మహాటవి । నెందునున్నఁ
బతినివెన్నంటియున్న దే । పరమసాధ్వి;
పతిననుగమింప లేనట్టి । భార్యబ్రతుకు
బండఁగట్టుక నూతను । బడుటఁగాదె? ॥

సర్వజ్ఞులగు మీకుఁ దెలియనిదేమున్నది ? మిమ్ము విడిచి నేనొక క్షణమైన బ్రతుకఁజాలను. ప్రాణాధినాథా ! నాప్రయాణమున కాజ్ఞ నొసంగుఁడు.

రాము—(స్వగతము) అకటా ! నేనేమి సేయుదును? ఎండకన్నెఱుంగని యీసాధ్వి నరణ్యభూముల కెట్లు గొంపోవుదును. ఈమెయెడబాటు నేను మాత్రము సైపఁగలనా ?

(అనుబంధము 8)

సీత—జీవితేశ్వరా ! నన్నుఁగూర్చి సంశయింపవలదు. నా మేనఁ బ్రాణములుండఁ జూచినఁ గొనిపొండు. (వానిపాదముల నొరుగుచు) మీమృదుచరణారవింద సందర్శన భాగ్యమే నాకు దూరమగునో ! యీనాఁడు—

(అనుబంధము 9)

రాము—దేవీ ! సంశయము స్మరింపకుము. నేనుమాత్రము నిన్నువిడిచి యుండఁగలనా ! గహనాంతరములఁ గష్టములనుభవింపలేవని యట్లంటిని గాని వేఱుకాదు. నావెంటనే వచ్చెదవుగాక.

సీత—మహాభాగ్యము.

లక్ష్మ—అన్నా ! రామచంద్రా ! ఇదేమి వైపరీత్యము? మతిమాలిన రాజేంద్రుఁడు వరములిచ్చుటయు, నీమాయలాడి నీకుఁజెప్పుటయు, పత్నీసహితముగ నీవడవులకేఁగఁదలఁచుటయు నెవ్వరైన విశ్వసింతురా ? ఏమినీవెఱ్ఱి ?

రాము—లక్ష్మణా ! శాంతింపుము. పూజ్యులగు తల్లిదండ్రుల దూషించుటఁ బాపముసుమా ? తండ్రివాగ్దత్తమును, తల్లినెఱవేర్చుకొనినది. ఇందెవరి దోషభాగమునులేదు. తండ్రి సత్యవాక్పాలనమే నాకిప్పుడు శరణ్యము.

లక్ష్మ—అగ్రజా ! నేనిందులకు సమ్మతింపను.

మ॥ ధరణీరాజ్యము నేలఁగా భరతుఁడిం । తన్ జేసె సైరింతునా ?
గరళంబున్ వెనగ్రక్కినట్టి చెనటన్ । కైకన్ తలఁద్రుంపనా ?
ధరణీజాతయు, నీవు కానలకు నేఁ । తన్ బోవ నేనోర్తునా ?
వరమిమ్మిప్పుడె యోధ్య పట్టణము ని । ర్మానుష్యముం జేసెదన్॥

రాము—(లక్ష్మణునిఁ బట్టుకొని) తమ్ముఁడా ! నీకోపాగ్నిచే నెవ్వని దహింపఁ జేసెదవు ?

గీ॥ ఆడితప్పక నిచ్చిన । వాఁడుతండ్రి
తనమనోరథమీడేర్చు । కొనెనుతల్లి
క్షోణిఁ బాలింపనున్నాఁడు । సోదరుండు
ఇంకెవరిఁజంపి యపకీర్తి । నొందెదయ్య! ॥

మనతండ్రి వాక్పరిపాలనమే నాకు రాజ్యపట్టాభిషేకము. రాజ్ఞ నౌదల ధరించుటే కర్తవ్యము. ఇంక నీక్రోధాగ్నిఁ జల్లార్చి నీవు భరతునకు కుడిభుజమవై రాజ్యముఁ బాలింపఁజేయుము. నేనికఁ బోయివచ్చెదను.

లక్ష్మ—అన్నా! పాడువడిన యయోధ్యలో నేనుండఁజాలను. నన్నుఁగూడ మీ వెంటఁ గొనిపొండు. రామలక్ష్మణ శబ్దము రెండుఁగాఁగూడదు.

రాము—తమ్ముఁడా! నీవనవుల నిడుమలఁబడ నేల సాహసించెదవు. వలదు. నీవిక్కడనే యుండుము.

లక్ష్మ—అగ్రజా! మీపాదసేవకంటె నాకొండు భాగ్య మీజగంబున లేదు. మీరు నన్ననుగ్రహింపకున్న ప్రాణత్యాగ మొనరించుకొనెదఁగాని మనియుండఁ జాలను. ఇవె నావందనములు.

రాము—మంచిది. నీవుఁగూడ నన్ననుసరింపుము. మనకింకేమున్నది? తండ్రిగారి యాశీర్వాదముంబడసి మఱి పోవుదముగాక. (సమీపించి) నాన్నగారూ!

దశ—(రాముని గౌఁగిలించుకొని) హా రామా! దశరథరామా! జానకీరామా! ఈకైక నీపాలిటి పిన్నమ్మయై, నాపాలిటి మారియైనది. నిన్నువిడచి నేనింక బ్రతుకఁజాలను.

రాము—తండ్రీ! ఊరడిల్లుము. అమ్మనదూరకుము. మీసత్యవాక్పాలనమే నాకు రాజ్యాది భోగసామ్రాజ్యము.

గీ॥ భరతుఁడే రాముఁడంచు నీ । వరయుచుండు
మటవియందునఁ బదునాలు । గబ్దములును
పదియు నాల్గుదినంబుల । పగిదిఁ జేతుఁ
బొగిలి దుఃఖింపకయ్య! నేఁ । బోయివత్తు॥

దశ—రామచంద్రా! ఏమంటివి? పోయి వచ్చెదనంటివా?

గీ॥ అత్తవారింటికీవుఁ బ్ర । యాణమయ్యె
నన్నుఁ బ్రశ్నింప; నిన్ విడ । నాడలేక
తేఁపుమాపని జరుపు నే । నేపగిదిని
భీకరాటవిఁ బొమ్మందు । రా? కుమార!॥

సుమంతా! సుమంతా! కార్యమతిక్రమించినది. రఘువంశక్షీరవారాశి యందుఁ గైకయనెడి హాలాహలము జన్మించినది. మారణోపాయమున కింక మార్గములేదు. నీవింక సబాంధవముగ చతురంగ బలములతో సీతారామ

ఎల నడవికిఁ దోడ్కొనిపొమ్ము. నిర్జనమై, కళావిహీనమై, నిషేధమై పడిన పట్టణమును పాలిఁచి కైక తనకుమారునితోఁ బాలించుఁగాక.

చిత్రము.

రాజేంద్రా! ఇదియేనా నీసత్యసంధత? నీవు నీసత్యమునుఁ గాపాడుకొనఁ దలఁచితివేని, సీతారామలక్ష్మణులు నాకన్నులయెదుటనే సర్వాభరణములు విసర్జించి, నారచీరలు గట్టుకొని యరణ్యమున కరుగవలయును. అటులఁ జేయింపవేని, నాదారి నేనుఁ జూచుకొందును.

దశ—దుష్టాంగనా! ఇదిగో చచ్చితివి. (చంద్రహాసముఁదీయఁబోవును)

రాము—(పట్టుకొని) జనకా! శాంతింపుఁడు. మీయుద్రేకము ధర్మభంగమగును. కైకమ్మగారి యాజ్ఞాప్రకారమే వర్తించెదను. అమ్మా! మతిచెడియున్న తండ్రిగారిపయిఁ గోపింపకుము. నీకోరికప్రకారమే నడచుకొందును.

దశ—రామా! రామా! దానియభిమతే మీకోర్కెదనా? అయ్యో! తండ్రీ! అటవీనివాసరూపమున నిన్నుఁ బంపి నేనింక బ్రతుకఁగలనా? నీవియోగము భరింపఁగలనా? మొగమెత్తి నేనీలోకముఁ జూడఁగలనా? నిన్నుఁ బాయఁగలనా? అయ్యో! నాజీవితమా! నాజీవనాధారమా! నావంశరత్నమా! రామా! రామా! (మూర్ఛిల్లును)

రాము—అయ్యో! తండ్రిగారు దుఃఖాకలితచిత్తులై మూర్ఛమునిఁగెనుగదా! నే నేమిసేయుదును? ముందుకర్తవ్యమునకుఁ గడంగవలయును గదా! అమ్మా! వల్కలాంబరములఁ దెప్పింపుము. ప్రయాణమునకు సిద్ధమయ్యెదము.

కైక—అన్నియు సిద్ధముగానున్నవి. లోని కేగుదమురండు.

రాము—చిత్తము. (అందఱు నిష్క్రమింతురు.)

తృతీయదృశ్యము—గంగాతీరము.

[జటావల్కలధారులగు సీతారామలక్ష్మణులు రథారూఢులై సుమంత్రునితోఁ బ్రవేశము.]

రాము—సీతాలక్ష్మణులారా! అల్లదే లోకపావని యగు గంగాభవాని.

గీ॥ చక్రిపాదారవింద । జనితమయ్యు
హరజటాజూటమందున । నధివసించి

వసుధఁ బ్రవహించి పతితపా । వనలఁ జేయు
గంగఁ గన్గొనఁ బాపముల్ । దొలఁగిపోయె॥

సీత—
లక్ష్మ— } ధన్యోస్మి. ధన్యోస్మి.

రాము—సుమంత్రా! నీవింక రథముతో నయోధ్యకుఁ బొమ్ము. ఇంక మే నదిని దాటి పోవలయును.

సుమం—రామచంద్రా! మిమ్ము విడచి నేనేగఁజాలను. నన్నుఁగూడ మీ వెంటఁ గొనిపొండు.

రాము—అయ్యా! నీవు మాకొఱకు విచారింపవలదు. నీవుపోయి సీతారామలక్ష్మణులు గంగానది దాటిరని చెప్పినఁగాని మా కైకమ్మ నమ్మదు ఆలసింపకఁ బోయిరమ్ము.

సుమం—శ్రీరామచంద్రా! కైకమ్మగారికీ శుభవార్త నేనే చెప్పవలయునుగాన నే నెట్లును పోవకఁదప్పదు. పూజ్యులగు మా తల్లిదండ్రులకేమని విన్నవింతును?

రాము—సుమంత్రా! ఇట్లని వచింపుము.

సీ॥ ననుఁగనిపెంచిన । నా తల్లిదండ్రుల
పాదపద్మములకుఁ । బ్రణతులనుచు
కష్టసుఖంబునఁ । గొడుకా! కొడుకయంచు
నేప్రొద్దు పలవరు । నేడ్వకనుచు
కడిపెను దుఃఖంబు । గలిగించినాఁడను
కోపంబుఁ దండ్రిపైఁ । గూడదనుచు
కైకమ్మ కొఱకు దు । ర్గతికి కారణమని
దూషించితేని నా । తోడటంచుఁ

గీ॥ జీకటులుపోయి వెన్నెలల్ । రాకయున్నె?
అనుచు నాతల్లి కెంతయో । నచ్చఁజెప్పి
రామ! రామా! యటంచు ని । రంతరంబు
వడల వలదంచుఁ దండ్రితో । నుడువుమయ్య!॥

లక్ష్మ—అమాత్యవరా! నేనిట్లంటి ననుము.

గీ॥ రాజ్యమునకంటెఁ బ్రీతి న । రణ్యములను
గడపి పదునాలుగబ్దముల్ । పుడమి నేల

రాముఁడరుదెంచు; మిమ్ములఁ । బ్రేమఁగాంచు
ననుచుఁ దలిదండ్రితోఁ జెప్పు । మనఘచరిత !॥

సత్తమా ! నావచనములుగ నిట్లు నివేదింపుము.

గీ॥ ముప్పురత్తలకును భక్తి । మ్రొక్కితినను
నత్త కౌసల్యదీవెన । లటవినున్న
మాకమోఘము లయ్యె, నా । మామగారి
యాజ్ఞఁ బాలించివచ్చెద । ననుచుఁ జెప్పుము॥

మామా ! ఇంకఁ బోయిరమ్ము.

సుమం—చిత్తము. (రథముతో నిష్క్రమించును)

రాము—అదిగో ! సర్వము సిద్ధపఱచి గుహుఁడిటే వచ్చుచున్నాఁడు.

గుహుఁడు—బాబయ్యా ! దండాలు. పడవ సిద్ధంచేశాను. దయచేయండి !

రాము—మంచిది. సీతాలక్ష్మణులారా ! పోవుదము రండు. (అందఱు లోనికేగుదురు)

చతుర్థదృశ్యము—కైకమందిరము.

[భరతుఁడు, కైక ప్రవేశము]

భర—అమ్మా ! కైకమ్మా !

గీ॥ ఏల యీలీల నీతల । నేలవాల్చి
కన్నుఁదోయిని బాష్పముల్ । గార్చుచుంటి
వమ్మ ! సోదరులాది నీ । కమ్మ సుఖమె ?
తల్లులకుఁ దండ్రికిని సుఖ । దాయకంబె॥

కైక—నాయనా ! భరతా ! (కన్నుల నీరద్దుకొనును)

భర—అయ్యో ! జననీ ! ఏమిప్రళయము సంభవించినదమ్మా !

కైక—నాయనా ! మీతండ్రిగారు

భర—ఆ ! ఏమీ ! తండ్రిగారా ! తండ్రిగారికేమి ?

కైక—స్వర్గమలంకరించిరి.

భర—హా ! తండ్రి ! (మూర్ఛిల్లును)

కైక—(దరిఁజేరి) కుమారా ! భరతా ! లెమ్ము నాయనా !

భర.—హా! తండ్రీ! పుత్త్రవత్సలా!

ఆ॥ వె॥ నన్నుఁ గన్నతండ్రి! ! నాయనా! నిబ్బరం
మెట్టులఁ దీర్చుకొందు? ! చేమి సేతు?
మరణకాలమందు ! గరిటెడు తులసి తీ
ర్థమ్ము నోటఁబోయఁ ! దగకపోతి॥

కైక.—కుమారా! ఊరడిల్లుము.

భర.—హాతండ్రీ! నేను మాతామహునింటికిఁ బోవకున్నచో శ్రీరాముల వలెనే నేను నీసేవఁ జేసి ఋణశేషముఁ గొంచెమైనను దీర్చుకొనుచుండుగదా?

కైక.—అయ్యో! తండ్రీ! నాయన దురదృష్టవంతుఁడులే.

భర.—ఏమీ! సమయమునకు రామలక్ష్మణులుఁ గూడ లేరా? అక్కటా! నల్వురు కుమారులం బడసిన దశరథసార్వభౌముఁడు దిక్కుమాలినవాఁడై, తుదకత్తరులచేనగ్ని సంస్కారముఁ గావింపఁబడెనా?

కైక.—నాయనా! మీనాయనగారు దహింపబడక తైలఘటమున భద్రపరుపఁబడియున్నారు.

భర.—నహువుము. మృతశరీరమైనను జూచుభాగ్యముఁ గలిగినది. ముందా ప్రదేశమునకు నహువుము.

(అంత, మంథరను తరుముకొనుచు శత్రుఘ్నుఁడు ప్రవేశము)

శత్రు.—నిలువుము. పాపాత్మురాలా! నిలువుము. నిన్ను కృపాణధారకు బలియిచ్చినఁగాని మాయాత్మకు శాంతిలేదు.

మంథ.—(కైకపాదములఁబడి) అమ్మా! రక్షింపుము.

భర.—తమ్ముఁడా! శత్రుఘ్నా! ఈస్త్రీ హత్యాపాతకమేమి?

శత్రు.—అన్నా! విడువుము. ఈరాకాసివలన సర్వనాశన మైనది. ముందీకలటను సంహరించి తరువాతఁ జెప్పెదను.

మంథ.—అమ్మా! చూచితివా? మధ్య నాకగండ మేమిటమ్మా! సీతారామలక్ష్మణు లడవికేగుటకు నేనే కారణమని,నన్నుఁ జంపవచ్చుట న్యాయమఁటమ్మా! నీవయినఁ జెప్పవేమమ్మా?

భర.—ఏమీ! సీతారామలక్ష్మణు లడవికేగినారా; తమ్ముఁడా? నాకేమియు బోధపడలేదు. కారణముఁ జెప్పుము.

గా! కారణమా? శ్రీరామునకు వనవాసము, నీకు పట్టాభిషేకముఁ నీదాసీముండ కైకమ్మను ప్రోత్సహించి, తండ్రిని నిర్బంధపఱచె

న్నా! ఇదంతయు వాస్తవమే?

గతము) కార్యము తలక్రిందులైనది. అనుభవమునఁగాని యజ్ఞానము లఁగదు. కానిమ్ము. (ప్రకాశముగ) కుమారా! నీవద్ద దాపరమేల వెనుక మీతండ్రిగారు రెండువరములు నాకిచ్చియున్నారు. ఒకటి శ్రీరామ ప్రవాసమును, రెండు భరతు పట్టాభిషేకమునుఁ గోరితిని. నిజనకుఁ డంగీకరించెను. పితృవాక్యపాలనార్థమై రాముఁ డరణ్యములకుఁ బోయెను. పుత్ర వియోగమున మీతండ్రిగారు మరణించిరి. ఇదియే వృత్తాంతము.

భర—(గుండెఁ గొట్టుకొనుచు) హా! హా! రఘుకుల వంశనాశని! ఎంతద్రోహ మాచరించితివే?

కం॥ నాకీరాజ్యముఁ గావలె
నే కోరన మాయయంచు నీకుఁ జెప్పితినో?
రాకాసి! రామచంద్రులఁ
గీకారణ్యములఁ ద్రోలితే కరణినిసీ!॥

హా! రామచంద్రా! సద్గుణసాంద్రా! నీకింతటిమహాద్రోహముఁ గావించినది నేనేయని యెంత విచారపడితివో గదా! భ్రాతృద్రోహి నైతినని కౌసల్యాదేవి యెంతని విలపించెనో? భరతుఁడు పడకపామయ్యెనని సీతమ్మతల్లి యే మనిదూరెనో? కాని కార్యముఁ జేసి కులమునకు కళంకమాపాదించితినని లక్ష్మణుఁడెంతఁ దూషించెనో? పురజనులెంతఁ దిట్టుచున్నారో? హా! ఛీ! భరతా! ఎట్టి చెడులగ్నమున నీవీ పాపిష్ఠకైకేయి గర్భమున జనించితివో గదా! నీజీవితమున కింక సద్గతిగలదా? లేదు. ముమ్మాటికి లేదు. భ్రాతృద్రోహి ననిపించుకొని మని యుండఁగలనా? హా? నేనెంత పాపకర్ముండను.

శత్రు—అన్నా? ముందీ మంథరను చంపివేసెద నాజ్ఞయిమ్ము?

భర—తమ్ముఁడా! శాంతింపుము. రాజాజ్ఞలేనిది మనమిట్టి సాహసపుఁ బనులు జేయరాదు. దీనివిషయ మావల విచారించెదము! మనమిఁక జాగు జేయరాదు.

ముందు తండ్రిగారికి దహనక్రియలఁగావించి యనంతరము.
పుంగవులతోడను, తల్లులతోడను! మనమందర మరణ్యా
శ్రీరామచంద్రుని పాదపద్మములపైఁబడి ప్రార్థించి, యెటుఁ లేని
ధ్యర్యముఁ గానివచ్చి సింహాసనా సీనులఁగావించినఁగాని, నాయాం,
లేదు. అట్టుల జరుగదేని, యేపాపమెఱుంగని యీ భరతుఁడు,
ణమున జీవింపఁజాలఁడు. పోవుదమురమ్ము.

శత్రు—చిత్తము. (ఇరువురు నిష్క్రమింతురు.)

మంథ—అయ్యో! కైకమ్మా! తుదకదేమి ప్రారబ్ధమమ్మా!

కైక—ఛీ! ఛీ! పాపాత్మురాలా! నీవె మాకొంపఁదీసితివి.

మంథ—అమ్మా! నేనేమిచేసితిని. రాజ్యమిప్పించితినిగదా?

కైక—నీ రాజ్యము నీవుఁ దగులఁబడిపోను. నీసహాయమువలన రామురాజును విరాగిగాఁజేయించి, తుదకు స్వామిలనాశసమునకు దారిఁజూపెన నీమొగమింకఁ జూడరాదు. అవలకుఁబొమ్ము.

మంథ—అమ్మా! పోనిమ్ము. మఱియొక యుపాయము.

కైక—నోరుమూయుము. కులటా! ఒకయుపాయమున సర్వమునఁ బాడుచేయించి, నాప్రాణనాథుని జీవితములఁగూడ హరింపఁజేసితివి. ఇంక నాయెదుటనుండి వెడలిపొమ్ము. (నిష్క్రమించును.)

మంథ—ఓయబ్బో! ఇదంతా గంఢములాగున్నదే (లోనికేగును.)

పంచమదృశ్యము—అరణ్యము.

లక్ష్మ—(కోపముతో) అన్నా! రామచంద్రా! మోసము. మోసము.

రాము—లక్ష్మణా! ఏమది?

లక్ష్మ—ఏమున్నది? రాజ్యసర్వస్వ మపహరించిన భరతశత్రుఁడు ససైన్యముగ మనపైకిదే వచ్చుచున్నాఁడు. చూచితిరా! వానికండకావ్రు?

రాము—తమ్ముఁడా! శాంతింపుము. భరతుని యభిప్రాయమది కాదుసుమా?

లక్ష్మ—మీచిత్తము.

(తెరలో)

ఓయటవీ నివాసురాలా! రామచంద్రుఁడెందున్నాఁడు?

రాము—లక్ష్మణా! సీతా! మనలఁగానలేక భరతుఁడాక్రందనము సేయుచున్నాఁడు.

పెద్దపిన్నలతోఁ జనుదెంచుచున్నవాఁడు గావున మనమెదురేగి
గొనివత్తమురండు. (నిష్క్రమింతురు.)

—(ప్రవేశించి) అకటా! దశరథునిమరణము వినినంతనే, రామచంద్రుని
దుఃఖమునకు మేరలేదుగదా? తుట్టతుదకు దశరథమహారాజునకు
...విలో క్రియలు సేయవలసి వచ్చెనుగదా? అల్లదె! క్రియలు సంపూ
...ర్ణముగఁ జేసి రామాదులిటే వచ్చుచున్నారు. ఇంతకుముందే పట్టణము
...నకుఁ బొమ్మని రామునితోఁ జెప్పియుంటిని. కాని ప్రయోజనములేదు. మఱి
...యొకసారిచెప్పి చూచెదను.

(రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు ప్రవేశము.)

వసి——రామా! ఇంకఁ గర్తవ్యమేమి?

రాము——కర్తవ్యమున కేమున్నది? మిమ్ము పట్టణాభిముఖులం జేసి, మేమీ ప్రదేశ
ముల సంచరించుటే కదా?

భర——అన్నా? రామచంద్రా! నాప్రార్థన మాలించి, పట్టణమునకు దయచేయుఁడు.

రాము——తమ్ముఁడా! నీకిదియేమి వెఱ్ఱి?

గీ॥ తండ్రి వాక్యపరిపాలనా । ర్థంబుఁగాదె?
వనులఁ జేరితి? పదునాల్గు । వత్సరములు
జెల్లునందాఁక బురిఁబ్రవే । శింపరాదు.
నీవె పాలింపుమందాఁక । నేలనెలమి॥

భర——సోదరాగ్రణీ? రామ రాజ్యసింహాసన మధిష్ఠింప నేనర్హుండను కానుసుమా!

గీ॥ ఓరఘూత్తమ? నీచర । ణారవింద
పాలనమె, రాజ్యవైభవ । పాలనంబు
వేఱయోచనలేదు ని । న్వీడఁజాల
నేను నీవెంటవత్తు, మ । న్నింపుమయ్య!॥

రాము——సోదరా! పితాజ్ఞమన యిరువురకు సమానముగనున్నది. నీవు రాజ్యమే
లకతప్పదు. నాకటవీనివాసమ్ముండప్పదు? మారుమాటాడకఁ బోయిరమ్ము.

భర——హా! రామచంద్రా! మీయాజ్ఞ నేను పాలింపకతప్పదు. కాని, రాజ్యపాల
నమే నామార్గమున కంటకముగనున్నది. అయోధ్యానగరసింహాసనా
ధ్యక్షత కే నర్హుండనుగాను. కావున, మీరు రాకున్నను, మీపాదుకలయిన

నాకొసంగుఁడు. పాదుకలకు బట్టముఁగట్టి ప్రతినిధినై ఁ
ఇందులకైన నన్ననుగ్రహింపుఁడు.

రాము—తమ్ముఁడా! నాయందు నీకున్న భక్తికి మెచ్చితిని. ఇవె న
గైకొనుము. (అని యిచ్చును.)

భర—(పుచ్చుకొని కన్నులనద్దుకొని) ఆహా! నేనెంతయు ధన్యుఁడను. నా
ఒకమనవి. పదునాల్గువత్సరములు నే నీవిధముగనె రాజ్యమేలు
వనవాసాంతరమున మీరయోధ్యకు రాకున్నచో, నేనగ్గిఁబ్ర-

రాము—తమ్ముఁడా! తప్పక వచ్చి తీరెదను. కాని, నీవు కైకేయిదే
మ్మనుగాని, మంథరనుగాని దూషించిన నన్ను నీవుదూషించినట్లె సుమా!

భర—చిత్తము.

రాము—మీరింకఁ బోయిరండు; వసిష్ఠమునీంద్రా! నావందనములందుకొని పో
యిరండు.

వసి—రామా! విజయరాముఁడవై తిరిగి యయోధ్యాపట్టాభిషిక్తుఁడవయ్యెద
వుగాక.

రాము—భాగ్యము!

భర—రామచంద్రా! వసిష్ఠమునీంద్రా! రాముఁడులేని యయోధ్య నేఁ జూడఁజాల
ను. నందిగ్రామమునందె పాదుకాపట్టాభిషేకము చేసి యందే నివసింపనాజ్ఞ
నొసంగుఁడు.

రాము—అటులే యొనర్పుము.

భర—చిత్తము. (అనుబంధము 11)

(యవనిక జారును.)

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణ రామాయణము.

తృతీయాంకము.

ప్రథమదృశ్యము—పర్ణశాల.

[సీతారాములు కూర్చుండియుందురు. లక్ష్మణుఁడు నిలువఁబడి యుండును.]

రాము—నిమిరాజసమానీ! ప్రాణేశ్వరీ! నిస్తులవిపాక హృదయనిర్మగ్నవగు నిన్నుఁ జూచి నేనెట్లు సహింపఁ గలను?

సీ॥ కుటిలకంటకి చమూ । ఘోరాటవులయందు
నడచితే? యెప్పుడేని । నళిననేత్రి!
శరభశార్దూలాది । చటులారవంబులు
వింటివే? యెప్పుడేని । విద్రుమోష్ఠి!
ఘనదవానలధూమ్ర । కటిక యెడారులం
గంటివే? యెప్పుడేని । కమలపాణి!
కమలాప్తతప్తసై । కత శిలాస్థలముల
నిలిచితే? యెప్పుడేని । నీలవేణి!

గీ॥ రాజభోగాది సౌఖ్యవా । రాశియందు
నోలలాడఁగ రాముని । ల్లాలివయ్యు
నారచీరలు ధరియించి । నట్టడవులఁ
గష్టములఁబొందు నినుఁ జూడఁ । గలనె? లలన!.

దేవీ! వనవాసము దురంతాయాసమని యెంతఁజెప్పినను వినక, నావెంటఁబడి వచ్చినందులకు నీవనుభవించు ఫలమిదియేగదా?

సీ॥ పదరిస్తోపేత భో । జనసౌఖ్యమే నీకు
లలితాంగి! కందమూ । లములవిందు
శుకపిక శారికా । సుస్వనంబులె నీకు
కల్యాణి! మృగముల । గర్జనములు
రాజిత రాణ్మంది । రముల నీడయె నీకు
సాధ్వి! కాంతారవృ । క్షముల నీడ
సరగ పట్టుదుకూల । శయ్యా తలమె నీకు
కనకాంగి! పాషాణ । కలితభూమి

గీ॥ కనకసోపాన గమన సౌ । ఖ్యంబె నీకు
భయద కాంతారభీకరో । జ్వలితకటక
చటులసానుప్రదేశ సం । కటము లకట!
సాధుసావిత్రి! జనకభూ । జానిపుత్రి!॥

సీత—ప్రాణేశ్వరా! మీకన్న నేనధికురాలనా? మహారాజపుత్రులగు మీరే యిట్టి కష్టపరంపరల నెదుర్కొనుచుండ, భవచ్చరణ సేవకురాలనగు నేనెంత? మొట్టమొదట గొంచెము కష్టమైనను, క్రమక్రమముగ నదియె సుఖప్రదమగును. నావిషయమై మీరనవరతము గ్రహించి చింతింపవలదు. మీపాదసేవయే నాకు రాజ్యాది మహాభోగ సౌఖ్యపరాయణత్వము. మీదివ్యసుందరవదనారవింద సందర్శనమే నాకు స్వర్గతుల్యముసుడీ!

లక్ష్మ—అగ్రజా! సాధ్వీమతల్లియగు మా సీతమ్మ కష్టములు గట్టెక్కకుండునా? ఇప్పటికే వనవాసము పదిపండ్రెండేండ్లు గడచినవి గదా?

రాము—అవును. ఇక కొలదికాలమునకు బట్టణము జేరి సుఖింపవచ్చును. తమ్ముడా! మనకీ వనవాసకారణమున నెన్నియో లాభములు గలిగెనవిసుమా!

సీ॥ పరమపావనములౌ । భాగీరథీ మొదల్
విమల తీర్థములు సే । వించినాము
జగదపకారులై । నెగడు విరాధాది
చెనటిరాక్షసులను । జనకినాము
దర్శింపగా నసా । ధ్యంబౌ నగస్త్యాది
ఋషులనెందరినో ద । ర్శించినాము

సృష్టియందున సురా । సురుల కభేద్యమౌ
భయదాస్త్రశస్త్రముల్ । వడసినాము

గీ॥ అరయఁ, గైకమ్మరాజ్యాదు । లపహరించి
యీజటావల్కలములు ధ । రింపఁజేసి
వనుల విహరింపఁ జేయుట । వలనఁగాదె?
ధన్యమయ్యెను మనజీవి । తములు ననుజ!॥

లక్ష్మ—రామచంద్రా! ఆమె మన కొనరించిన మేలు బ్రహ్మకల్పాంతమువఱకు లోకము మఱవఁజాలదుసుమా!

రాము—(తెరవంకఁ జూచి) లక్ష్మణా! అద్భుతాకారము! ఒక స్త్రీవ్యక్తి కాబోలు నిటు వచ్చుచున్నది.

లక్ష్మ—(చూచి) అవును. అదియొక మాయావివలె నున్నది.

శూర్పణఖ—(ప్రవేశించి తనలో) ఆహా! సుందరాకారులగు రామలక్ష్మణులిందే యున్నవారు. ఆమెయే సీతాసతి. ఇంక వీరల సమీపించి నాచతురిమఁ జూపెదఁగాక. (సమీపించి) పురుషవరేణ్యులారా! మీరలెవ్వరు? అటవీనివాసమునకుఁ గారణమేమి?

రాము—లక్ష్మణా! ప్రత్యుత్తర మిమ్ము.

లక్ష్మ—ఓరమణీ! మేమిరువుర మన్నదమ్ములము. అతఁడు శ్రీరాముఁడు. నేను లక్ష్మణుఁడను. ఆమహిళాలలామ నాయగ్రజుని పట్టమహిషియగు సీతామహాదేవి. కొండొకకారణమున రాజ్యాదులు దూరమైనను క్షాత్రధర్మముగ నరణ్యముఁ బాలింపుచున్నాము. ఇది మావృత్తాంతము. ఇంక నీయుదంతముఁ దెలియఁ జేయుము?

శూర్ప—సుందరాంగులారా! లోకవిద్రావణుండగు రావణుఁడు నా కగ్రజుండు. మానిలయము లంకాపురము. నాపేరు శూర్పణఖ. (రాముని సమీపించి) సుందరాకారా! నానిజాభిప్రాయము వినుము. నిన్నిప్రాంతములం దనేకపర్యాయములుఁ జూచి, కాముబారికి లోనైతిని. నేఁటికి సాహసించి నీకృపాభిక్షువనై వచ్చితిని. నన్ననుగ్రహించితి వేని, ధరామండలమునకు నిన్నభిషిక్తునిఁ జేయించెద. నాముద్దుఁ జెల్లింపుము.

రాము—(స్వగతము) ఓహో! ఇది రాక్షసాంగనయని స్థిరపడినది. చమత్కారముగ

దీనిని శిక్షింపఁ జేసెదను. (ప్రకాశముగ) ఓకామినీ! నీకో[illegible] కరం
రాదుగాని, నాకొక భార్యకలదు. నాతమ్ముఁ డంగనారహితుఁడు. అతఁడే
నీకోరిక దీర్పఁ గలఁడు. అంతేకాదుసుమా!

గీ॥ కుసుమశరుసేలువాఁడు, బల్ । రసికవరుఁడు
రమణి! నీయౌవనాంగముఁ । బ్రౌఢమగుట
నెసఁగుచున్నది చెల్మి మీ । కిరువురకును
వానినింగూడి సుఖములు । వడయఁ బొమ్ము॥

శూర్ప—రూపసాదృశ్యముల మీరిరువురుఁ దీసిపోవువారుకారు. కాని, వానినేవరిం
పుమనియెదవా?

రాము—అవును. అతఁడే నీకుతీరఁ దాళిఁ గట్టఁదగినవాఁడు.

శూర్ప—మంచిది. నీతోఁగూడివ సవతిపోరుఁ బడలేకుందును. (లక్ష్మణునిఁజేరి)
ఓపురుషసింహా! పండిపక్వమైయున్న నాయెలజవ్వన మనుభవింపలేని రా
ముఁడు నన్ను నీకడకుఁ బొమ్మనియె. ఆకసంబంటు లతాగుల్మములచెంత సుర
తవిలాసమునఁ బ్రొద్దుఁబుచ్చెదము రమ్ము. (పట్టుకొనఁబోవును.)

లక్ష్మ—కాంతా! దూరముగనుండుము. నేనొకటి జెప్పెద వినుము. చందనవనము
సర్పావృతమని త్యజించినట్లు, సవతితోఁ గాఁపురము సరసముఁగాదని రూప
సుందరుఁడగు రామచంద్రునివిడచి నన్నేల వరింపవచ్చెదవు?

గీ॥ రూపసుందరి! నీ కను । రూపుఁడైన
దాశరథియేడ? నేనేడ? । దాసుఁడేఁడ?
పవలు రేలును వానికి । బానిసీడ
నైన నన్గోరఁ దగునె? హా । స్యంబుఁ గాదె?॥

శూర్ప—పోనిమ్ము. నీవుసేవకుఁడ నైనను వానికిఁ దమ్ముండవేకదా?

లక్ష్మ—పేరునకుఁ దమ్ముఁడనేఁగాని, నిరంతరము సీతారాముల పాదపద్మములఁ
గొలుచు నిర్భాగ్యుఁడను. నన్ను వరించితివేని, నాతోఁబాటు నీవా సేవలఁ
జేయఁజాలవు. కావున వానినేవరించి సుఖింపుము.

శూర్ప—(స్వగతము) వీనిమాటలే సత్యము. ముందు పెద్దవానిముద్దులమూట
సంగ్రహించితినేని, పిన్నవాఁడు పిచ్చికుక్కయి నావెంటఁ బడకుండునా?
అటులే యొనర్చెద. (రామునిఁజేరి) రామా !

సీత—రామ—లక్ష్మ—(నవ్వుకొనెదరు.)

శూర్ప—(సీతతో) ఓసీ! ఏమే నీపొగరుఁబోతుతనము? నన్నుఁజూచిన నీకు నవ్వు వచ్చుచున్నదిగదా? నిన్నిదే వడియములాగున నమలివేసెదఁ జూడుము. (మీఁదికేగును.)

రాము—(దానికడ్డము నిలిచి) తమ్ముఁడా! పాపము దీనికామోద్రేకముమితిమీరుచున్నది. వెంటనే దీనిమోహ పిశాచమును వదలఁగొట్టుము. కాంతా! లక్ష్మణుఁడు నిన్నింక సత్కరించును. పొమ్ము.

శూర్ప—(సంతోషముతో) లక్ష్మణా! నాకోరికఁ దీర్చెదవా? (మీఁదికేగును.)

లక్ష్మ—ఇదే చూడుము. (ముక్కు గట్టిగఁబట్టుకొనును.)

శూర్ప—ఓయీ! ఇదేమిసరసము. చక్కనైన స్తనపర్వతములుండ నాసికఁ బట్టుకొనెదవేల? నీకేమిపిచ్చియా?

లక్ష్మ—(ఖడ్గముఁదీసి) ఓసీ! ఇదియొక క్రొత్తసరసము.

గీ॥ ఏకపత్నీవ్రతస్థుల । నిట్టులఁజెఱుప
వచ్చినందులకిచ్చెద । ఫలితమిదుగో!

(ముక్కుఁగోయఁగ నది యేడ్చుచు పఱుగెత్తఁబోవఁ జెవిఁబట్టుకొని)

చెనటి? నిలువుము, ముక్కును । చెవులుఁగోసి
రనుచు దిక్కున్నకడకు నీ । వరయఁబొమ్ము॥

(చెవులు గోయును.)

శూర్ప—(ఏడ్చుచు) ఓరోరీ దుష్టులారా! నన్నిట్లు సేయుదురా? ఇంక మీపాట్లు జూచికొనుఁడు. (పారిపోవును.)

రాము—లక్ష్మణా! మంచిపనిఁజేసితివి. మనమింక లోనికేగుదము రండు.

(అందఱు నిష్క్రమింతురు.)

ద్వితీయదృశ్యము—మారీచాశ్రమము.

[రావణ, మారీచులు ప్రవేశము.]

రావ—మారీచా! నీవు పెద్దవాఁడవుగదాయని యింతవఱకోర్చి యుంటిని. నా యాజ్ఞఁ దోసివేయకుము. సీతాపహరణమే నాకింక గర్తవ్యము.

మారీ—రాక్షసేశ్వరా! రాముఁడు పరంధాముఁడని జగత్త్రయము వేనోళ్ళఁ బొగడుచున్నది. వెండియు,

ఉ. రాముఁడు, దైత్యరాట్కులవి । రాముఁడు; దుష్టకులీనగ సు
త్రాముఁడు; భీకరోగ్రరణ । రంగవిహారుఁడు; నీలమేఘసు
శ్యాముఁడు; భక్తవత్సలుఁడు, । సర్వజగత్పరిపోషకుండు శ్రీ
రాముఁడు రాముఁడా? పరశు । రామ విరాముఁడు పూజనీయుఁడా॥

రావ—ఏమి నీ వాగాడంబరము?

గీ॥ కరము లిఱువది మేనఖీ । కరముఁగలుగు
రావణాసురుఁ ద్రిలోక వి । ద్రావణునకు
సాటియే; యర్కవంశ సం । జనితుఁడొకఁడు
బెబ్బులిందాక నేర్చునే? । పిల్లికూన॥

రాక్షసకులకళంకా! పండవై, వృద్ధుఁడవై, యసమర్థుఁడవై మూలఁగూర్చుండి, జగజ్జేగీయమానప్రతాపవంతుఁడనగు నాముందర నా పిఱికిమాటలాడి భయముఁగలిగింప నెంచితివి? చాలుఁజాలు. ముందు నాప్రయత్నమునకుఁ దోడు పడెదవా? లేదా? చెప్పుము. నిరాకరించితివేని మక్కరాసి నీశీర్షము ఖండించునని తెలిసికొనుము.

మారీ—(స్వగతము) ఔరా! వీనికి పోగాలమాసన్నమగుటచేతనే రామునకపకారము నేయుచున్నాఁడు. కానిమ్ము. మఱి యొకసారి చెప్పి చూచెదను. (ప్రకాశముగ) (అనుబంధము 12) ఓ రావణ చక్రవర్తీ! ఇదె నాకడసారి హితోపదేశము. నీవు సీతాదేవి నపహరించితివేని?

ఉ. ధారుణిఁ బాఱినన్; గుహల । దాగిన; వహ్నులచెంతఁ జేరినన్
నీరధిమున్గినన్; శరణు । నీరజగర్భునిఁ గోరియుండినన్
పోరున నీశుడడ్డమయి । పోరిన; రాఘవుఁడాహవంబులో
ఘోరశరాగ్ని కీలలకుఁ । గూల్పకమానఁడు నిన్ను రావణా!॥

రావ—అరే! దురాత్మా! పాపీ! ఇదే చచ్చితివి. (వానిని నఱుకఁబోవును)

మారీ—(నవ్వుచు) వెఱ్ఱిరాజా! శాంతింపుము. శాంతింపుము. దానవాంతకుఁడని విఖ్యాతివడసిన రామునివిషయమై నీయభిమతమెఱుంగనటులఁ బలికితిఁగాని తాటకాసురసంహారసమయమున నన్నాతఁడుగొట్టిన చుఱుకుబాణము మఱచితిననుకొంటివా? అతఁడెట్టివాఁడైననేమి? జగత్ప్రభువగు నీవునాయుండనుండ నసాధ్యమగుకార్యమున్నదా? రమ్ము. సీతాపహరణమునకుఁ బ్రయత్నించెదము.

రావ—(వానినిఁ గౌఁగిలించుకొని) భేష్! ఇప్పుడుగదా! నిన్ను విశ్వసించితిని. కాని యేమార్గము నవలంబింప నూహించితివి?

మారీ—నేనొక బంగారులేడినై రామలక్ష్మణుల నెడబాపెద. అంత నొంటరియగు సీతను నీ వపహరింప ననుకూలమగును. ఇది నీకిష్టమె గదా!

రావ—(సంతోషముతో) బలే! మారీచా! నీ మాయామోహజాలమున జగత్త్రయమునే ఛలింపఁజేయఁగలవు. నీకసాధ్యముఁగలదా? నీయుపాయమే బాగున్నది. పోవుదముగమ్ము. (ఇరువురు వెడలిపోవుదురు.)

తృతీయ దృశ్యము—పర్ణశాల.

[లక్ష్మణుఁడొక ప్రక్కను, సీతారాములొక ప్రక్కను నిలువఁబడియుందురు]

సీతా—నాథా! విద్యుల్లతవలెఁ గళుక్కున మెఱసి యంతర్హితమైన యాచిత్రమేమైయుండును?

రాము—దేవీ! అదియొక నక్షత్రమేమోయని తలంచెదను.

(బంగరులేడి వారిముందుగ నాడుచుండును.)

సీత—(సంతోషముతో) నాథా! నాథా! ఇదుగో! ఈవైపుఁజూడుడు. మన మేదో యని భ్రమించితిమి. ఇదియొక బంగరులేడి. ఆహాహా!

గీ॥ వజ్రవైడూర్య మాణిక్య । నఖులఁగూర్చి
శిల్పితననేర్పుఁజూప వి । చిత్రగతిని
జీవప్రతిమఁగఁజేసి సృ । ష్టించినటుల
నాడుచున్నది హరిణమ । దేమొ! సొబగు!

రాము—ఓహో! మరల నదృశ్యమైనదే!

సీత—లేదు. ఆపొదరిండ్ల చాటున మేతమేయుచు, దిక్కులు భ్రమించునటుల బెదరిబెదరి చూచుచున్నది. ఆహా? ఏమాసుందరము?

(అనుబంధము 13)

రాము—అవును. అరరే! ఏమిదాని గమనవిలాసము? ఆహా! ఇట్టి విచిత్రసారంగము నిదివఱకెన్నండునుఁజూచి యుండలేదుగదా!

సీత—ప్రాణేశ్వరా! ఆయేణముతో నాడుకొనవలయునని మిక్కిలి కుతూహలము గనున్నది. దానినిఁబట్టుకొని నాకప్పగింపుఁడు.

రాము—దేవీ! అదెంత భాగ్యము? (అనుబంధము 14)

సీత—నాథా! అది చిక్కకున్న, నారాచమున బడఁగూల్చి, దాని చర్మమైనఁ గొని తేవలయును.

రాము—అట్లే యొనర్చెదను. తమ్ముఁడా! లక్ష్మణా! ఆకనంబను మృగోత్తమమును బట్టియిమ్మని మీవదినె కోరుచున్నది. ధనుర్బాణము లిటు దెమ్ము. దానినిఁగొనివచ్చెద.

లక్ష్మ—అన్నయ్యా! ఆకనకసారంగముఁజూడనా కనుమానమయ్యెడిని.

గీ॥ కనకమృగమును మనమెప్డుఁ । గాంచలేదు
లేరు, మునుఁజూచియున్నట్టి । వారుఁగాని
రాక్షసాన్వితమైన య । రణ్యమగుట
మాయగాఁ దోచుచున్నది । మనుకులేంద్ర!॥

రాము—లక్ష్మణా! ఇదంతయు దానవభూమియైనను, మాయానిర్మితమృగము లేల విజృంభించియుండును?

లక్ష్మ—అన్నా! అదేమిమాయయోగాని, యీకనకమృగము లోకవిరుద్ధమగుట సంశయాస్పదముగ నున్నది. (అనుబంధము 15)

రాము—సోదరా! నీవనినట్లు లీమృగము రాక్షసమాయాకల్పితమే యైనచో.

(అనుబంధము 16)

ఉ॥ ఈ మృగముల్ సురారులు సృ । జించి భ్రమింపఁజేసియున్నచో
తామసమూని బాణమున । ధారుణిఁ ద్రెళ్ళఁగఁజేతు సంయమి
స్తోమములుల్లసిల్ల; నదిఁ । దోడ్కొనివచ్చెద దానిచర్మముల్
భూమిజకోర్కెఁదీర; నిదె । పోయెద బాణములిమ్ము తమ్ముఁడా!॥

(చేయిఁ జాచును)

లక్ష్మ—(స్వగతము) అకటా! సర్వజ్ఞుఁడగు నీమహానుభావుఁడు భార్యకోరికఁ దీర్పవలయుననుభ్రాంతిచే, మాయామోహితుఁడగుచున్నవాఁడు. వారియాజ్ఞదాటఁ జాలను. కానిమ్ము. దైవమే గలఁడు.

(బాణములొసంగును.)

రాము—(అందుకొని) లక్ష్మణా! నేవచ్చుదనుక జానకి నప్రమత్తుఁడవై జూచుచుండుము. నేఁబోయివచ్చెదను. (నిష్క్రమించును.)

లక్ష్మ—అమ్మా! అది మాయామృగంబుగాని, వేఱుగాదు.

సీత—మఱఁదీ. కిపుడక్లై తోఁచుచున్నది. ఆలేడియెంత దవ్వేగెనో? నాథుఁడింకను రాఁకున్నవాఁడు. నాహృదయమేలనో వికలమగుచున్నది.

లక్ష్మ—అమ్మా! వైకల్యమేల? అది మాయామృగంబేయైనను, మదగ్రజుని వింటికి నసాధ్యంబుఁ గలదా?

(తెరలో) హా లక్ష్మణా! సీతా!

సీత—(భయముతో) హా! చచ్చితి. అయ్యో? నాథా! నీకేమి యాపదవాటిల్లినది? మఱఁదీ! లక్ష్మణా! ఇంకేమున్నది? మీయన్నగారు రాక్షసమాయాకృతమునఁ జిక్కి విలపించుచున్నారు. పొమ్ము. లక్ష్మణా! వేగముపొమ్ము. అన్నగారికి నీచేయూతయిచ్చి వెంటఁ గొనిరమ్ము. పొమ్ము. ఆలసింపకుము. (అనుబంధము 17)

లక్ష్మ—అమ్మా! భయపడకుము. మాయన్నకే యశుభమును గలుగదు. ఆ వికృతస్వరముఁగూడ రాక్షసమాయఁగాని తదన్యముఁగాదు. ఊరడిల్లుము.

సీత—అయ్యో? లక్ష్మణా! నాకేల సమాధానముఁ జెప్పెదవు? విపత్సాగరమందున్న మీయన్నగారికి సహాయముఁ జేయఁబొమ్ము. నమ్ముము. అది మీయన్నగారి కంఠస్వరమే.

లక్ష్మ—జననీ! ఏల యీలీల దుఃఖమున భీతిల్లెదవు? భయముడుగుము.

సీ॥ విలయకాలానల । జ్వలితయౌ తాటకాం
గన నడంచిన విల । క్షణబలుండు
దేవదానవుల నిం । దించిన హరచాప
మును రెంపుఁ జేసిన । భూరి భుజుఁడు
వసుధరాట్చక్రి సం । వర్తి భార్గవరాము
గర్వంబుఁ దూల్చిన । ఘనయశుండు
ఖరదూషణాదిరా । క్షసకోటినొక్కఁడే
గీటడఁగించిన । కృతకరుండు

గీ॥ ఎలమి ముక్కోటిదేవత । లెత్తివచ్చి
రణమొనర్చిన, గాధినం । దన వరప్ర
సాదలబ్ధ తతశస్త్రాస్త్ర । సాధనుఁడగు
రామునిం గెల్వఁజాలరా । అమ్మతల్లీ!॥

ఇదియునుఁగాక.

గీ॥ భూమికంపించు, దిక్చక్ర । ములు వడంకు
వనధులుప్పొంగు, ప్రళయాగ్ని । ప్రజ్వరిల్లు
కమలమిత్రుఁడు, జలజారి । గతులుఁదప్పుఁ
గానలేయున కాపదఁ । గలుగఁదల్లీ !॥

సీత—ఓయీ ! ఏమి నీ గాంభీర్యోపన్యాసము ? అన్నగారాపదఁజిక్కి యల్లాడుచుండ వదినెకు సుద్దులుఁజెప్పుచుంటివా? నిజముగ నన్నగారి మేలుఁగోరెడి తమ్ములు లేరనుట నేఁటికిఁ దెల్లమైనది. నిన్ననవలసినఁ బనియేమి? హా! నాథా ! లక్ష్మణుఁ డేకగర్భసంజనితుఁడైనచో నీయార్తనాదమాలించి నిన్ను రక్షింపకూరకుండునా ?

లక్ష్మ—తల్లీ! ఎట్టిమాటలాడితివమ్మా! మిమ్ముఁ దలిదండ్రులవలెఁ బూజించినందులకిదియా ఫలము! నిన్ను విడిచిపోరాదని నీనాథుఁడాజ్ఞాపించుటచే, వెడలుటకు సంశయించుచుంటినిగాని వేఱుగాదు. అగ్రజుని యనుజ్ఞాపాశబంధితుఁడనగు నన్నినకారణముగ దూరుట న్యాయమా తల్లీ !

సీత—ఛీ! ఛీ! పాపసంభవా! నీ దురభిప్రాయమంతయు నేఁటికిఁ దెల్లమైనది. భరతుఁడు రాజ్యాదులు హరించి యరణ్యములకుఁ దోలినాఁడు. నీవు నీయగ్రజుని మరణానంతరము నటకు వేచియుండి నాకపకారము సేయనున్నావు. దురాత్మా! ఇక్ష్వాకుకుల కళంకా! నీమొగముఁ జూడరాదు. నాయెదుటనుండి తొలఁగిపొమ్ము. మాగతులెట్లు తెల్లవారనున్నవో భగవంతుఁడే కలఁడు. పాపాత్మా! వెడలిపొమ్ము.

లక్ష్మ—(చెవులు మూసికొని) హరిహరీ! హా! సాధ్వీమతల్లీ! ములుకులవంటి నీపలుకులు నాహృదయకోశమును జీల్చివేయుచున్నవి. నీయాజ్ఞఁ బాలింపనేనిదే పోవుచున్నాఁడను. బ్రహ్మాదిదేవతలే నీకింక రక్షణమగుఁగాక. జననీ! నీవుమాత్ర మీగిరిదాటిరాకుము. నేఁబోవుచున్నాను. (ముందుకు వచ్చి దిశలఁబరికించి)

సీ॥ సాకేతపురలక్ష్మి । సాధుల వరలక్ష్మిఁ
గావరే తాపస । గణములార!
రవికుల చిన్నారి । రాముని దేవేరి
నేలరే యష్టది । క్పాలులార !

సద్గుణవ్రతతి ౹ జనకుని వరపుత్రి౯

గృపఁజూడరే వన్య ౹ మృగములార!

యజన సంభవదేవి ౹ ఋజుమార్గములదీవిఁ

బ్రోవరే సత్పుణ్య ౹ పురుషులార!

గీ॥ దశరథేశుని కోడలు ౹ ధర్మనిరత

సరసి రక్షింపరే వన ౹ తరువులార!

నిత్యకల్యాణి, శుకవాణి ౹ నీలవేణి

జానకిని నోముఁడీ; రవి ౹ చంద్రులారా॥

అనుబంధము. 18) (నిష్క్రమించును.)

సీత—తోడుగానున్న లక్ష్మణుని దుర్భాషలాడి వెడలనడిపితిని. ప్రకృతి భయపిశాచియై నాహృదయకమలమును కంపించుచున్నది. అయ్యో! ఆపాడు లేడి నేఁడేల నాకంటఁబడవలెను? పట్టితెమ్మని పతినేలఁ బంపవలయు? (ఉలికిపడి) అకటా! నేఁడేమి కీడుమూడ నున్నదోగాని నా దక్షిణనేత్రమదురుచున్నది. ఇంక నాకెద్ది శరణ్యము?

(సన్న్యాసివేషముతో రావణుఁడు ప్రవేశము.)

రావ—హరహర! మహాదేవశంభో!.

సీత—ఎవరో మహానుభావులిటు వచ్చుచున్నారు. (చూచి) మహాత్మా! వందనములు.

రావ—కల్యాణమస్తు.

సీత—దేవా! అందధిష్ఠింపుఁడు.

రావ—(కూర్చుని) కాంతామణీ! ఘోరకాంతారమున నొంటిమై, నీవిట్లుండుటకేమి కారణము? నీవెవరవు? నీవొక రాజకుమారివలె గనిపించుచున్నావు, నీ యుదంతమేమి?

సీత—మహానుభావా! అవధరింపుఁడు.

సీ॥ బుధవిధేయుఁడు, జగ ౹ త్పుణ్యతపోరాశి

జనకరాజేంద్రుఁడు ౹ జనకుఁడయ్య!

అఖిల లోకములకు ౹ నారాధ్య భగవతి

దిక్చక్రవ్యాప్త భూ ౹ దేవితల్లి

ఖర దూషణాది రా । క్షస నిషూదనుఁడర్క
వంశోద్భవుండు నా । ప్రాణవిభుఁడు
చెలఁగి, శూర్పణ ముక్కు । చెవులు గ్రక్కరవాల
మునఁగోసినట్టి ల । క్ష్మణుఁడు మఱఁది॥

గీ॥ తండ్రి యాజ్ఞను బాలింప । దాశరథులు
వనులఁ జేరిరి కార్ముక । పాణులగుచు
పాపులనడంచి, సజ్జన । పాలనంబు
సేయుచున్నారు; నాపేరు । సీతయండ్రు॥

రావ—వారిరువు రెందున్నారు?

సీత—ఇంతకుముందు వారొక హరిణంబును దఱుముకొనుచు దవ్వులం జనిరి. ముహూర్త మాత్రమున వారిట కరుదెంచి మిమ్ము సపర్యాసంతృప్తులం జేయఁగలరు.

రావ— ఓ వెఱ్ఱిబాగులదానా!

ఉ॥ హాయిగ ధర్మహర్మ్యముల । యందుఁ జరింపఁగ నర్హమైన నీ
ప్రాయమునే గణింపక న । రణ్యముఁ జేర్చినవాఁడు సూ పశు
ప్రాయుఁడుఁగాక మర్త్యుఁడొకొ? । పాపము! నీయవివేక మెంతయున్
బాయక, వెంటవచ్చితివి । భర్తయటంచును నమ్మి వెఱ్ఱివై॥

ఓ తుహినాంశు వదనా! నిన్నుఁ జూడ నాకెంతయు విచారమగుచున్నది గదా!

సీ॥ పరిపూర్ణచంద్రుని । పరిహాసించెడి మోము
యెండ వేడిమిక స । హించు టెట్లు?
యుద్యాన వనసీమ । నొచ్చు నీపాదాలు
యుగ్రాటవిఁ జరింప । నోర్చు టెట్లు?
స్వచ్ఛమౌ పన్నీట । జలకమార్చెడి కురు
లద్రికుల్యలఁ దీర్థ । మాడు టెట్లు?
విద్యుల్లతాకాంతి భ్ర । మించు నీమైదీగ
సుడివారు వడగాడ్పు । సోకు టెట్లు?

గీ॥ డెందములరఁగ సుందర । మందిరముల
సౌఖ్యములఁ బ్రొద్దుపుచ్చఁగ । జనెడునీవు

గిరులయందు మహాటవి । రఘురుభయందుఁ
గాపురంబాకుటీరంటనా? । కలికిమిన్న !॥

సీత—మహాత్మా! మీరెఱుఁగని ధర్మములు లేవు. సతులకు పతియే పరబ్రహ్మ ముఁగదా !

రావ—నారీమణీ! నీవంటి సుందరాంగిని దండకాటవికిఁ గొనివచ్చి, కందమూలాదులుఁ గుడువఁబెట్టుచుఁ, గిరక రానేల నిద్రింపఁజేయుచున్న పతి, సతికెట్లు పరబ్రహ్మమగును? అతిసుఖప్రదముగ సతుల నాదరించిన పతియే పరబ్రహ్మము. కట్ట గుడ్డలేక గుట్టలఁబట్టించిన పతియే దైవ స్వరూపమని నమ్మి, నవయౌవనము నట్టడవి పాలుఁగావించుచున్నందులకు, నీ వెఱ్ఱితనమే కారణము సుమా ?

సీత—అయ్యా! లోకజ్ఞులగు మీరే యిట్లుఁబలికిన నేనేమనఁగలను? ఒకవేళ, మీరు నాచిత్తవృత్తి నరయుటకై యిట్లు వాక్రుచ్చి యుందురా?

రావ—(స్వగతము) ఈమెతో ముచ్చటింపుచుఁ గూరుచున్న ప్రమాదము వాటిల్లును గాన, త్వరపడవలయును. (ప్రకాశముగ) రామాంగీ! నీవు నాయభిప్రాయముఁ జక్కఁగ నెఱింగితివి. మఱికొంతసేపు నీతో ముచ్చటింపఁ దలంచితినిగాని, యిప్పటికే కాలాతీతమైనది. భిక్షనొసంగెదవా ?

సీత—చిత్తము. (కందమూలములు బుచ్చికొని) దేవా! ఇవి గైకొనుఁడు. (ఈయఁ బోవును.)

రావ—రమణీ! నేనీభిక్షకై వచ్చినవాఁడఁగాను.

సీత—దేవా ! మాకడ నింతకన్న నధికము లేముండును ?

రావ—ఉన్న పదార్థములయం దొకదాని నడిగెదను. ఇచ్చెదవా ?

సీత—(తనలో) ఈయన యేమికోరునో గదా ?

రావ—అనుమానించెద వేల ?

సీత—మతేమియులేదు. మీయభీష్ట మెఱింగింపుఁడు?

రావ—చెలీ ! నీకృపాభిక్షువు.

సీత—హరిహరీ ! తాపసులగు మీ రిట్లనఁజెల్లునా ?

రావ—రాజరేఖాభిరామా ! మహిళాలలామా ! చల్లకువచ్చి ముంత దాచనేల ? నాప్రవృత్తి వినుము.

సీ॥ పద్మసంభవుని త । పంబునఁ మెప్పించి,
వరములుఁ గొంటి న । వ్వారిగాఁగ
కైలాసగిరి భుజ । కండూతిచే నెత్తి
వడఁకించి తీశ్వరీ । వల్లభులను
అష్టదిక్పాలుర । నాహవంబునఁ దోలి
స్వర్గపురంబుఁ జేఁ । బట్టినాఁడ
సురగరుడోరగ కి । న్నర సిద్ధసాధ్యాది
బిబ్బోకవతులునా । పీటనుంద్రు
గీ॥ మూఁడులోకములకు నేఁ బ్ర । భుండ నగుట
ననిలుఁ, డనలుండు, యముఁడు, జం । ద్రార్కు లెలమి
వెఱచి వర్తింతు రెపుడు నా । పేరువిన్న
రమణి! లంకాధినాథుఁడ । రావణుండ॥

(నిజస్వరూపుఁ డగును)

సీత—(భయవిహ్వలయై) హా! రామా! రామా! (మూర్ఛిల్లును)

రావ—నా నిజస్వరూపముఁ జూచి భీతిల్లి నట్లున్నది. మేలుకొలిపెదఁ గాక. (దూరమునుండి) సీతా! సీతా! (చప్పటులుఁ గొట్టును)

సీత—(లేచి భయభ్రాంతయై నిలువఁబడి కోపముతో) రావణా! కామాంధకారచిత్తుఁడవై నాకపకారము సేయ సాహసింపకుము. దైత్యవిరాముఁడగు దశరథరాముఁడు నీయకార్యము విన్నచో, నీదశవక్త్రనాళములుఁ జీల్చివేయును. బుద్ధిఁదెచ్చుకొని వెడలిపొమ్ము.

(అనుబంధము 19)

రావ—రూపసుందరీ! శతయోజన విస్తీర్ణమగు లంకానగరముదాఁక, తొల్లి నీస్వయంవరమునకు వచ్చి పరాభవింపఁబడి మగిడి పురోన్ముఖుఁడనైతిని. నాఁటినుండి నాయాశాబీజము మొలకయెత్తి నేఁటివఱకు చిగుర్చుచున్నది. "కష్టేఫలీ" యనునట్టుల, నింతకాలమునకు నీసందర్శనప్రాప్తి గలిగినది. నిన్నొంటరిగఁ జిక్కించుకొని పోవఁదలంచియే, మాయామృగమును సృజించి, రామలక్ష్మణులఁ గడుదూరమున కీడ్చుకొని పోయితిని. నీవింక మారుపలుకక నావెంట లంకాపురమ్మునకు రమ్ము. రాముఁడు గీముఁడని కాలయాపన సేయకుము.

సీత—ఓరీ! దుష్టనిశాటా! నీకు మరణకాల మాసన్న మగుటచేతనే నన్నుఁ జెఱ బట్టనెంచితివి. తొల్లి రామబాణాగ్నిలో మిడుతల దండువలె నీవు లీనులెందరు గతించిరో తెలియదా? కామోద్రేకమున మఱచితివి కాఁబోలు!

గీ॥ తాటక సుబాహులేగిన దారిఁ బోకు
దూషణ విరాధులరిగిన త్రోవఁ జనకు
బ్రతుకుపై నాసఁగలదేని పాఱిపొమ్ము
క్రూర దనుజవిరాముని బారిఁ బడక॥

రావ—సీతా! బక్కరక్కసులఁ జంపిన బడుగురాముఁడు, బ్రహ్మాండనాయకుఁడగు రావణునిముందు తృణప్రాయముసుమీ! చతుర్దశభువనము లొక్కపెట్టున నెత్తివచ్చినను నిన్నుమాశ్రీ మింక నాబారినుండి సంరక్షింపఁజాలరు. వేయేల?

గీ॥ రామ! నీరామచంద్రుఁడు రాకమున్నె
చండదోస్స్ఫారమద్భుజా శక్తిఁ దెలియఁ
బర్ణశాలఁ బెకిల్చి, ని ర్భయముగాను
చనెద నిన్గొని యీరథం బున నెకనుము॥

(కట్టెదుట నరద మొండు ప్రత్యక్షమగును)

సీత—హా! నాకింకేమిగతి? అయ్యో! ఇదెక్కడి మాయరథము? హా పరమేశ్వరా! నీవయిన నన్నీ యాపదనుండి రక్షింపరాదా?

సీ॥ దేవాదిదేవున కీవార్తఁ దెల్పరే
వనవాస తాపస వర్యులార!
తరణి వంశజునకు దురవస్థఁ దెల్పరే
యనిశంబుగహన విహారులార!
దుష్టశిక్షణునకు దుస్థితిఁ దెల్పరే
త్రిజగదారాధ్యతా దేవులార!
కౌసల్యసుతునకు కష్టంబుఁ దెల్పరే
ముక్కోటిదేవతా ముఖ్యులార!

గీ॥ పంచవటి! చెప్పఁగదవె నా ప్రాణపతికి;
తల్లి! గోదావరీ! నీవు దయవహింపు;

సంస్తుతింతెద, రాముల । క్ష్మాసుతజీరి
సతిని రక్షింపఁజూడరె । స్వాములార !॥

(మూర్ఛిల్లును)

యవనికజారును.

చతుర్థదృశ్యము—అరణ్యము.

లక్ష్మ—(ప్రవేశించి తెరవంకఁజూచి) అకటా ! శ్రీరామునవస్థఁ జూడఁజాలనుకదా ! మారీచ మథనుఁడగు శ్రీరాముఁడు సీతమ్మతల్లినింగానక, కంటఁబడిన ప్రతివస్తువును సీతాదేవిగా భ్రమించి, దుఃఖార్ణవమున మునుఁగుచున్న వాఁడు. దుర్నివార దుఃఖాతిరేకమున నన్నెఱుఁగఁడాయె, కేవలము వెఱ్ఱివాఁడై శోకాకులితచిత్తుఁడై యిటే వచ్చుచున్నాఁడు.

రాముఁడు—(ప్రవేశించి)

అనుబంధము.

లక్ష్మ—మారీచమథనా ! రఘుకులాభరణ ! సీతారమణ ! ఇదంతయు వింధ్యనగ మహారణ్యము. అవిగో కంటకాన్విత మార్గములు. ఇటు దయచేయుఁడు.

రాము—(వినిపించుకొనక)

సీ॥ ఓమయూరములార ! । రాముదేవేరిని
దర్శించితిరె ? ధరా । ధరములందు
రాచిల్కగుములార ! । రఘువంశ్యుఁగోడలఁ
గాంచియున్నారె ? సై । కతములందు
వానకోవెలలార ! । జానకీదేవినిఁ
గంటిరే ? భయద దు । ర్గములయందు
వనమృగేంద్రములార ! । జనకరాట్పుత్రిక
నరయరే ? భూరిగ । హ్వరములందు
గీ॥ సతిని వీక్షింపరు గద ? యే । చక్కినైన
నెలమి నడవులఁదిరుగు ము । నీంద్రులార !
సుగుణమణిఁగానరుగద ? యె । చ్చోటనైన
నాకసంబునఁ దిరుగుచు । న్నాదులార !॥

హా ! నేనెంత పాపకర్ముండను ? నాయార్తనాద మాలకించువా రొక్కరు

లేరా? స్వయంవరమంటపమున కుసుమకోమల కరపల్లవములతోఁ బుష్పహారము గీలించి, చిరునవ్వు మొగంబున నాగళసీమ నలంకరించినసీత, అరమోడ్పు కన్నుఁగవతో ముద్దుమొగంబుఁ బైకెత్తి ముత్తియములు దోసిటఁబట్టి నానెత్తిన తలంబ్రాలుఁబోసిన భూజాత, సురమర్త్యలోకాంగనల సుందరత్వ మపహరించి, యయోనిజయై భూమి నవతరించిన సకలసౌభాగ్యాభిశోభిత, రాజ్యాదిభోగభాగ్యములు సరకుసేయక నారచీరలు గట్టి, నట్టడవుల నావెంట గుట్టలెక్కుచు, బతివ్రతాధర్మములు శిరస్థాయిగ నెలకొల్పిన నిష్కళంకచరిత, నాకర్ధాంగియై, రఘుకులాన్వయకీర్తిచంద్రికలు భూనభోంతరాళముల నిబిడీకృతముఁ గావించిన సాధుసద్గుణాలంకృత, సర్వభూతదయోపేత, నిఖిలజగన్మాత, బుధవినుత, నాసీత. హా! అట్టి సీతావియోగమును నేనీజన్మమున భరింపఁగలనా? భరింపఁజాలను. మొండినై బ్రతుకఁజాలను. (నిట్టూర్పువిడిచి) హా! ప్రాణేశ్వరీ! మదాజ్ఞానువర్తీ! క్షణకాలమైన మద్వియోగమును సహింపఁజాలని నీవు నన్నేడనాఁడి యెందరిగియుంటివి? నన్నుఁ బరీక్షింప నీప్రాంతముల నెందైన దాగియుంటివా? దాగియున్నచో పరిహాసమున కిది యదనుగాదుసుమా! సుధాంశుమండలమున కెనయగు, నీవదనేందుదర్శనమిచ్చి నావియోగాగ్నిఁ జల్లార్పుము. ఏమంటివి? పలుకకుంటివా? నాపైనీకుఁగనికరములేదా? అయ్యో! జీవితేశ్వరీ! నీహృదయము పాషాణసదృశమని నేనెన్నఁడెఱుంగను గదా! కాదు. కాదు. నేనేపొరఁబడుచుంటిని. నాయర్ధాంగిహృదయము కుసుమకోమలము, నిష్కల్మషము, దయాపరిపూరితము. అట్టి నాయర్ధాంగిలక్ష్మి!, నాజీవితానందచంద్రిక, నాకోరికలప్రోవు, నామురిపెంపుటన్న, నామనోధనము, నాసీత, నాయెడ నింత నిర్దయవహించుట కల్ల. హా! జానకీ! నీ వేదుష్టమృగముల పాలైతివో? యేరక్కసుల మాయావ్యూహముఁ జిక్కుకొంటివో? ఏమైపోయితివో? యెఱుంగఁజాలనుగదా! (కొంచెమూరకుండి) అదిగో! ఆకోకిలస్వరము నాసీతకంఠమే. పోయిచూచెదఁగాక (లేచిపోయి వృక్షముపైఁ జూచుచుండును.)

లక్ష్మ — అన్నయ్యా! అదంతయు మీచిత్తవిభ్రమము. అదియొకకోకిల.

రాము—ఛీ! దుష్టకోకిలా! నీవు నన్నెంతయు మోసగించితివిగదా! నీవుపలుగాకివి. నీముఖముఁ జూడరాదు. (వెనుదిరిగి) ఆహా! అల్లదే యాపూపొదరిండ్ల నాప్రేయసి మెఱుఁగులీను తనచూపుఁదూపు లపారముగ నాపై బఱపుచున్నది. పోయి దర్శించెదఁగాక. (పోఁబోవును.)

లక్ష్మ—(అడ్డమునిలిచి) ఆర్యా! అదియొక హరిణశాబకము.

రాము—ఛీ! ఛీ! హరిణాధమా! ఇంక నీకులమును విశ్వసింపరాదు. తొల్లింటివలె నేఁడుగూడ నన్నెంత భ్రమింపఁ జేసితివే? నీ వతిపాపివి. నీవదనసందర్శనమే మహాపాతకము. ఆవలకుఁబొమ్ము. (వేఱొకదెసఁ జూచి) అల్లదే! ఆనీల కుంతల నాసీతయే. (పోవుచుండును.)

లక్ష్మ—రామచంద్రా! మీ కిదియేమివెఱ్ఱి? అదినెమలిసుమా!

రాము—ఓదుష్టమయూరమా! నన్నెంత మోసగించితివే? నీవు నిరంతరము విషసర్పభోజనగుటచే స్వబుద్ధినిఁ జూపించుకొన్న నిన్ను వీక్షింపరాదు. తొలఁగిచనుము. (మఱియొకవంకఁ జూచి) అహాహా! నేనెంతయు ధన్యుండను. ఆలతానికుంజములచాటుననుండి, నాసతి, నాకుఁ జేసన్నఁ జేయుచున్నది. (పోవుచుండును.)

లక్ష్మ—అగ్రజా! అది మాధవీలతసుమా?

రాము—ఓమాయాలతా! సీతావియోగమునఁ బరితపించు నేనా నీకు హాస్యప్రియుండనైతిని. చూడుము. నిన్నేమిచేసెదనో? (లతను దుంచివేసి) అకటకటా? భ్రమాకులితచేతస్కుఁడనై సర్వము సీతామయముగాఁ దోప వెఱ్ఱినగుచున్నాను. అయ్యో! నావియోగమున కింకదరిలేదా? నాప్రియామణీ సందర్శనభాగ్యమింక లేదా? నాజీవిత మింక గాఢాంధకారబంధురమునఁజిక్కి యల్లాడవలసినదేనా? పరోపకారపారీణుండనగు నామొఱాలించి, నాప్రియామణిఁ జాడనెఱింగించు పుణ్యాత్ము లొక్కరైనలేరా? హా! రాకాశశాంకవదనా! హా! పరాజితగంధగజేంద్రగమనా! హా! మదీయపూర్వకృతపుణ్యభాగ్యరాశి, హా! మనుకులవంశకీర్తిచంద్రిక! హా, భూజాతా, హా సీతా! సీతా! (అని మూర్ఛిల్లును.)

లక్ష్మ—అకటా! భార్యావియోగజనిత దుఃఖాతిరేకమున నాయనుజుఁడిట్లుమూర్ఛాక్రాంతుఁడైయుండ, నసమర్థుఁడనై నే నిట్లూరకుండవలసివచ్చెనుగా? హా!

మాలదైవమా! మేము నీకేమిహానిఁ జేసితిమని యిట్లు బాధించుచుంటివి! (విచారించి) నెమ్మదిగ నేదఁ దీర్చెదఁ గాక (రామునిఁ జేరి) అన్నా! రామచంద్రా!

రాము—(కన్నులువిచ్చి) ఎవరునీవు?

లక్ష్మ—నేను నీసోదరుఁడను.

రాము—నాసోదరుఁడవా? నీనామ మేమి?

లక్ష్మ—అయ్యో! నాపేరు లక్ష్మణుఁడు గాదా?

రాము—మంచిది. నీయన్న రాముఁడేఁడి?

లక్ష్మ—రామచంద్రా! సాధ్వీవియోగమున నిన్ను నీవేమఱచితివా? నీవు రాముఁడవు కావా?

రాము—అవును. నేనే రాముఁడను. నాసీతయేది?

లక్ష్మ—ఆయమ్మజాడ తెలియక నేగదా?

రాము—హా! సీతా! సీతా! (మరల మూర్ఛిల్లును.)

లక్ష్మ—ఆర్యుఁడు శైత్యోపచారములఁగాని స్థిరచిత్తుఁడు కానేరఁడు. (అట్టులఁ జేయుచుండును.)

రాము—(తత్తరపాటుతో లేచి) హా! సీతా! ఆగు మాగుము. (లక్ష్మణుని కౌఁగిలించుకొనును.)

లక్ష్మ—అన్నయ్యా? నేను నీతమ్ముఁడ. లక్ష్మణుఁడ.

రాము—(తెల్లపోయి వానిని విడిచి) హా! ప్రియామణీ! నీవు గానరాకుండుటచే రాముఁడు కేవలము వెఱ్ఱివాఁడగుచున్నాఁడు. ఏమిగతి?

లక్ష్మ—దేవా! మనకిప్పుడు సీతాన్వేషణమే శరణ్యము. మీరీవియోగమునుండి మరలినఁగాని కర్తవ్యములేదు. సర్వజ్ఞులగు మీరిట్లు శోకించుచున్నఁ బ్రయోజన మేమి?

ఉ॥ కాలవశంబునంగలుగు । కష్టపరంపరలందు ధైర్యమున్
దూలి, విషాదకూపమున । దోఁగును వ్యర్థుఁడజస్రమున్; విప
త్కాలమునందు డీల్పడక । ధైర్యముఁ బాయక ధీరచిత్తుఁడై
తాలిమిఁ బూని మేల్పడయుఁ । దప్పక నెంతయుఁ బ్రాజ్ఞుఁ డిమ్మహిన్.

రాము—తమ్ముఁడా! నిజమువచించితివి. వికలచిత్తుఁడనై, కర్తవ్యతామూఢుఁడనైన నాకిప్పుడు కర్తవ్య ముపదేశింపుము.

లక్ష్మ—అన్నా! సీతాన్వేషణమునకింకను సత్వర మొరకులేదు.

రాము—మంచిది. దారిఁజూపుము. (లేచును.)

లక్ష్మ—అగ్రజా! ఇట్లురయ చేయుఁడు. (వెంటనిడుకొని నిష్క్రమణము.)

పంచమదృశ్యము—అరణ్యమార్గము.

[ఱెక్కలు తెగిపడియున్న జటాయువువద్ద శ్రీరామలక్ష్మణులు నిలువఁబడియుందురు.]

జటా—శ్రీరామచంద్రా! రావణాసురాపహృతయై దెసలాక్రిందనము సేయుచు, రథమునఁబై నరుగుచున్న సీతామతల్లిని, వానినుండి విముక్తిఁ జేయఁదలఁచి, నే నాలంకాధిపతియగు దశకంఠునితోఁ ముఖాముఖిగఁ బోరాడి, తుదకిట్లు ఱెక్కలు తెగి నేలఁగూలి, కడప్రాణంబున మీరాకకై వేచియున్నాఁడను. నా పేరు జటాయువు.

రాము—హా! పక్షికులేంద్రా! ఉపకారమునకుఁబోవ నపకారమేగాక, ప్రాణావసానకాలముఁగూడ నీకు ప్రాప్తించెనా? తమ్ముఁడా! చూచితివా! కాల వైపరీత్యము?

గీ॥ పాపకృత్యము లొనరించు । వానికందు
నెట్టిదుర్గతులునుఁగల్గ । వీజగాన;
పుణ్యకార్యము లొనరింపఁ । బోవువాని-
కాపదలును, ప్రాణాపాయ । మయ్యెనవని॥

లక్ష్మ—అగ్రజా! నిజము వచించితిరి.

జటా—ఆర్యులారా! నేనింక బ్రతుకను. లోకమంతయు నంధకారమైనది. నారాయణ! నారాయణ! (ప్రాణము విడుచును.)

లక్ష్మ—అన్నా! ఇతండు మరణించినట్లులున్నది?

రాము—అవును. మననిమిత్తము ప్రాణములఁ గోలుపోయిన వీనికగ్నిసంస్కారముఁ జేయవలయును. ఈతఁడు నావలనసత్కృతుఁడై పుణ్యలోకమున కేఁగగలఁడు. నీవింక పరికరముల సిద్ధఁబఱుపుము. క్రియలు జరిపెదము.

లక్ష్మ—చిత్తము.

(యవనిక జారును.)

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణరామాయణము

చతుర్థాంకము.

ప్రథమదృశ్యము—ఋశ్యమూకము.

[రామలక్ష్మణ సుగ్రీవాంజనేయులు ప్రవేశము.]

లక్ష్మ—అగ్రజా! ఈతఁడెంతయు వనచరోత్తముఁడై, స్నేహపాత్రుఁడైనట్లుఁ దోచుచున్నది.

సుగ్రీ—(చేతులుజోడించుకొని) మహాత్ములారా! రామలక్ష్మణులారా!

గీ॥ నాపురాకృత పూర్వపు । ణ్యంబువలనఁ
బూజ్యులగుమిమ్ము దర్శింపఁ । బుణ్యమొదవె
నా చరిత్రము వినిపించి । నాడఁగాన
యభయమొసఁగిన నాభయ । మంతరించు॥

రాము—సుగ్రీవా! దుస్సహజాయావియోగజనితవిషాదహృదయుండ నయ్యు; నీచెలిమివలన నొకింత యూఱటకుఁ గారణమయ్యె. నీవింక ధన్యుండవు సుమా!

సుగ్రీ—నాధన్యత్వము, వాలివధానంతరమునఁ గదా?

రాము—అవును. అందులకు సందియమేమి?

ఆంజ—శ్రీరామచంద్రా! సుగ్రీవుని సందేహ మదికాదు. వాలి, దేవాసురులకేని దుర్జయుఁడు.

సుగ్రీ—దేవా! త్రిభువనములయందు వానిని జయించెడి బాహుశాలి నింతవఱకుఁ జూచియుండని కారణమున-

రామ—ఓప్లవంగ శేఖరా! సుగ్రీవా! నీవేల సంశయించెదవు?

ఉ॥ గంధగజేంద్రునింపగిది । కామవికార విహారుఁడైన గ
ర్వాంధుని, వాలినుగ్రశర । జాహవమందు సురల్ నుతింపఁగా
బంధురశక్త మద్విశిఖ । బాణముతో హృదయంబు జీల్చి, క
ష్కింధ పురాధినాథునిఁగఁ । జేసెదనిన్నుఁ గ సూర్యనందనా॥

(చేతిలోఁ జేయివైచును.)

సుగ్రీ—మహాత్మా! గంభీరోత్సాహముగు మీయభయదానమువలన నేనిప్పటికిఁ గృతార్థుఁడనైతిని. కాని, యల్పుఁడనగుటచే మఱియొక సందియము నన్ను బాధించుచున్నది. (హనుమంతునికి సైగఁజేయును.)

రామ—సుగ్రీవా! అదేమొ చెప్పుము.

ఆం—ఆర్యోత్తమా! పురందరపుత్రుఁడగు వాలి యసాధ్యుఁడు. ఆతఁడే దుందుభికంకాళకుంట మనుశిలోచ్చయము నెత్తివిసరివేయ యోజనముదూరము వచ్చిపడినది. మీరు వీరపరాక్రమసింహులగుట నీశిలోచ్చయముఁ దాఁకివేయుట సమంజసము కాదేమోయని సుగ్రీవుని యనుమానము.

రామ—ఆంజనేయా! ఓయీసుగ్రీవా! వాలికరస్పర్శనమున మలినమైన దీనిని నాపాదాంగుష్ఠముతో విసరివేసెదఁ జూడుము! (మీటును)

హను—సుగ్రీవారాజా! చూచితివా?

సుగ్రీ—రామచంద్రా! మీపాదాంగుష్ఠమున విసరుటచే పదియోజనము [illegible]మ్మనది. ఇఁక నాకెందునుఁ గొఱంత లేదు. నేనిదేపోయి వాలిని రణరంగమునకుఁ దోడ్కొని వచ్చెదను. హనుమా! పోవుదము రమ్ము.

రామ—పోయిరండు.

హను— }
సుగ్రీ— } చిత్తము.

(నిష్క్రమింతురు.)

రామ—లక్ష్మణా! వీరిరువురి సహాయమువలన సీతాన్వేషణము త్వరలో ముగింపఁబడఁగలదని తలంచెదను.

లక్ష్మ—అన్నా! అందులకు సందియములేదు.

రాము—తమ్ముఁడా! ఆంజనేయుఁడు సామాన్యుఁడనుకొంటివా? జగదాధారుఁడగు సూర్యభగవానునియొద్ద వ్యాకరణముఁ జదివి, గురుదక్షిణగా, సూర్యనందనుఁడగు నీసుగ్రీవునకు కుడిభుజముగ నలరారుచుండెను. ఇతండు బ్రహ్మశాపమువలన, తనబలముఁ దానెఱుఁగక బరులనాశ్రయించి యున్నవాఁడు సుమా! ఇఁకముందీతఁడే నా కంతరంగిక భక్తుఁడై, రామసేవాధురంధరుఁడై మనకు విజయముఁ జేకూర్పఁగలఁడు.

లక్ష్మ—ఆహా! మన మెంతయు నదృష్టవంతులమే కదా? (వెనువంక జూచి) అన్నా! ఎక్కడనో రణదుందుభి మ్రోగుచున్నది.

రాము—వాలిసుగ్రీవుల యుద్ధప్రారంభ మగుచున్నది. మనకొఱకు హనుమంతుఁడిదే వచ్చుచున్నాఁడు. సమరాంగణమున కేఁగుదము రమ్ము.

లక్ష్మ—చిత్తము. (ఇరువురు నిష్క్రమింతురు.)

ద్వితీయదృశ్యము—రణరంగము.

[వాలి సుగ్రీవులు యుద్ధాభిముఖులై యుందురు. రాముఁడొక చెట్టుచాటున బాణము సంధించియుండును.]

సుగ్రీ—ఓరోరి పరాంగనాపహారిణా! ఇంద్రనందనా! ఇంకెంతకాలము నీయాటలు సాగునురా!

ఉ॥ పాపమలీమస! నాయనుఁగు । భార్యనుదొంగిలి, తమ్ముఁడంచు సం
తాపముఁ జెందఁబోక, భుజ । దర్పమునన్ మనుమిన్నుఁ గానకన్
నాఫలదాయముంగొని నన్ । బులఁ దోలిననిన్ను మద్గదా
టోపముఁ జేత నీశిరము । వ్రల్లగఁ జేసెదఁ గాచుకొమ్మిఁకన్॥

వాలి—ఓరీ! దంభప్రలాపా! ఇంతకముందేగదా? సమరాంగణమున నాతోఁ బోరలేక కాలికి బుద్ధిజెప్పుకొంటివి. సిగ్గులేక మరలవచ్చి, కారులాడుచున్న నిన్నింక మన్నింపరాదు.

గీ॥ యమగదా దండమున కెదు । రాడవచ్చు
నాయుపేంద్రగదాఘాత । మోర్వవచ్చు
విలయకాలాగ్ని పిడుగునా । విర్భవించు
నాగదాదండమునఁజచ్చి । నాపురమ్ము!॥

(హుంకరించును)

సుగ్రీ—ఓపాగ్రజభ్రాతా! నీయందునాకింకను భక్తివిశ్వాసములు గలవు. ఏల నన్యాయముగ రణనిహతుండవయ్యెదవు? నీవింకొక క్షణమునకు నిహతుండవయ్యెదవు. ఇప్పటికైన నాభార్యను, నాయర్ధరాజ్యము నొసంగి ప్రాణములఁ గాపాడుకొనుము.

వాలి—ఛీ! తులువా! అధమాధమా! నేటియుద్ధమున నీకోరికలన్నియు నెఱవేఱఁగలవు. రమ్ము. వచ్చెదవా? తొలఁగిపోయెదవా?

సుగ్రీ—మంచిది. సంసిద్ధుఁడవుగ రమ్ము. (గదసారించును)

వాలి—ఇదె నాసాహసము. (ఇరువురు పోరాడుచుందురు.)

రాము—ఈదురాత్మ్మునిదే మదీయబాణాగ్నికింధనముఁ గావించెదఁ గాక.(బాణము విడుచును)

వాలి—హా! (అని నేలఁ గూలును)

(తెరవ్రాలును.)

తృతీయదృశ్యము—కిష్కింధానగరోద్యానము.

[సుగ్రీవుఁడు, తార, మధుపానము సేయుచుందురు]

సుగ్రీ—తారా! మధుపానమత్తతచే నొడలు తెలియక నిందే తూఁగుచుంటిని. నవవిహారము సేయుదమురమ్ము. (లేచి, తారను చేఁబట్టుకొని) దేవీ! ఈమయూరములెట్టి కేకారవములు సేయుచున్నవో కనుఁగొనుము.

తార—అవును. అదృష్టదేవత ఱెక్కలు విప్పుకొని నప్పుడు పంటలు నిక్కి విఱ్ఱవీఁగుట సహజముకదా? వాలి జీవించినంతకాలము మూఁపిరియైన విడువక ఋశ్యమూకమున నీవుండలేదా? నేటికి శ్రీరామానుగ్రహమున నీవును, కేళివిధములఁ గెరుచుంటివి కాదా?

సుగ్రీ—ప్రేయసీ! నన్ను దెప్పుచుంటివా?

తార—ప్రాణేశ్వరా! పరిహాసముఁగాని వేఱుగాదు. కాని. వర్షాకాలమంతరించి నను సీతాన్వేషణమునకై ప్రయత్నింపవేల?

సుగ్రీ—ఉస్; అబ్బ; సీతాన్వేషణమున కేమిగాని, ముందాపూఁబొదరిండ్లకడ కేగుదమురమ్ము. నీసుందర సౌందర్యావలోకనమునఁ దనివితీరినఁగాని, సమాధానముఁ జెప్పఁజాలను. పోవుదమురమ్ము,

(అంగదుఁడు ప్రవేశము.)

అంగ—(భయ భ్రాంతుఁడై) తండ్రీ! ఇంకేమున్నది? లక్ష్మణుఁడు ధనుష్పాణియై, నిన్నన్వేషింపుచుఁ గాలరుద్రుఁడై ద్వారమునందవతరించి యున్నవాఁడు. ఏమియాజ్ఞ?

సుగ్రీ—(భయాశ్చర్యదృష్టులతోఁ జకితుఁడై) ఏమీ! లక్ష్మణుఁడా! హా! తారా సతీ? నేఁడు నాకాయువు మూడినది. ఇంకేమిగతి? అంగదా! నీవామహాత్ముని భక్తి శ్రద్ధలతోఁ దోడ్కొని రమ్ము.

అంగ—చిత్తము. (నిష్క్రమించును.)

తార—నాథా! ఏమికీడు వాటిల్లునో కదా?

సుగ్రీ—దేవీ! నీవు నావెన్నంటి యుండుము. నీవలనఁగాని నేఁడు నాకు ప్రాణదానముఁ గలుగదు.

(బాణాసనములఁ జేఁబూని లక్ష్మణుఁడు ప్రవేశము.)

(అనుబంధము. 21)

లక్ష్మ— శా॥ ఓరీ దుర్మతి! యోకృతఘ్న! ఘనగర్వోన్మత్త చిత్తాధిపా?
స్వారాజ్యంబున శేముషీ విభవసంపత్కామివై తారతోఁ
శ్రీరామప్రభుకార్యమున్ మఱచితో నీ! నిన్ను సైరింతునా?
ఘోరాస్త్రంబుననిన్నుఁ గూల్తునిదె, యాక్రోశింప భార్యాదులున్॥

తార—మహాత్మా! శరణార్థులము రక్షింపుము. (లక్ష్మణుని పాదములపైఁ బడును. సుగ్రీవుఁడామె వెనుక భయభ్రాంతుఁడై యుండును.)

లక్ష్మ—(సుగ్రీవుని సమీపించి) ఆ! దురాత్మా! మిత్రద్రోహీ! వర్షాకాలము వెళ్లిన వెంటనే సీతాన్వేషణమున నప్రమత్తుఁడనై యుందునని చెప్పి, రాజ్యాది భోగానందమున నంధుఁడవై ప్రతినఁ బాలింపకుంటివా? లేక, రాముఁ డసమర్థుఁడని తలంచితివా? ఏఱుఁదాటి తెప్పఁగాల్చెడి కుహనాకిరాతుఁడ వని గ్రహింపలేక పోతివి కదా? దుర్మదాంధా! నీకార్యానంతరమున నెట్లు చేసిన నట్లు చెల్లునని యూహించితివి కాఁబోలు? వాలినిసంహరించిన రామ బాణమింకను, నీవంటి కృతఘ్నుల కుత్తుకలు గత్తిరింప నాలుకలుఁ గోరుచు న్నదను మెఱుకలేదు కాఁబోలును? నిలువుము. నిన్నంతదూరమేలఁ గొం పోవలయును? మత్కోదండ కాండముల నీయొడలుఁజీల్చి, నీరక్తమాంస

ఖండములు గృధ్రములకాహారముఁ గావించి మరి పోయెదఁగాక. కూడు గుడ్డలేక గుట్టలఁబట్టియున్న నిన్నుఁ గొనివచ్చి సింహాసనమునఁ గూర్చుండఁ బెట్టినందులకు నీజాతిలక్షణముఁ జూపించుకొంటివా? జాతిలక్షణ మటులుండనిమ్ము. రాజ్యగర్వాంధకారమున సంచరించు నినుఁబోలు మిత్రద్రోహులుండుట భూమికెంతయు భారము. ఇదే చూచుము? నిన్ను నీకిష్కింధ నొక్కనిశితశరాగ్నికీలలదహించి బూదిఁజేసి సముద్రమునఁ గలిపెదఁగాక. (బాణము సంధించును.)

తార—(వాని పాదములపైఁబడి) రామానుజా! లక్ష్మణదేవా! పిచ్చుకపై బ్రహ్మాస్త్రముఁ బ్రయోగించెదవా? నీకోపానలముఁ జల్లార్పుము. నానాథుఁడు జేసిన యపరాధమునకు "పతి భిక్షాం దేహి" యని నిన్ను నే ప్రార్థించుచున్నాను. మీవంటి యుత్తమపురుషు లపరాధులనేని గావఁగంకణము ధరించియున్నారు. ఇది మొదటితప్పుగాఁ బరిగ్రహించి మమ్ము రక్షింపుఁడు. రామకార్యమునింక నప్రమత్తుఁడై నాపతి వర్తింపఁగలఁడు. దేవా! నాకభయమిచ్చినఁగాని, నీపాద కమలములు విడువను.

లక్ష్మ—కాంతామణీ! లెమ్ము. క్షమించితిని. సుగ్రీవా! నీవింత మదోన్మత్తుఁడవై రామకార్యము మఱచెదవని తలంపమైతిమి కదా?

సుగ్రీ—దేవా! (నమస్కరించి) ముందు నీకృపావలోకనమున జీవించితిని. రాజ్యమదాంధత్వమున నొడలు మఱచి రామకార్యము మఱచినమాట వాస్తవము. శ్రీరామ సన్నిధానమున నే నేమొగముతో క్షమింపుమని వేడెదను? దయాభరణా! లక్ష్మణా! రామానుగ్రహమున నన్ను బ్రతికింపుము.

లక్ష్మ—సుగ్రీవా! భయపడకుము. నే నామహాత్మునితో విన్నవించి నీభయము డింపెదరమ్ము.

సుగ్రీ—చిత్తము. (అందరు నిష్క్రమింతురు.)

చతుర్థ దృశ్యము—మాల్యవంత గిరిప్రదేశము.

[కపిసేనతో శ్రీరామలక్ష్మణ సుగ్రీవాంగదులు ప్రవేశము.]

సుగ్రీ—రామచంద్రా! పర్వత, వృక్ష, నదీ, గుహాలయందుండెడి సమస్త వానరానీకమును రప్పించితిని. సీతాన్వేషణమున కాజ్ఞనొసంగ వేచుకొనుచున్నాఁడను.

రాము—సుగ్రీవా! ప్రయత్నింపుము.

సుగ్రీ—ఓ వానరవీరులారా! శతబలి గవయాదులారా! మీరు తూర్పుపరిసర సముద్ర పర్వతప్రదేశములాదినన్వేషింపుఁడు. దీర్ఘముఖులారా; మీరందఱు పశ్చిమారణ్యములనెల్ల వెదకుచు నస్తాద్రిని సమీపింపుఁడు. వజ్రగోమాది కపులారా! మీరుత్తర ప్రదేశమంతయుఁ జక్కగా నరయుఁడు. హనుమజ్జాంబవంత సుషేణాంగద ప్రముఖులారా! ఈ కార్యభారమంతయు మీనెత్తిపైనున్నది. మీరేవిధినైనఁ గష్టించి సీతామహాదేవిని రామచంద్రునకు సమర్పించుటయే ముఖ్యకర్తవ్యము. వెండియు మీకొక్కటే హెచ్చరిక. జానకీదేవి వృత్తాంతముఁ దెచ్చుట, లేనియెడల బ్రాణములఁ బాయుట. కార్యముపట్ల నతిజాగరూకతతో వర్తింపవలయును. మీకు రెండుమాసములు గడువిచ్చితిని. దక్షిణదేశమే రావణుని వాసమగుటచే మిమ్ముఁ బంపుచుంటిని. మీ తెలివితేటలిందుఁ జూపవలయును.

కపులు—చిత్తము.

సుగ్రీ—శ్రీరామమూర్తీ! ఒక విశేషముఁ గలదు. ఈవానరవీరులందు జాంబవంతాది ప్రముఖులున్నవారు. కాని, యిందాంజనేయుఁ డసమానుఁడు. అఖండభుజబలసమన్వితుఁడు. ప్రభుసేవాపరాయణుఁడు. నీతివిశారదుఁడు, చిరకాల మృత్యుంజయుఁడు. ఈతఁడే మనయాపదఁ గడువం బెట్టఁదగిన సమర్థుఁడు. మారుతీ! రామాజ్ఞ నడపుము.

ఆంజ—(చేతులు జోడించుకొని)

శా॥ శ్రీరామా! రవివంశ సోమ! వినుతా । సీతామనఃకామ! స
త్కారుణ్యామృత రామనామ; త్రిజగ । త్కళ్యాణ రామా! మహో
దారా! శాత్రవభీమ! రామ! పరమా । త్మారామ! నిష్కామ! సీ
తారామా! సుగుణాభిరామ! మునితా । ధామా! నమస్తేనమః॥

రాము—అనిలతనయా! ఆంజనేయా! రమ్ము. ఎట్లు సుగ్రీవునితో నాకుఁ జెలిమి సంఘటించి కార్యమును నిర్విఘ్నముగ నెట్టుల నెఱవేఱఁ జేసితివో, యట్టులనే నాయీకార్యముసాధించి యశఃకాంతను వరింపుము. నీయందే కార్యసిద్ధియు, నామనోరథసిద్ధియు, ఫలసిద్ధియు నెలకొల్పఁబడియున్నవి. నీబుద్ధిబలసామర్థ్యము ప్రయోగించి, సీతావియోగమున మునిఁగియున్న నన్నెట్టులుద్ధరించెదవో గదా! జానకీదేవిని నీవిదివఱకే చూచియున్నాఁడవు. అయిననుమఱియొకసారి తెలిపెదను. ఆమహీశాలలామ నారచీరలు ధరియించి, దేహసంస్కారములు లేక,

నస్మద్ధ్యానపరాయణనైయుండును. అనుశీలవదనకమలమున శ్రీవిలసితమగు పద్మాదిరేఖలు నేత్రోత్సవముఁ జేయుచుండును. నీవాసాధ్వినిఁగాంచినప్పుడు, నిన్నామెరాత్మసునిగ భావించి శంకించును. తత్సంశయనివారణకై, యీయంగుళీయకము నామెకొసంగిన, నిన్నాదేవి మిక్కిలి గౌరవించును. (ఉంగరమిచ్చి) వాయునందనా! ఇంకఁ గ్లుప్తముగ నామాటలుఁ జెప్పెద వినుము. నామారుగ నీవామెతో నిట్లు వచింపుము.

సీ॥ నినుఁబాసి నది మొదల్ । నిమిసంబు యుగముగాఁ
గడుపు రాముండని । నుడువుమన్న!
నిజాంతఁ దెలియక । నినుఁబ్రోవఁ గానాల
సించె రాముండంచుఁ । జెప్పుమన్న!
పవలు రేల్ నీనామ । పఠనీయమేగాని
పరచింత లేదంచుఁ । బలుకుమన్న!
వాలిఁగూల్చిన రాము । కోల, రావణుజంప
వేచియున్నదని వి । న్పింపుమన్న!
గీ॥ కొద్దిదినములకేను నీ । వద్దఁజేరి
చీల్చెద సురేంద్రునను చువ । చింపుమన్న!
ధైర్యము వహించుమనుచు నో । దార్చుమన్న!
పోయి, కనుఁగొని శుభములు । బొందుమన్న!॥

హను—చిత్తము. ఇదె మీయాజ్ఞ శిరమున ధరించెదను.

(యవనిక జారును.)

పంచమదృశ్యము—సముద్రతీరము.

[కపిసేనతో హనుమంతుఁడు ప్రవేశము]

ఆంజ—(కపిసేనఁజూచి) ప్లవంగపుంగవులారా! సముద్రోల్లంఘనోత్సాహపరతంత్రుఁడనై నభోవీథికెగయుదునేని, నాపదఘట్టనంబున భూమి కృంగఁగలదు. కావున, నేనీమహేంద్రాచలము నధిష్ఠించి జలరాశి దాటిపోయెదఁగాక.

కపులు—జయము. జయము. అట్లేచేయుము.

ఆంజ—(మహేంద్ర నగమెక్కి చేతులు జోడించుకొని) ఓసూర్యచంద్రులారా! అష్టదిక్పాలులారా! పంచభూతములారా! సప్తసముద్రములారా! త్రిమూర్త్యాత్మకులారా! బ్రహ్మాదిదేవతలారా! శ్రీరామకార్య దీక్షాపరుండనగు నాకు మీరందఱు సహకారులై యుండుఁడు. హేదశరథరామా! వందితామరస్తోమా! నీలమేఘశ్యామా! సీతారామా!

సీ॥ అజ్ఞానమను, సుషు । ప్త్యాకాంతకివ్వాని
సారరత్నము కు । తారధార
శాశ్వతకైవల్య । సంప్రాప్తికివ్వాని
సల్లవారుణపద । భక్తిముక్తి
కలుషితోగ్రానల । జ్వలితంబుకివ్వాని
పూజావిధానంబు । భూరివారి
సంసారజీమూత । జలరాశికివ్వాని
శ్రీకరాంఘ్రిద్వయ । సేవనాప్తి
గీ॥ వేల్పులకు, భక్తులకు, నటు । లీనివాస
రాగరహితులకెవని ద । ర్శనము సుమ్ము;
అట్టి నీకృపఁగల్గ నా । కబ్ధియెంత?
రామ! రఘురామ! శాత్రవ । భీమరామ!॥

(అనుబంధము 22)

(అని మైకెగసిపోవును.)

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణ రామాయణము.

పంచమాంకము

ప్రథమదృశ్యము—లంకానగరము.

(ఆంజనేయుని ప్రవేశము)

ఆంజ—(అనుబంధము.)

అక్కటకటా! నాకష్టమంతయు వృథయయ్యెనుగదా? సూక్ష్మరూపుండనై లంకానగరమంతయుఁ బరిశోధించితిని. పరమపాతకుఁడనగు నాకేల సీతాదేవి దర్శనము లభించును. పురంధ్రీమణిని, రావణుఁడు రథముపైఁ గొనివచ్చునపుడు భయంకరమగు పారావారమునుఁజూచి భయపడి సముద్రగర్భమునఁ జొచ్చియుండునా? లేకున్న తనపాతివ్రత్యమును కాపాడుకొనుటకై ప్రాణత్యాగ మొనరించుకొనియుండునా? అయ్యో! జాంబవంతాది కపివీరులకేమని వచింతును? "మారుతీ! సీతను జూచితివా? క్షేమముగనున్నదా" అని రామచంద్రుఁడతి ప్రేమచే నన్నడుగ నేనేమని వాక్రువ్వఁగలను? సీతకానరాలేదని నానోటనుండి వెలువడినంతనే దాశరథి జీవించునా? అగ్రజుని పాటుఁజూచి లక్ష్మణుఁడు కడతేరకుండునా? తన ప్రాణదాతలను, మిత్రరత్నములను పోగొట్టుకొని సుగ్రీవుఁడు మనియుండునా? వాని మరణవార్తవిని తారారుమాది పతివ్రతలు మేనఁబ్రాణములుండఁ జూచుకొనునా? అయోధ్యయందు రాముని రాకకెదురు సూచుచున్న భరతుఁడీ వృత్తాంతమాలించి ప్రాణములభరించునా? వరపుత్రుల దుర్మరణముఁజూచి, . కౌసల్యాసుమిత్రాదులు లోకాంతరమేగకుండునా? హా! ఎంత ఘోరము? ఎంతపాపము? నావలనఁగదా యీ మహాప్రళయము. అకటా! తుదకు నాజీవితము

నకెట్టి కళంకము గలిగెనది! ఆనాఁడే మా తల్లికి గర్భస్రావమైన యేకష్టములు లేకుండునుగదా? అట్లేల జరుగును? రఘుకులము పాలిటి మృత్యువునై, కపికులమునకు విలయాగ్నినై దుష్కీర్తిఁ బడయనుంటిని. హా! నేనెంత పాపకర్ముండను! సకలలోక మారణశక్తులారా! నన్నేల చంపకున్నారు? విలయకాలానలజ్వాలలారా! నన్నేల దహింపకున్నారు? అయ్యో! యీపాపసంభవునేల హతమార్పకున్నారు? అయ్యో! భూభారకుఁడనగు నన్నుఁ జంప నొక్కరైన ప్రయత్నింపకున్నారుకదా? ఏమిచేయుదును? ఇందే యగ్నిఁ గల్పించుకొని, యందుఁజొచ్చి శరీరముఁ బాసెదఁగాక. అయ్యో! అకారణముగ నేనుఁ జచ్చిన ప్రయోజనమేమి? "కృతఘ్నీ" యని యార్యులు వచింతురుగదా? నే నన్వేషింపవలసిన ప్రదేశములింకఁ గొన్నికలవు. మరలఁ బ్రయత్నించి చూచెద. అసాధ్వియగు తల్లి దగ్ధయైనచో సరియే. అటులఁగాకన్న, నింతటి యనర్థమునకు మూల మారానుండుఁగదా? వాని వదనకమలమునుఁ దున్మాడి శ్రీరామచంద్రునకు కానుకగా సమర్పించెదను. అటులఁగాదేని, రాక్షససహితముగ నీ లంకాపట్టణముఁ గుంకకు వేళ్ళతోఁ బెకలించి సముద్రమున ముంచివేసెదఁగాక. (తెరవంకఁ జూచి) ఏమిది? ఆకసంబున నుండి రారామమున నేదియో కోలాహలము వినవచ్చుచున్నది. అయ్యారే స్త్రీజనవాక్కులవలెఁ దోఁచుచున్నది. ఒకవేళ మాసీతామతల్లినం దుబంధించి దానవాంగనలేమైన బాధించుచున్నారేమో? పోయి కనుఁగొనెదఁగాక. (నిష్క్రమించును.)

ద్వితీయ దృశ్యము—అశోకవనము.

[రాక్షసీగణముతోఁ సీత కూర్చుండియుండును]

ఆంజనేయుఁడు—(ప్రవేశించి) ఈమె యెవరో రామనామముచ్చరించుచు శోకావేశమున మునిఁగియున్నది. స్వరము క్రింగి యుండుటచేత నీమె యాలాపములు స్పష్టముగ వినఁబడకున్నవి. శ్రీరామచంద్రుఁడు వచించిన లక్షణములు గుర్తించుటకు నయితము, దూరమగుటచే సాధ్యముఁగాకున్నది. కావున నేనా యశోకవృక్షము నెక్కి సర్వము నారసెదఁగాక. (అని వృక్షమెక్కును.)

సీత—హా! పరమేశ్వరా! దుఃఖభాజనమగు నాజీవితమున కింక నిష్కృతిలేదా? అనాథ రక్షాదక్షుఁడవయ్యు, ననాథయువతీ పరిరక్షణమునకేలఁ బ్రయత్నిం

పవు? నీకింత పక్షపాతముఁ దగునా? నీకు నాయెడ దయలేకున్న, నాజాడ శ్రీరామ లక్ష్మణులకైనఁ దెలిపి పుణ్యముఁగట్టుకొనరాదా? అయ్యో! ఏమి వెఱ్ఱి? స్వయంకృతాపరాధమునకు నగవక భగవంతుని దూరి పాపము ఁగట్టుకొననేల? నన్నుఁగట్టఁ దాళ్ళు నేనె తెచ్చుకొంటినిగదా?

సీ॥ స్వర్ణకురంగంబు । పర్ణశాలకు రాగ
పొలుపుగ నాకాశఁ । బుట్టనేల
పుట్టెఁబో; ధానినిఁ । బట్టి తెమ్మనుచును
శ్రీరామచంద్రుని । గోరనేల
కోరితిఁబో; పతి । మాఱుమాటాడక
హరిణ శాబకముతో । నరుగనేల
అరిగెను, బో; గుండె । లవియఁగ నాకంక
హా! లక్ష్మణాయంచు । నఱవనేల

గీ॥ అరచెఁబో; లక్ష్మణునకుఁబో । మ్మనఁగనేల
ఆతఁడు వలదంచు వేఁడ, దూ । రాడనేల
ఇప్పు డసురారిచేఁజిక్కి । యేడ్వనేల
చివరి, దుఃఖపుచావిట్లు । జెందనేల ॥

వినాశకాలమున నెట్టివారికైన నిట్టిబుద్ధులె పుట్టుచుండునుగదా? హా! జీవితేశ్వరా! జానకీ చిత్తచోరా! నీవే యుపేక్షించిన నాగతి యింకేమి కావలయును? ఓ మఱఁది! లక్ష్మణా? అకారణముగ నిన్నుదూరి ప్రతిఫల మనుభవించు చున్న పడంతిని రక్షింపరానని బొమలు ముడివైచితివా? లేదు. లేదు. నా జాడ మీకుఁ దెలిసియున్నచో క్షణమూరకుందురా! అయ్యో! తెలిసియుఁ జేయునదియేమి? ఎక్కడి లంకానగరము? ఎక్కడి వింధ్యారణ్యము. నక్కకు నాగలోకమునకు దగ్గర చుట్టమనినట్లున్నది. కష్టా! ఇంక నాకేటియాశ? హా రామా! నాకింక మరణమే శరణ్యముసుమా!

హరిజట—ఏమే సీతా! నీవువచ్చి నాల్గుమాసములు కావచ్చెను. ఇంతకాలము నుండి మేమెంత బోధించినను వినవైతివి. ఇంకనైన మామాటలు వినెదవా! లేక నీపనిఁ బట్టమనెదవా?

రక్తాక్షి—నోరుమూసికొని మాటలాడకున్న మేమూరకుందు మనికొంటివేమో? నేటితో నీయభిప్రాయముఁ దేలవలయును. మా రావణచక్రవర్తి రాక

ముందే మాకు లోఁబడుము. లేకున్న నీబ్రతుకు కుడితిలోఁబడిన యెలుకచందమగును. ఏమి? చెప్పవేమి?

సీత——ఓ రాక్షసాంగనలారా! మీకఱకుఁ గత్తులచే నా దేహమెల్ల ముక్కముక్కలుగ దఱిగిన నే నోర్చుకొనెదఁగాని, నేను మాత్రము మీయంకెకు రాజాలను.

అంగనలు——ఇదే నిన్ను హింసించెదము చూడుము.

సీత——(భయభ్రాంతయై) హా! రామా! రాఘవరామా! నన్నీ ముక్కిడికక్కసుల బాధనుండి తొలఁగింపరావా! జగత్పతి పోషకుఁడవగు నీకు నేను భారమైతినా?

సీ॥ నన్నేలఁ గారాదె । యన్నిలోకమ్ముల
నేలువాఁడు; వినోద । లీలవాఁడు
కాపాడఁగారాదె? కౌసల్యముద్దులఁ
గనెడివాఁడు, తపసంఘ । మనెడివాఁడు
నా మొరాలింపఁడే । నళినాప్తకుల కీర్తి
గన్నవాఁడు, వియోగి । యున్నవాఁడు
తనపత్నిఁ బ్రోవఁడే । తనుఁజేరువారలఁ
గాచువాఁడసురుల । నేచువాఁడు

గీ॥ సతినిఁ గావఁడె, దీనుల । సాకువాఁడు
కరుణఁ గలవాఁడు, బమ్మను । గన్నవాఁడు
కలిమితేఁడు, విరాగుఁడు । ఘనమితేఁడు
నాదు శ్రీరామచంద్రుఁడు । నాకు లేఁడు॥

ఆంజ——(చెట్టుపైనుండి క్రిందకు దూకి)

గీ॥ భళిభళీ! కంటి, నీనయన ప । ర్వంబుఁగాఁగ
చండకరమండల సదృశా । ఖండకీర్తి
రాజితుండైన శ్రీరఘు । రాముకాంత
నమలభూజాతఁ, ద్రిభువన । మాతసీత॥

ఔరా! ఈ రేడులోకములను కరుణాకటాక్ష వీక్షణామాత్రమున నేలఁజాలు, నీవు

రంధ్రీరత్నము, నిరంతరము రామధ్యానమునఁ గృశించి సహజసౌందర్యమున నెంతయు నొప్పుచున్నది. అకటా! అట్టి సాధ్వీమతల్లి కా యిట్టి దురవస్థ.

సీ॥ శ్రీకర పట్టాభి । షిక్తయగా నీతల్లి
ముక్తాశ్రువుల నభి । షిక్తయయ్యె
శ్వేతఛత్త్రమునీడఁ । జెన్నొందు నీదేవి
తరుశాఖక్రీనీడఁ । దనువుఁ జేర్చె
చెలికత్తెలుం గొల్వ । నలరారు నీమాత
క్రూరరక్కసిమూకఁ । గొల్వఁబడుచుండె
సకలరాణ్మండలి । శాసించు నీసాధ్వి
ఖలదానవుని యాజ్ఞ । మెలఁగవలసె

గీ॥ అకట! లోకైకమాత యీ । ఖ్యాతచరిత
యధికదుఃఖపరంపర । లందు ముంచి
కష్టపెట్టుచునున్న యీ । కట్టడివిధి
తంత్రమో? సృష్టిచిత్రమో? । తెలియరాదు॥

(వినుట నభినయించి వెనుదిరిగి చూచి) ఓహో! రావణుం డిటే వచ్చుచున్నాఁడు. ఇది సమయముగాదు. అంతదనుక నీతరుశాఖపై నెక్కి, దురాత్ముఁడీ సాధ్వీమతల్లితో నేమి సంభాషించునో వినెదఁగాక. (చెట్టెక్కును)

రక్తాక్షి—సీతా! మారాజేంద్రుఁడు వచ్చుచున్నాఁడు. ఇంక నీగతి యోచించుకొనుము. (వారి కెదురేగుదురు)

సీత—అయ్యో! చచ్చితి. చచ్చితి. హా! రామా! నేటితో నాయాయువు సరిపోయినది. ఈజన్మమున నినుఁజూచు భాగ్యమింకఁ గలదో లేదోకదా? హా! రామచంద్రా!

(పరిజనముతో రావణుఁడు ప్రవేశము)

రావ—అంగనలారా! మీరావలకుఁ బొండు?

పరిజనము—చిత్తము. (లోనికేగుదురు)

రావ—సీతా! ఏల నన్నుఁజూచి భయాశ్చర్యలజ్జాభిమానములతో నుండెదవు? నీరమణీయాంగకములు వస్త్రనిరోధమున మఱింత మఱుఁగుఁ బఱచెదవేల?

భవదపాంగావలోకనభాగ్యమునకై మున్ను నేనెంతయో తపఃఫలసిద్ధుఁడనై యిట్లు జన్మించితినిగాని వేఱుగాదు. నీదరహాసచంద్రికలు నాపైఁ బ్రయోగించినఁజాలు. రమణీయ కైవల్యపద మొకక్షణకాలమున నేలఁ జాలుదును. ఏదీ? నీసుందరవదనారవింద మెత్తి యొక్కమాఱైన నాడుమా?

ఆంజ—(లోనలో) పాపాత్మా! ఏమిరా నీకండకొవ్వు?

సీత—(తృణముఁ జేతఁబట్టుకొని) దురాత్మా! పతివ్రతాశిరోమణుల నిటులఁ జెఱఁబట్టుచుఁ గలుషోక్తు లాఁడుచున్న నీనాల్క చీలకున్నదేమి? సాధ్వీమతల్లుల యుసురు నీకుఁ దగులకపోదుసుమా! నాశరీరముమాత్రము నీ నిర్బంధమునందున్నది గాని, నాయంతరాత్మ నీ నిర్బంధమునకుఁ జిక్కినది కాదని యెఱుంగుము. నోటికివచ్చినట్లు వదరకఁ దొలఁగిచనుము. దైత్యవిరాముఁడగు దశరథరాముఁడు జీవించియున్నాఁడనిమాత్ర మూహించుకొనుము.

ఆంజ—(లోనలో) తల్లీ! వజ్రాయుధమువంటి పలుకు పలికితివి.

రావ—రాముఁడు రాముఁడని నన్నేల బెదరించెదవు? ముక్కాలు మూఁడుగడియలలో రామలక్ష్మణులను బంధించుకొనివచ్చి నా కారాగారమందుంచినఁగాని నమ్మవు కాఁబోలును.

ఆంజ—(స్వగతము) ఆగతి నీకే పట్టనున్నది. తొందరపడకుము.

సీత—దైత్యాధమా! దురహంకారమునఁ బేలుచుంటివిగాని, నీ వారామలక్ష్మణుల దృష్టిపథంబునంబడి, మరల బ్రతికివచ్చినప్పటి మాటగదా? నీజ్ఞాతులైన ఖరదూషణాదులు, నీ మామయైన మారీచుఁడుఁ జన్నమార్గమున జనక, బుద్ధిఁదెచ్చుకొని, నన్నా రామచంద్రున కర్పించి శరణువేఁడుము.

రావ—జనకరాజపుత్రీ! ఎట్టులో నీపతివలనఁ జచ్చిన రాక్షసాధములమాటటుండనిమ్ము. పిచ్చుకపై బ్రహ్మాస్త్రముఁ బ్రయోగించు నీరాముఁడు నిన్ను నేను చెఱఁగొని తెచ్చినను, మఱచియున్నచో, నింతకాల మూరకుండునా? నీవేల వెఱ్ఱిపోకలఁబోయెదవు?

గీ॥ కౌసలేయుఁడు మత్స్యమై । కడలిఁజొరిన;
కూర్మరూపముఁ దాల్చిన; । క్రోడమైన;
పోరుఁడైన; నృసింహావ । తారుఁడైన
వానినింకక్షమింపనో । వనజవదన!॥

ఆంజ—(స్వగతము) అవును. జ్ఞాతులమార్గమే యనుసరించితివి.

సీత—ఓరీ! రావణా! నీవనినట్లుల నిజముగ నవతారపురుషుఁడగు రాముని శిక్షింప నీవుఁగాదుగదా? నిన్నుఁబుట్టించినవానికైనఁ దరముఁగాదు. నీవ కారణముగ రామచంద్రుని ద్వేషింపకుము. భీకరహర్యక్షపాలితమగుకురంగము నీవంటి శునకమున కసాధ్యముసుమా? రామసింహము గుహాంతరమున కేగినప్పుడు వాని రామనుగొనితెచ్చిన గ్రామసింహా! కుడిచికూర్చుండక మృత్యువు నేల వరించెదవు?

సీ॥ రామకోపపుదృష్టి । ప్రళయాగ్నికీలలై
పఱతెంచి, లంకపైఁ । బడకమున్నె
పసిఁగులఁబోలు, సౌ । మిత్రిబాణములు నీ
సంతానమును గూల్చి । చనకమున్నె
లంకాపురంబెల్ల, । రాక్షస రక్తధా
రల ప్రవాహములుఁ బా । ఱకమున్నె
చెలఁగి నీపదితలల్ । శ్రీరామచంద్రుని
కార్ముకమున బూది । గాకమున్నె

గీ॥ వెడఁగ! నీప్రాణవిడలేక । విడకమున్నె
ఖతివిధవాంగనలరోదల్ । వినకమున్నె
ధరణి, రాక్షసకులము చూ । పఱకమున్నె
శరణువేఁడుము, రాముని । సైపుమనుచు॥

ఆంజ—భేష్! కుక్కకాటుకు చెప్పుదెబ్బలుఁ గొట్టినట్లు చెప్పితివమ్మా!

రావ—(కోపముతో) ఆ! ఊరకొన్నకొలంది నోటికివచ్చినట్లు వదరుచుంటివే? నరాధముఁడేగాక, తృణప్రాయుఁడగు నీరాముని, సమస్తలోకాధీశ్వరుండగు రావణసార్వభౌముఁడా శరణుఁగోరుట? ఏలఁ బలుపోకలుఁ బోయెదవు? దేవాంగనల కృపావలోకన విరాజితుఁడగురావణుఁడు, తనంత దాఁగేలుమొగిడ్చి వేఁడుకొనుచున్నను నిరాకరించుట నీకుఁ దగదుసుమా! నాలుగుమాసములనుండి నిన్ను బ్రతిమాలుచున్నాను. సిరిరా మోకాలొడ్డుటఁదగదు. "రామా రామా" యని నిద్రాహారములకు దూరమై, ధూళిధూసరమగు నేలపైఁబడి పొరలి దుఃఖింప, నీకర్మమేమికాలిపోయినది? "రావణా! రావణా!"

యని స్మరింపరాదా! రాజాన్నముందిని, మందిరారామముల సుఖింపరాదా? యోచించుకొనుము. ఇదె నాకడపటి సంభాషణ.

సీత—దైత్యకులాధమా! నీవంటి కామోద్రేకగర్వచిత్తసంచారునకు, ధర్మాధర్మములు, న్యాయాన్యాయములు పరిశీలనముండునా? పుట్టినఁబుట్టిన బుద్ధి పుడకలతోఁ బోవలయుఁగాని, హితోక్తవచనములు బాగుసేయఁజాలవు. నీవేమో, ముల్లోకముల జయించినవాఁడనని బీరములుఁ జూపుచుందువుగాని, నీవంటి పిఱికివాఁడు—శూరమ్మన్యుఁడు—రాక్షసకులమునందికఁ బుట్టఁబోఁడు. ఏమంటివా? యజమాని యింటలేని సమయమున నన్నపహరించిన దొంగలనాయకుఁడవు. అనురాగములేని యనాథయువతుల బాధించుపందవు. క్రూరహింసాకార్యములుఁజేయు కటికివాఁడవు. బ్రహ్మవంశమునజనించిన ఛండాలుఁడవు. కావున, పశుసమానుఁడవగు నీవెక్కడ? జగత్ప్రఖ్యాతుఁడగు రామచంద్రుఁడెక్కడ? ఆర్తావనదీక్షాపరతంత్రుఁడు, రాముఁడు. ఆర్తజనాపకారుఁడవు నీవు. గోబ్రాహ్మణ శిశుసంరక్షకుఁడు, రాముఁడు. గోబ్రాహ్మణ భక్షకుఁడవు నీవు. లోకబాంధవుఁడు రాముఁడు. లోకవిద్రావణుఁడవు నీవు. నీయట్టి జగద్ద్రోహి నిదివఱకే నా శాపానలమున భస్మముఁజేసి యుందునుగాని, రామాజ్ఞలేని కారణమున నీవిట్లింకఁ దుళ్ళిపడుచుంటివి. సపుత్ర బాంధవముగ రామశరాగ్నిలో నీవు బూదిఁగావలసి యున్నట్లు, నలువ నీమొగముల సువర్ణాక్షరములతోఁ జిత్రించియున్నాఁడు. నీపాటునకింకఁ జేటుఁబుట్టును. తొలఁగిచనుము.

రావ—(కోపముతోఁ గత్తిదూసి) ఓకలుషాత్మురాలా! నీతిరస్కృతికిదియే ఫలము. కనుఁగొనుము. (చంపఁబోవును.)

ఆంజ—దురాత్మా! నిన్నిదే చంపివేసెదను.

త్రిజట—(ప్రవేశించి రావణుని చేయిఁబట్టుకొని) రాక్షసేశ్వరా! నీవంటివాఁడనాథ యువతిని జంప సాహసించిన లోకమునకెంతఁ జులకనగును? శాంతించి గృహోన్ముఖుండవుగమ్ము.

రావ—ఓరాక్షసీ గణములారా!

స్త్రీలు—(ప్రవేశించి) ఆజ్ఞ.

రావ—మఱి రెండుమాసములు గడువిచ్చితిని. అప్పటికిని మెత్తవడకుండెనేని, నా

యానలేకయే మారీచుని జంప దక్షుండు. మున్నాటికిని మీకిదే యాజ్ఞ. (నిష్క్రమింతురు.)

స్త్రీలు—చిత్తము.

సీత—అమ్మా! త్రిజటా! ఈలంకానగరమున నీవొక్కదానవే నాకాప్త బంధురాలవు. నీవు లేకున్నచో నేనిదివఱకే చచ్చియుందును. నీయుపకారము జన్మాంతరము మఱచిపోనసుమా?

త్రిజట—అమ్మా! సీతమ్మా! నావలన నేమగును? ఈశ్వరాజ్ఞ. తల్లీ! నీవుకొంచెము సేపు పరుండుము. నేనీదానవాంగనల నావలకుఁ గొంపోయెదను. రాక్షసులారా! ఇప్పటికె యర్ధరాత్రము మీరినది. మీరీవలకు రండు. ఆతల్లి కొంచెము సేపు నిద్రించును. పోవుదము రండు. (వారిని వెంటఁబెట్టుకొని పోవును.)

ఆంజ—(వృక్షమునుండి దిగి తనలో) ఈమెయెవరో రాక్షసాంగనయైనను ధర్మతత్పరయై మాయమ్మను గాపాడుచున్నది. నేనిప్పటికింతయు ధన్యుండను. ప్రదేశము నిర్జనమైనది. సీతమ్మతల్లినింక సమీపించుట కిదేసమయము. కాని, రాక్షసావృతప్రదేశమున నన్నీమె నమ్మునా!

సీ॥ చెప్పుదునా! రాము । సింహ దూతనటంచు;
నామాటనమ్మునో । నమ్మదో గద
అరుగుదునా! సీత । నగసివచ్చితినంచు
నామీఁద రాములే । మనెనొ గద
గొనిపోదునా! దేవి । నినకులేశుని చెంత
సాధ్వియేమని । యెంచునో గద
దండింతునా! దుష్టు । దశకంఠునిం బట్టి
నావల్లనే మొకు । నష్టముగద

గీ॥ ఏమి సేయుటకును దోప । దేమి సేతు;
త్వరపడిన కార్యమేరీతిఁ । జరుగఁగలదో;
వేచియుండకనున్నచో । విఫలమగునో;
దారిఁ జూపింపుమయ్య! । కోదండరామ!॥

(యోచించుచుండును)

సీత—నాకింకెక్కడి జీవితాశ? రావణుఁడు కఠినముగ శాసించినాఁడు. రేపటినుండి రక్కసులు నన్నమితముగ బాధింపక మానరు. నేనీబాధలనింక ననుభవింపఁజాల. ఇప్పటికర్ధరాత్రము మీఱినది. అందఱు నిద్రాముద్రితులై యున్నారు. ఇంతకంటె నాకు సమయము చిక్కదు. నాయీ కేశపాశము గంతమున నురివేసికొని చచ్చెదఁగాక. (అట్లుఁ బ్రయత్నించుచుండును.)

ఆంజ—(ఆమెను జూచి) ఓహో! ఈమె యెంత సాహసమునకు తెగించినది? తల్లీ! సీతమ్మతల్లీ! సాహసింపకుము. నేఁడే నీకు చెఱవిముక్తి.

సీత—భయాశ్చర్యములతో (తనలో) ఎక్కడిదీ వానరము? రావణుఁడీరూపమున వచ్చి యుండఁడు గదా? (ప్రకాశము) ఓరీ! మాయావీ! నీమాటలు నావద్ద సాగిరావు. తొలఁగి చనుము.

ఆంజ—తల్లీ! నేను పెరవాఁడను గానుసుమా!

సీత—(స్వగతము) ఆహా! ఎన్నాళ్ళకు రామనామామృతము నాచెవులఁ విందుఁజేసెను? వీని రామనామస్మరణమున నామేనఁ బులకలెత్తెను. ఇతఁడెవ్వఁడై యుండునో కదా?

ఆంజ—ఓ సాధ్వీమతల్లీ! నేను మాయారాక్షసుఁడఁగాను. శ్రీరామదూతను. నేనాంజనేయుఁడనువాఁడను. శ్రీరామలక్ష్మణులు సుఖముగానున్నారు. రామచంద్రుఁడు, సుగ్రీవుఁడను వానరేశ్వరునితోఁ జెలిమి వాటించి, నీజాడఁ గనుఁగొనిరమ్మని నన్నుఁ బంపియున్నాఁడు. తల్లీ! నా వందనములందుకొని నన్ననుగ్రహింపుము.

సీత—నిన్నుఁజూడ నాకనుమానముగ నున్నది. కాని, నీమాటలు నాకమృతధారలై సంతోషముఁ గలిగించుచున్నవి, అయినను, నిన్ను నేను నమ్మఁజాలను.

ఆంజ—అమ్మరో! నేను దశకంఠుఁడను గాను. నిరంతరమీవు రక్కసుల నడుమఁ జిక్కి నుడుక్కుచున్నదానవగుటచే నన్ను నమ్మకున్నావు. అమ్మా! నేను నీబిడ్డను, శ్రీరామ రామాభిరామ మానసుఁడను. శ్రీరామబంటును. వాయుప్రసాదమున నంజనీదేవి గర్భాభ్యుదయుఁడను. నన్నింకనైన విశ్వసింపుము.

సీత—అన్నా! రామచారిత్రసుధారసపానచిత్తుండవగు నీవు, నిక్కముఁ బంటువే

నైన, రాముని సౌందర్యాదిగుణము లెట్టుండునో? లక్ష్మణుఁ డెట్టివాఁడో సక్రమముగఁ దెలిపితివేని నాసందియము నివర్తి గాఁగలదు.

ఆంజ — లోకజనయిత్రి! జనకరాజపుత్రి! అవధరింపుము.

ఉ॥ తామరపత్రనేత్రుఁడు; బు । ధస్తవనీయుఁడు; నీలనీరద
శ్యాముఁడు; సద్గుణాఢ్యుఁడు; ప్ర । శాంతుఁడు; పూజ్యుఁడు; వంది తామర
స్తోముఁడు; వారిజాప్తకుల । సోముఁడు; దీనదయాపరత్వశ్రీ
రాముఁడు; దుష్టదానవవి । రాముఁడు; రాముఁడు వింటెయమ్మరో॥

వెండియు,

సీ॥ సీమనోహారుని, వి । సీలకుంతలములు
జటిలంబులై పెను । జటలుఁగాఁగ
జానకీరాముని । శ్యామలాంగంబున
కాషాయవస్త్రముల్ । కట్టఁజెలంగ
కోదండపాణికి । సూత్రమ్ముగాటవీ
స్థలియెనిర్మిత తృణ । శయ్యగాఁగ
కౌసల్యసుతునకు । కందమూలాదులే
షడ్రసోపేత భో । జనముఁగాఁగ

గీ॥ వాలిసంహరించి, కిష్కింధ । పట్టణమును
కమలమిత్రుని సుతునకుఁ । గట్టఁబెట్టి
నేఁడు బవలొక్క మొగిజాన । కీ! యటంచు
పొగిలి దుఃఖించుచుండు, రా । ముండు తల్లీ!॥

ఇఁక లక్ష్మణుఁడో, వర్ణమునందు భేదముఁగలవాఁడుగాని, తక్కిన లక్షణములన్నియు రామునిఁబోలియుండును. అగ్రజుఁడు కన్నతండ్రియను శాస్త్రము, తానాచరణలోఁ బెట్టియున్నాఁడు. ఇంకేమని చెప్పఁగలను? తల్లిరో! ఇంతకును నన్ను నమ్మవైతివేని, శ్రీరాముదాంగుళీయమిది గైకొనియైన, నన్ను నమ్మెదవుగాక. (ఉంగరమిచ్చును.)

సీత — (ఉంగరమందుకొని కన్నులనద్దుకొనుచు సంతోషముతో) ఆహా! నేనెంతధన్యను? భళిరే నాభాగ్యము? ఓ రామాంగుళీయకమా! నేఁటికి నాయందు దయఁగలిగెనా? నాచెఱవిముక్తికి, నేనే కారణమని సూచింపవచ్చితివా?

రామచంద్రుఁడు నీతో నేమనివచించెను? నాజాడఁగానరాక రామానుజు లహోరాత్రములు విషాదసాగరనిమగ్నులై పరితపించుచున్నా రనియా? ముద్దుటుంగరమా! ఎన్నిదినములకింక సీతారాముల నొకటిఁజేసెదవు? ఏమంటివి? శుభముహూర్తము నిర్ణయించి చెప్పెదననుచుంటివా? చెప్పుము. రాఘవునితో నాదురవస్థ వర్ణించి చెప్పుము. రాక్షససంహార మొనర్చి త్వరితముగ నన్నుఁదోడ్కొని పొమ్మనుము. ఆహా! నిన్నుఁజూడ దుఃఖము, దుఃఖముతోఁగూడిన సంతోషమునేకమై, యానందాశ్రువులఁ గురిపించుచున్న, నీఋణ మీజన్మమునఁ దీర్చుకొనలేనుగదా? (కన్నుల నద్దుకొనును) తనయా! ఆంజనేయా!

క॥ అన్నా! రాముఁడు సుఖియై
యున్నాఁడా? భక్తశ్రద్ధ లొప్పుచు శ్రీరా
మన్నంగూడి నిరంతర
మున్నాఁడా? లక్ష్మణుండు ను గ్రాపులన్॥

ఆంజ—తల్లిరో! శ్రీరామలక్ష్మణులు సుఖముగా నున్నారు. రామానుజులు నిన్ను పేక్షించిన వారుకారు. నీజాడఁదెలియక నహర్నిశములు చింతాక్రాంతులైయున్నారు. మారామయ్యతండ్రి నీవియోగమున కేవలముఁ బిచ్చివాఁడై, క్రమముగ వానరసఖ్యమున నిప్పుడిప్పుడు దుఃఖమును దిగమ్రింగి, నీజాడకై యెదురు జూచుచున్నారు. అమ్మరో! నేటికి నీవార్త దెలిసినది. రామలక్ష్మణు లనుపావనవైశ్వానరుల కీలంకారాజ్యమాహుతిగా గలదు. ఇంకఁ గొలఁదిదినములలో నీశోకాగ్ని చల్లారి, దానవాంగనలశోకారవంబులతో నీలంకాపట్టణము ఘూర్ణిల్లఁగలదు. ఇంతకుముందు దుష్టరావణుఁడు నిన్నాడినమాటలకు వాని కంఠనాళములు జీల్చియుందునుగాని, రామాజ్ఞ లేనికతమున వ్యర్థుఁడనైతిని.

ఆంజ—మారుతీ! నీవంటి మహోదారపుత్రుఁడుండ నాకేమి కొఱంత? నీయుపకారభరమును జన్మజన్మాంతరములుగూడ మఱువఁజాలను. నీపరిశుద్ధ మానసమెఱుంగక సందేహించి, దూషించినందులకు మాత్రము నన్ను మన్నింపుము.

ఆంజ—తల్లీ! ఎంతమాటంటివి! నీవే నన్ను మన్నించి కర్తవ్యముఁ జెప్పుము?

సీత—హనుమా! ఏమని చెప్పుదును? నాయరణ్యరోదన మింకెంత కాలమోకదా?

ఆంజ—అమ్మరో! నీకు నేఁడే విషాదాంతము. ఇదె నాభుజముల నధిరోహింపుము. క్షణకాలములో నిన్ను రామసన్నిధానమునకుఁ జేర్చెద. పిమ్మట, మేమందఱము రామానుజులంగూడివచ్చి, లంకానగరము బూదిగావించెదము.

సీత—అన్నా! ఎంత వెఱ్ఱివాఁడవోయీ! అల్పశరీరివగు నీవు, నన్ను వాయువేగమున గొంపోవువేళ, జారి సముద్రమునఁ బడినఁ బడవచ్చును. లేదేని, రాక్షసు లడ్డగించిన, కార్యము మొదలంటు నశించిపోవునుగదా?

ఆంజ—దేవీ? నీకు మారుతిని సామర్థ్యమెఱుఁగ లేకపోతివిగదా? శ్రీరామానుగ్రహమున్న, రాక్షసులే కాదు, చతుర్దశభువనములెత్తివచ్చినను నరకు సేయుదు సుమా? నన్ను సామాన్యవానరునిఁగఁ దలంపకుము. తల్లీ! ఇదె నావిశ్వరూపముఁ దిలకింపుము. (విశ్వరూపప్రదర్శనము)

సీత—(భయాశ్చర్యములతో) వాయునందనా! నీవిశ్వరూపప్రదర్శన మింకఁ జాలింపుము. నాకు భయాశ్చర్యములుఁ గలిగించెడిని.

ఆంజ—(యథారూపముతో) తల్లిరో! ఇప్పటికైనఁ బుత్రునిఁ గరుణించితివా?

సీత—కుమారా! నీస్వరూపమే సందియనివారణమైనది. నీవు సురాసురులకేని యజేయుఁడవు. కాని, నాకొక వ్రతనియమముఁ గలదు. అదేదియన, రాముని కరస్పర్శభాగ్యముఁ దప్ప, వేఱొక పురుషశరీరము నంటఁజాలను.

ఆంజ—మాతా! మహాపతివ్రతాశిరోమణివగు నీయభిమతమే నెఱవేఱుఁగాక. అచిరకాలములో రామానుజులఁ దోడ్కొనివచ్చెద. నాకనుజ్ఞనిమ్ము. రాములకు శుభవార్తఁ జెప్పుము.

సీత—నాయనా! ఏమని చెప్పుదును. నీకన్నులార రావణుని చర్యలుఁ జూచియున్నావుకదా? వెండియు రెండుమాసములు మాత్రమే గడువిచ్చియున్నాఁడు. అంతవఱకెట్లో గడిపెద. కాని, శతయోజనవిస్తీర్ణమగు సముద్రమును కపులతోఁగూడి రామానుజులెట్లు రాగలుగుదురాయని సంశయింపుచున్నదానను.

ఆంజ—జననీ! ఎంత వెఱ్ఱితల్లివమ్మా! వానరులు దేవాంశసంభూతులుఁ గాని, వేఱుగాదు. నాకంటెఁ బ్రతాపవంతులు లెక్కకు మిక్కిలియున్నారు.

శ్రీరామానుగ్రహమే కార్యసాధనము. నీవింక శంకఁదక్క, శ్రీరామచంద్రునకానవాలేమైన నిచ్చి నన్నుఁ బంపించుము.

సీత—అంజనీతనయా! రామచంద్రునితో, దయాసాంద్రునితో, భక్తచింతామణితో, అయోనిజహృదయకములనివాసునితో, నిట్లని వచింపుము.

సీ॥ రామ! రామా! యంచు । రాత్రింబవళ్ళును
నిన్నే స్మరింపుచు । నున్నదనుము
నినుఁబాసినది మొదల్ । దిన మొకయుగమాటఁ
గన్నీటిధారలఁ । గట్టవనుము
నీ వెప్పుడే వేళ । నో వచ్చి రక్షింపఁ
గలవంచు, జీవించి । నిలచెననుము
తాశ్రితశర్మముగ, రా । క్షసరాజునిఁ జంపి
దారను గొంట, కర్తవ్యమనుము
గీ॥ రెండునెలలింక జీవించి । యుందుననుము
హర ధనుర్భంగ కారణ । మరయుమనుము
గడువుదాటినచో విప । త్కాలమనుము
శరణమేగిన జానకి । దక్కదనుము॥

ఇదె నా శిరోమాణిక్యము. ఓ మాణిక్యమా! నీవింక రాముని హస్తమలంకరించి, సీతారామవియోగదావానలముఁ జల్లార్పఁ బ్రయత్నించి, దానవసంహారమునకు దారిఁ జూపించి, రామానుజున వెంటనే తోడ్కొనిరమ్మనుమా! మారుతీ! ఈమాణిక్యము స్వీకరింపుము? (వానికిచ్చును)

ఆంజ—(పుచ్చుకొని) తల్లీ! పోయివచ్చెద. ఇదె నా వందనమందుకొనుము.

సీత—అభీష్టసిద్ధిరస్తు. కుమారా! విజయశీలుఁడవై పోయిరమ్ము.

ఆంజ—చిత్తము. (నడచుచుండఁగఁ దెరపడును)

తృతీయ దృశ్యము రావణసభామంటపము.

[రావణుఁడు, విభీషణుఁడు, ఇంద్రజిత్తు మొదలగువారు కూర్చుండి యుందురు. వాలము బెంచుకొని యాంజనేయుఁడు కూర్చుండును.]

ఇంద్ర—ఓరీ! వానరా! మదీయ బ్రహ్మాస్త్రమున బద్ధుఁడవైన పందవు. వాలముఁ బెంచుకొని, నా తండ్రి సింహాసనముకంటె నెత్తుగఁ గూర్చుండుటకీవర్హుఁడవు

కావు. నీజాతి లక్షణమును జూపించుకొనక, సకల లోకములకు ప్రభువగు రావణచక్రవర్తి పాదపంకేరుహములకు నమస్కరించి ప్రాణములుండఁ జూచుకొనుము. లేకున్న నన్నెఱుంగుదువుకదా ?

ఆంజ—ఓయవివేకీ! నీమాటఖండనిమ్ము. ప్రభువనుశబ్ద మీ రావణునకుఁ జెల్లదు సుమా! నిరంకుశాధికారమునఁ బ్రజల బాధించువాఁడు పశుప్రాయుఁడు గాని, ప్రభువగునా? నీతండ్రి లోకాపకారి కావున ప్రభునామము వానికిఁ జెల్లదు. కావున, నేనే వానికంటె నధికుఁడను. రామదూత రాక్షసాధము లకు మ్రొక్కువాఁడు కాఁడుసుమా !

రావ—(కోపముతో) అరే దురాత్మా! వానరా! అస్మత్ప్రతాపశౌర్యాదు లెఱిఁగియున్నచో, నీవు నాపాదములకడ్డఁబడి శరణుగోరకుందువా? రావణుఁ డననేమనుకొంటివిరా ?

సీ॥ భుజవిక్రమంబునఁ । బూలచెండు విధంబుఁ
కైలాసమెత్తిన । ఘనుఁడనేన

ఆంజ— వాలితోకనుగట్టు । వడి, వార్ధులందోప్రియుఁ
జచ్చినట్లుండిన । చవటవీవె

రావ— దిక్పాలకులను బం । ధించి, త్రివిష్ట ప
థము నాక్రమించిన । ధన్యుఁడేనె

ఆంజ— కార్తవీర్యార్జును । కారాగృహంబునఁ
బడిచచ్చి యున్నట్టి । పందవీవె

రావ— పాశపాణిని గెల్చి । పాపలోకంబును
పాలించుచున్నట్టి । ప్రభువునేన

ఆంజ— శ్వేతఖండముఁజొచ్చి । వెలఁదులచేఁజిక్కి
శరణుఁగోరిన నపుం । సకుఁడవీవె

రావ— సూర్యచంద్రులనేని । శూరత్వముసఁగెల్చి
శాసించుచున్న శా । శ్వతుఁడనేనె

ఆంజ— మగటిమిఁ గోల్పోయి । మాంధాతచేఁజిక్కి
మూలడాగిన యధ । ముండవీవు

రావ— గీ॥ త్రిభువనంబుల దేవాది । దేవుఁడనె
ఆంజ— క్రూరకర్ముఁడ! లోకాప । కారివీవె

రావ— ధిక్కరింపకఁ, బకముల । మ్రొక్కుమోరి
ఆంజ— మ్రొక్కుకొనుమీవె, నీకరం । బులు మోడ్చి॥

రావ—(మహా కోపముతో) వానరాధమా! ఇదె చచ్చితివి. కాచుకొమ్ము. (వానిని నఱకఁబోవును.)

విభీ—అన్నా! రావణా! రాక్షస ధర్మజ్ఞుఁడవగు నీకు వేఱుగఁ జెప్పవలయునా? దూతను జంపరాదను నీతిశాస్త్రముఁ జదువలేదా? ప్రభువులాజ్ఞను సారముగ దూతలు వాకొనుచుందురు. అది వారితప్పుగాదు. వీనినిక్కడనే చంపిన బ్రయోజనమేమి? దూతను మధ్యమార్గమునఁ జంపుట మహాదోషము. మితిమీరి కారులాడినదూతలకుఁ గొన్నిశిక్షలు లేకపోలేదు. ఇతఁడు కోతి కావున, తోకఁ దెగఁగొట్టుట, లేక నిప్పుముట్టించుట రెండేకార్యములు.

రావ—తమ్ముఁడా! చక్కని మార్గము బోధించితివి. ఎంతయు ధర్మయుక్తము. వానరులకు వాలమే ముఖ్యము. కావున, వాలముఁ గాల్చి పంపించెదము. దనుజులారా! వీనివాలమునకు వస్త్రములు చుట్టి, తైలముఁబోసి, నిప్పంటించి వదలిపెట్టుఁడు. త్వరితముగఁ బొండు.

రాక్షసులు—చిత్తము. (కోతిని పట్టుకొందురు.)

(యవనిక జారును.)

చతుర్థ దృశ్యము, లంకాపురవీధి.

[రాక్షసులాంజనేయునితోఁ బ్రవేశము.]

1 రాక్షస—కోతివాఁడా! ఇంక నీపొగరడంగఁగలదు.

ఆంజ—మీపొగరడంగిన తరువాత.

2 రాక్షస—ఓరీ—ఇప్పటికైన మా రాజేంద్రునకు మ్రొక్కెదవా? నీవు బ్రతికెదవు. ఏమందువు ?

ఆంజ—నేను మ్రొక్కఁబోను. మీరు నాబారినుండి దక్కఁబోరు.

3 రాక్షస—వీనితో మాటలేల? తోకకగ్గి ముట్టింపుఁడు. అప్పుడుగాని తెలియదు.

ఆంజ—అవును. అప్పుడుగాని నాసంగతి తెలియదు. మీపని త్వరగ గానింపు.

రాక్షసు—ఇదె చూడుము. (వానితోక కగ్ని ముట్టించి చప్పట్లు గొట్టుచు గేకలు వేయుచుందురు.)

ఆం:—రాక్షసులారా! మీపని యైనదికదా ?

రాక్షసు—ఆ. ఇంకనిచావొక్కటే తక్కువ. నీవీబంధమందుండి విడిపించుకొనలేక, నేటుల గిలగిల తన్నుకొని చచ్చెదవో యని చూడనున్నారము.

ఆం:—అటులనా? అవి యూడకున్నమానె, ముందు మీప్రాణములూడకుండు నట్లు గాపాడుకొనుఁడు. (తన శరీరము విదలింప బంధనము వీడిపోవును.) దురాత్ములారా! ఇఁక నాప్రతాపాగ్నిఁ జూడుఁడు. (అనివారలఁ జావఁగొట్టి) ఏమీ యాశ్చర్యము! అగ్నిదేవుఁడు నాతండ్రికాప్తుఁడగుటవలన, నాకావంతయు నగ్ని బాధఁ గలుగఁజేయక చక్కని శీతలత్వముఁ గలిగి యుండును. కాదు కాదు. ఇదంతయు సీతారాముల యనుగ్రహము. ఇంక నాలసింపనేల? నేను వచ్చి నందులకు గుర్తుగ లంకానగరమంతయు దహించి పోయెదఁగాక. (పురవీథు లంగాల్చుచు లోనికేగి మరలఁ బ్రవేశించి) దావాగ్నికీలలతో లంకానగ రము భస్మీపటలమగుచున్నది. పట్టణమంతయు భయంకరారావములతోఁ బ్రతిధ్వనులీనుచు పొగవారినది. నాకార్యము సమాప్తినొందెను. సము ద్రమున నగ్నిఁ జల్లార్చుకొని శ్రీరామ సన్నిధానమునకుఁ బోయెదఁగాక.

(నిష్క్రమించును.)

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

సంపూర్ణ రామాయణము.

షష్ఠాంకము.

ప్రథమదృశ్యము—మాల్యవంతము.

[రాముఁడు, లక్ష్మణుఁడు, సుగ్రీవుఁడు, అంగదుఁడు, ఆంజనేయుఁడు మొదలగు వానరులు ప్రవేశము]

రాము—(సంతోషముతో) హనుమా! సీతాదేవి శుభవార్తఁ జెప్పినదేగాక, నామె శిరోభూషణమునుగూడ నాసవాలుగ దెచ్చి నాకిచ్చిన నీభక్తివిశేషములఁ గొనియాడఁ దరముఁగాదుగదా? అసల వృత్తాంతమేమి?

ఆంజ—చిత్తము దేవా! మేఘనాదుని బ్రహ్మాస్త్రమునకే నేఁ గట్టువడి సీతాపహరణ మహాపాతకుండగు, రావణు నాస్థానమలంకరించి, వానిని నరకుసేయక నయభయంబులనెంతయో నీతిగఱపితిని. దురాత్ముఁడు నావాక్యములు చెడచెవింబెట్టి పాపరోషభీషణదుర్నిరీక్షుఁడై, చంద్రాయుధము నాపైనెత్తఁబోయెను. అంత, వానిసోదరుఁడగు విభీషణుఁడు వారించి, ధర్మములుపదేశించి, దూతను జంపఁగూడదని బోధింపవల్లెయని, మదీయవాలంబు ననలార్పితంబు గావింపుఁడని రాక్షసేంద్రుఁడు శాసించెను. రక్కసులు నావాలమున కగ్నిముట్టించిరి. మీకృపావలోకనమున నగ్ని నన్ను దహింపకుండుటచే, వచ్చినందులకు మచ్చుఁజూపించి పోవుట శూరులలక్షణమని లంకాదహన మొనరించి మీసన్నిధానమున కరుదెంచితిని! ఇదియే వృత్తాంతము.

రాము—లక్ష్మణా! నాధనుర్బాణ తూణీరముల నిటఁ దెమ్ము. నేనొక్కండనె బోయి లంకానగరము భూపతితముఁ గావించి జానకినిఁ దోడ్కొనివచ్చెద.

సుగ్రీ—రామచంద్రా! మీ కింత శ్రమయేల? ఈదాసుండు లేఁడా? సమస్తవానరానీకముతోఁ దండువెడలి దశకంఠలుంఠన మొనర్చి మాయమ్మను గొనివచ్చెద.

అంజ—దేవా! మీయనుజ్ఞ లేక మాడివచ్చితినిగాని, యశోకవనముతోఁ గూడఁ బెల్లగించి, నాతల్లినిటకుఁ దోడ్కొని రాకుందునా? ఇప్పుడైన మించినదేమి? రామశరాగ్ని కాహుతిగా నలయుచున్న లంకాపట్టణముఁ జేరుటే ముందు కర్తవ్యము.

లక్ష్మ—అదియే ముందు నిర్ణయింపవలసినది.

రాము—సుగ్రీవా! ఏది కర్తవ్యము?

సుగ్రీ—దేవా! దుర్వార కల్లోలసంకీర్ణ మగునట్టి సముద్రమున వారధిఁ గట్టుట యవశ్యము.

(లోపలనుండి, శ్రీరామచంద్రా! మాంపాహి మాంపాహి.)

రాము—సుగ్రీవా! ఆర్యుఁడెవ్వఁడో "పాహి పాహి" యని నన్నువేఁడుకొనుచున్నాఁడు. పోయి చూచిరమ్ము.

సుగ్రీ—(లోనికేగి మరలవచ్చి) రామచంద్రా! దైత్యుఁడొకఁడు తన పరివారమును వెంటఁబెట్టుకొనివచ్చి, మిమ్ము శరణుఁ గోరుచున్నాఁడు.

లక్ష్మ—ఏమీ! రాక్షసుఁడా! నేఁబోయి వానిని తుదముట్టింపఁ జేసెదను.

రాము—వీరులారా! త్వరపడకుఁడు. రాక్షసుఁడైన మహాత్ముఁడైన శరణార్థిని రక్షించుట కర్తవ్యము. అంగదా! నీవుపోయి వానినిటకుఁ గొనిరమ్ము.

అంగ.—చిత్తము. (లోనికేగి విభీషణునితోఁ దిరిగి ప్రవేశము)

విభీ—

సీ॥ సీతామనఃకామ! శ్రీభరతోద్దామ!
పరశురామ విరామ! శరణు శరణు
నీలనీరదగాత్ర! నిర్జరాదిస్తోత్ర!
జ్వలనార్కశశినేత్ర! శరణు శరణు
సుగ్రీవ పరిరక్ష! సురవైరికులశిక్ష
కరుణాంచితకటాక్ష! శరణు శరణు

వాలిమర్దనవీర । పాలితమునిదార
శరణైకులోద్ధార! । శరణు శరణు
గీ॥ చండఖరదూషణ విదార! । శరణు శరణు
దురితమారీచ సంహార! । శరణు శరణు
చటులహరచాప ప్రవిదార! । శరణు శరణు
శరణు శ్రీరామ! రఘురామ! । శరణు శరణు॥

(రాముని పాదములపైఁ బడును)

రాము—(వానిమూర్ధమున చేయిబెట్టి)

ఉ॥ ఇచ్చితినార్యుఁడా! యభయ । మిచ్చితి నాతలిదండ్రులాన; నీ
వెచ్చటనుండి వచ్చితివి? యెవ్వఁ । డు నీకపకారి? వాని నా
మోచ్చరణంబు సేయుము, మ । హోదధిఁ జాగిన; స్వర్గలోకముం
జొచ్చిన; వానిమస్తకముఁ । జూర్ణముఁ జేసెద నిన్నుఁగాచెదన్॥

(వానివీపుపైఁ జఱచును.

సుగ్రీ—రామచంద్రా! ఇతఁడు రాక్షసుఁడు. విచారింపక నభయమిచ్చుటఁదగునా యని మాప్రార్థన.

లక్ష్మ—అన్నా! ఇతండు మారీచవంశజుఁడై, శత్రుశేషముఁ దీర్చుకొనవచ్చిన మాయావియని నాకనుమానము.

రాము—ఎవ్వఁడైననేమి? మనల శరణుగోరినవాఁడు మనకాప్తమిత్రుఁడు. కృత్రిమవేషధారులు నాకరస్పర్శమాత్రముననే భస్మీపటల మగుదురుసుమా! అయ్యా! ఇంక నీభయకారణమేమియో చెప్పుము. నీవెవ్వఁడవు?

విభీ—శ్రీరామచంద్రా! దురాత్ముఁడగు రావణానుజుఁడను. విభీషణనామధేయుఁడను.

సుగ్రీ—హనుమా! నీకుఁ దెలియనిదేమున్నది. ఇతఁడా విభీషణుఁడని దృఢముగ జెప్పఁగలవా?

ఆంజ—అయ్యా! సుగ్రీవా! మహాత్మా! రామా! వీనిని నేనెఱుంగుదును. ఇతఁడు ధర్మబద్ధుఁడు. నీతివిశారదుఁడు. దైత్యకుల భూషణుఁడు. ఈవిభీషణుఁడు శ్రీరామ పక్షపాతియై, రావణునకు ధర్మోపదేశముఁ జేయ, నతండీపూజ్యుని

ధిక్కరించి యవమానించి యుండును. కావున, నిప్పుడెంతయు రామానుగ్రహపాత్రుఁడను.

రాము—విభీషణా! ఇంక నీదీనచరిత్రము వినిపింపుము.

విభీ—సీతారామా! మారుతి వచించినట్లు, రావణుఁడు కుపితమానసుఁడై వైరినామోచ్చారణ పాతకుండవగు నీమొగముఁ జూడరాదని నిండోలగంబున తన వామపాదాహతి నన్నుఁ దన్నెను. వెంటనే వాని లంకారాజ్యమును వానిని శపించి, విష్ణ్వంశ సంభూతులగు మిమ్ము దర్శించి, యనుగ్రహము సంపాదించి, తరింపవలెనని ప్రార్థింప వచ్చితిని.

రాము—పౌలస్త్యా! నీవింతటివాఁడవంటి మాకు బహుమాన్యుఁడవైతివి. కొలఁదిదినములలో నిన్ను లంకారాజ్యమున నభిషిక్తునిఁ గావించెదఁగాక.

విభీ—మహాత్మా! ధన్యుండను.

రాము—సుగ్రీవా! ఎల్లిసూర్యోదయమున దర్భశయనుండనై సముద్రునారాధించి ప్రసన్నునిఁ గావించుకొని వారిధిగట్టును దాఁటి యేగెదను. మీరలోపుగఁ దత్ప్రయత్నముల నుండుఁడు. సంధ్యాకాలమైనది. కాలోచితకృత్యములు దీర్చుకొనవలయును. పోవుదము రండు.

సుగ్రీ—చిత్తము. (అందఱు నిష్క్రమింతురు,)

ద్వితీయదృశ్యము—సేతుబంధనము.

[లంకాపరిసరారణ్యభూముల వానరానీకముతో శ్రీరామలక్ష్మణుల ప్రవేశము]

రాము—వానరేశ్వరా! శతయోజన విస్తీర్ణమగు సేతువు సత్యల్పకాలమునఁగట్టి సమస్త వానరానీకముతో దాఁటువెడలిన భవత్సామర్థ్యము ప్రశంసనార్హము గదా?

సుగ్రీ—దేవా! భవత్కృపారస పాత్రులగు ధన్యాత్ముల కసాధ్య మొండుఁగలదా?

రాము—వీరులారా! మనకిప్పుడు కర్తవ్యమేమి?

లక్ష్మ—అగ్రజా! మంత్రాలోచనా దక్షుఁడగు విభీషణుఁ డున్నాఁడుగదా?

రాము—అవును. దైత్యకులభూషణా! విభీషణా! ఇప్పుడు నీయభిప్రాయమేమి?

విభీ—మహాత్మా! చతురోపాయంబు లవనీశ్వరుల కవశ్యాచరణీయములు. కావున,

దైత్యేశ్వరుని చెంత కొకదూతను బంపించి, సామంబున మరల బోధించుట లెస్సగదా ?

లక్ష్మ—విభీషణుని యభిమతము సమంజసము.

సుగ్రీ—దేవా! అందులకు మనయంగదుఁడే తగినవాఁడు.

రాము—మంచిది. తారాత్మజా! నీవా రావణుని సందర్శించి.

మ॥ అవనీదుర్భర ఘోరకుంభశ్రవగు ని । న్నాలంబునం గూల్పఁగా
దివిజారాతిబలాటవీదహనుఁడే । తేరన్ మహాభీక శా
ఘనశాఖుండయి వార్ధిగట్టె; వెససీ । తాదేవి నర్పించి రా
ఘవు నర్పింపుము; శ్రీనివాసమగు లం । కారాజ్యమున్ మాపకన్॥

అని వచించితిమనుము. అందులకతఁడు వ్యతిరిక్తముగ బలికెనేని, సీతాపహరణోద్యోగలంపట భూయిష్ఠుఁడవైన నిన్ను అస్మద్విలయానలాశీలసదృశఘోరాశుగోగ్రానలచ్ఛటల నాహుతి జేసెదనని నొక్కివక్కాణించి, వెడలిరమ్ము. సుగ్రీవా! నీవింక ససైన్యముతో లంకారాజ్యోన్ముఖుండవుకమ్ము. హనుమా! మాయావులగు రాక్షసవ్యూహముల నపరిమత్తుఁడవైన నీవారయుచుండుము. ఇంతలో నంగద రాయబారము తేటతెల్లము గాఁగలదు అంగదా! నీవింకఁ బోయిరమ్ము.

అంగ—చిత్తము.

(యవనికజారును)

తృతీయదృశ్యము—రావణుని యాస్థానము.

[రావణుఁడమాత్యులతో నుచితాసనములఁ గూర్చుండియుండ, నంగదుఁడు నిలువఁబడి యుండును]

రావ—ఓరీ? వలీముఖార్భకా! నీవెవ్వఁడవు?

అంగ—వలీముఖవిభువిధేయా! చెప్పెదవినుము. జగదేకవీరుండనని విఱ్ఱవీగిన నిన్ను, భుజస్కంధమున నిఱికించుకొని, చతుస్సముద్రముల ముంచి, కొనయూపిరితో విడిచివేసిన వానరచక్రవర్తియగు వాలికిగారాబుబిడ్డఁడ. మారీచమథనుని సందేశహరుఁడ.

రావ—ఓరీ! నిన్నిక్కడ కెవరురానిచ్చిరి?

అంగ——నాకొకరి యాజ్ఞయేల? నాకు నేనే వచ్చితిని.

రావ——ఎందులకు?

అంగ——రామసందేశహారుఁడనై వచ్చియుంటినని చెప్పలేదా?

రావ——ఓరీ! రాముఁ డేమనియెను.

అంగ——ఓరీ! సావధానుండవై వినుము.

సీ॥ మాయావియై, భువి । మడసిన మారీచు
చర్మమే మృదుతర । శయ్యఁ గాఁగ
కబంధనేలు సు । గ్రీవుఁడర్కిశిల్
వీక్షానుసారియై । మెలఁగుచుండ
లంకాపురంబు ని । శ్శంకఁ గాల్చిన ధీరుఁ
డంజనీసుతుఁడు తా । నడుగులొత్త
రాక్షసవ్యూహ మా । రణహోమ విశిఖ పా
తము లక్ష్మణుఁడు ప్ర । తాంబు సేయ

గీ॥ రాక్షసావళి మాయ మ । ర్మంబు లెల్ల
శరణుగోరిన మీ విభీ । షణుఁడు నుడువ
రఘుకులాంభోధి చంద్రుఁడు । రాఘవుండు
సవ్వడించు గొల్వుదీరి యు । న్నాఁడు నేఁడు॥

రావ——ఓయీ! ముందు నిన్నిక్కడకుఁ బంపిన కారణమేమి?

అంగ——సీతతోఁ గొన్ని మాటలాడుమని. ఏమనిన,

సీ॥ సీతాపహరణంబుఁ । జెల్లదు, నీయట్టి
దోష్మంతునకుఁ గడు । దోషమనియె
అపరాధమంచును । నవనిజ నర్పించి
కరములు జోడింప । ఘనతయనియె
కాదేని, యస్త్రశ । స్త్రాదులఁ జేఁబట్టి
నలఁగక ననిసేయ । నిలువుమనియె

గీ॥ మెచ్చి, నీ తపమున కజుఁ । డిచ్చినట్టి
శాశ్వతవరంబు నిన్నోమఁ । జాలదనియె
నాలమందు మహేశ్వరుఁ । డడ్డుకొనుచుఁ
దగవుమాలిన నీచావు । దప్పదనియె॥

రావ—ఓయవివేకీ! ఈసందేశముల కేమిగాని, నీతండ్రిని జంపిన నీబాధముని గొలిచి యపవిత్రుఁడ వేలకావలయును. పత్న్యాణవిముక్తికై నాయందుఁ జేరుము. నిన్నా కపికులమున కధినాథునిఁగఁ జేసెద.

అంగ—కైలాసముక్రింద నడఁగి ప్రాణావశిష్టుఁడవైన నీవొక యధమాధముఁడవు గాదా?

రావ—దురాత్మా! వెనుకటి కోఁతిగతియే నీకును బట్టగలదుసుమా?

అంగ—దుర్మదాంధా! అతఁడు నీకలఁ దన్నిసవాలుఁ గినుకనే, నీలంకానగరమంతయు దహించి వచ్చినాఁడు.

రావ—వదరుఁబోతా! ప్రాణము లుండఁజూచుకొని మాటాడుము.

అంగ—అయ్యది దేవుఁడెఱుఁగు. సీతాదేవి నిచ్చెదవా? లేదా?

రావ—మీరుఁ జచ్చినవెనుక.

అంగ—రాక్షసా; ముందు నీచావు నెఱుంగలేకున్నాఁడవు.

చ॥ కపులు మహోగ్రసింహములు । కైవశి పైఁబడి నీదు సైన్యమున్
తపఁదపఁ దాఁకెపండ్లవలె । ధారుణిఁ గూల్చకమున్నె; నీకలన్
కుపిత రఘూద్వహాస్త్రముల । కన్ ఫలహారముఁ గాకమున్నె; నీ
చపలతవాయునా? పొగరుఁ । జచ్చునె? మూర్ఖము వీడిపోవునా?॥

రావ—ఓరీ! దుర్మదాంధా! వీవింకఁ జచ్చితివి. రాక్షసులారా! వీనిని బంధింపుఁడు.

అంగ—ఓరీ! రామాజ్ఞ లేదుగాని, నీసైనికులగాదు. నీతలఁదన్ని పడఁగొట్టకుందునా?

(తెరలో) పట్టుఁడు. కొట్టుఁడు.

అంగ—ఇదె నాప్రతాపముఁ జూడుఁడు. (అందఱను చిందరవందర జేసి పారిపోవును)

(యవనికజారును)

చతుర్థ దృశ్యము—యుద్ధభూమి.

[ధనుష్పాణియై యింద్రజిత్తు ప్రవేశము.]

ఇంద్ర—ఆహా! నిఖిల నిర్జరసంఘ విచ్ఛేదనుండనై, జంభారిని జెఱఁబట్టి గర్వభంగ మొనరించిన మదీయ శరవర్షధారాపాతంబునకు వెఱవక, వెన్నియక, నిలచి పోరాడిన నరవానరులెంతయు మెచ్చఁదగిన వారలేసుమా?

గీ॥ ధీరతఁ యుద్ధాచలేంద్రస । దృశులు కపులు
అరినానీకనాశన । కరులు నరులు
నిశిత శరచాపపాణులై । నిలచిరేని
గెలువఁ జాలరు హరిహరా । దులు నిజంబు॥

వీరట్టి వీరాధివీరులనియే, దుర్మదోద్రేకులై లంకాపురీ దుర్గంబుల కెగఁబ్రాక రక్షోవీరులఁ బెక్కండ్ర హతమార్చిన వానరసైన్యమును, విలయకాలాగ్ని నిభులగు రామలక్ష్మణులను, నాగపాశబద్ధులఁ గావించి పసదూల్చితిని. కాని మరుదినమే బంధవిముక్తులై, మరల హాహాకారంబులఁ బోరాడుచు, రక్కసులఁ జిక్కుపఱచుచు నుక్కడంచుచున్నారు. నేనింక రథారూఢుఁడనై గగనమండలమున కెగసి, మేఘముల చాటునుండి, క్రూరనారాచ పరంపరలు విజృంభింపఁ జేసి నేఁటితో నరవానరుల నంతమొందించి తీరెదఁగాక.

(తెరలో)

మేఘనాదా! నరవానరులదాడి కోర్వలేకున్నాము. రక్షింపుము. రక్షింపుము.

ఇంద్ర—రాక్షసులారా! వెఱువకుఁడు. నేనిదే రణరంగము నలంకరింపఁ బోవుచున్నాను. వారి పటాటోపమింకఁ బటాపంచలుఁ గావించెదఁ జూడుఁడు. (రథమధిష్ఠించి నిష్క్రమించును.)

(లక్ష్మణుఁడు శరచాపములుధరించి ప్రవేశము.)

లక్ష్మ—(కోపోద్రేకుఁడై) ఓవానర సైనికులారా! భీతిల్లకుఁడు. అసమర్థుఁడై, మేఘముల చాటునుండి కృత్రిమ రణకౌశలముఁ బ్రదర్శింపుచున్న మేఘనాదు నిదే మదీయ దారుణాస్త్ర ప్రయోగంబున విగతజీవునిఁ జేసెదఁగాక.

విభీ—(ప్రవేశించి) రామానుజా! దారుణాస్త్రము మేఘనాదునిఁ బొలియింపఁజాలదు. ఆదురాత్ముని ప్రాణాపహరణమున కొంత రహస్యముఁగలదు. మీయధీనమైయున్న యాంగీరస బాణముఁ బ్రయోగించితిరేని, యాదుండగీఁడు భగ్నరథుండై భూమిపైఁ బడును. వెంటనే, భవదీయ బాణాభీలకీలికాజాలంబుల నాపాపాత్ముని భస్మంబు జేయవచ్చును.

లక్ష్మ—విభీషణా! అట్లే యొనర్చెదను. (పైఁజూచి) అరే! దురాత్మా! అసురకులాధమా! ఇంకెందుఁ బోయెదవురా?

గీ॥ పరభయంకర కృత్రిమ । ప్రథితజన్య
విజయ? యుష్మద్భుజాటోప । విక్రమము నిక
వ్యర్థమై, భగ్నరథుండవై । యవనిఁ గూలఁ
గలవు, యాంగీరసమగు పృ । షత్కమిదిగో!॥

(బాణము విడువ భగ్నరథుఁడై యింద్రజిత్తు భూమిపైఁ బడును)

ఇంద్ర—(లేచి) ఏమియాశ్చర్యము? ఆంగీరసబాణప్రయోగంబునఁ బయల్పడు మదీయరణవ్యాపారకృత్రిమ మీ నరుండెట్లు గ్రహించెనోకదా? (తిరిగి చూచి) హా! ఇంకేమున్నది? రాజద్రోహియగు విభీషణుఁడే యింతఁ జేసెను. (కను లెఱ్ఱఁ జేసి) ఓరీ! రాజద్రోహీ! భ్రాతృద్రోహీ!

గీ॥ కులముఁ జెడఁబుట్టి, నరవాన । రులను గూర్చి
దాహమూరక, నా పిన । తండ్రివయ్యు
మర్మములు దేటపఱచి, నీ । మాట మాన
కొండెడనగు నిన్నుఁ జంపెద । నుండుమోరి!॥

విభీ—ఓరీ! గర్వాంధకారసంచారా! నాఁడు నీతండ్రితోఁ జెప్పి నీవును నన్నధిక్షేపించి ధిక్కరించిన పిమ్మటనే వచ్చితిని. ఆర్తరక్షాపరాయణుఁడగు రామచంద్రుని శరణుఁ జొచ్చితిని. నాకెందునుఁ గొఱఁత లేదు. నేనిప్పటికిని ధర్మబద్ధుఁడను. ధర్మేతరులై స్వకులనాశనమునకు మీరే ముందంజ వేసియున్నారు. ఇప్పటికైన మించినది లేదు. రాముఁడే నారాయణుఁడని గ్రహించితివేని.

గీ॥ బుడుతా! నీ విప్పటికినైన । బుద్ధిఁ గలిగి
పోయి, నీ తండ్రి కెంతయు । బోధఁ జేసి
యవనిజాతను రాముల । కప్పగించి
శరణుఁ జొచ్చిన సంధిపొ । సంగఁగలదు॥

ఇంద్ర—దురాత్మా! తొందరఁబడకుము. ముందు రామానుజునిఁ బొలియించి, పిదప నీమాటలాలించెదను. ఓరీ! నరాధమా! భగ్నరథుండనైతినని సంతసింపకుము. ఇంక నీగతి విచారించుకొమ్ము. నరవానరుల నాగపాశబద్ధుల గావించిన మేఘనాథుఁ డితండని మాత్రము యోచించుకొని మఱి నిలువుము.

లక్ష్మ—ఓరీ! ఆసురదానికంటె నధమవృత్తి నవలంబించిన శూరమ్మన్యుఁడవగు నిన్ను నేనెఱుంగనా? వంటయింటికుందేలువలెఁ జిక్కిన నీగతి యేమగునో ముందూహించుకొనుము. ముఖాముఖిగఁ బోరాడు పురుషసింహుండవేని, కాలికి బుద్ధిఁ జెప్పకొనక, నన్ను దాఁకి జయించిన నీవొక శూరుండవే సుమా? (అనుబంధము 23

ఇంద్ర—ఓ యల్పప్రజ్ఞాధురంధరా? నన్నెవ్వనిఁగ భావించితివో సుమీ! (అనుబంధము 24)

గీ॥ అష్టదిక్పతులను గెల్చి । నట్టివాఁడ
భవుని మెప్పించి వరములఁ । బడసినాఁడఁ
దోఁకఁ గాల్పించి కోఁతినిఁ । దోలినాఁడ
జిష్ణుఁడ! నీవేడ? నాతోడ । సమరమేడ?॥

లక్ష్మ—నిశాచరాధమా? పరబల గర్వాంధకారమున నీవొనరించిన మహాపాతకములకు ఫలము, ప్రళయనిర్ఘాత నిభంబగు మదీయ దివ్యాస్త్రమున నిన్నుఁ దూలించెద నిలువుము. మాటలతోనేమి? శరము సంధింపుము.

ఇంద్ర—ఏమి నీపొగరుఁబోతుఁదనము. మృత్యువు తలవిరియఁబోసికొని నీనెత్తినఁ గూరుచుండ నామాటలేల వినెదవు? ఇంక సంసిద్ధుఁడవు కమ్ము. (బాణ మెక్కుపెట్టుచుండును.)

లక్ష్మ—(బాణము సంధించి)

గీ॥ దాశరథుఁడు విష్ణ్వవ । తారుఁడేని
సీతసాధ్వీమహాశ్మ్రసు । శీలయేని
భార్గవవిరాము నమ్మిన । వాఁడనేని
చెనటి! యీబాణవహ్నిఁ జ । చ్చెదవుగాక॥

ఇంద్ర—హా! హా! (అని నేలఁగూలును)

(తెరపడును.)

పంచమదృశ్యము—రణరంగము.

[లక్ష్మణునిఁ దొడలపై నిడికొని రాముఁడు కూర్చుండి యుండును. వానరులు దీనవదనములతో నిలువఁబడి యుందురు.]

రాము—హా! మనుకులాంభోధిరాకాసుధాకరా! హా! జగత్కంటకాసురమార రణవిహారా! హా! నిరంతర ధర్మకర్మాచరణ పరంపరా! హా! భయం

కరాహవ జయంకరా! హా! మదాజ్ఞానుచరా! హా! సౌమిత్రికుమారా! హా! సోదరా! సమరవ్యాపార వీరరుద్రావతారప్రభాజ్వలితోద్భయంకరుఁడవయ్యు, దానవాశుగహతిని మూర్ఛమునిండియున్న నిన్నుఁజూచి ప్రాణంబులెట్లు భరింతును? ఎంతని దుఃఖింతును? నీకన్నదమ్ములవిచ్చి కూడకున్న నెబ్బంగిసహింతును? (అనుబంధము 25)

హా! నేనెంత పాపకర్ముండను? ఎట్టిదుర్ముహూర్తమున జన్మించితినో కాని, నాజన్మమాత్మీయులకేగాక, సమస్తలోకములకును విషాదకరముగనే పరిణమించుచున్నది కదా?

సీ॥ నే మహాటవి కేగ । రామ! రామా యంచు
నడలుచు స్వర్గంబు । కఱిగెఁ దండ్రి
కడుపు దుఃఖముఁ శోకఁ । గాంచుచుఁ దివి కేగె
నెంచిన మోహముగా । నుండెఁ దల్లి
నా రాకఁ జూచుచు । నావలెనే జటా
వల్కలధారియై । భరతుఁ డుండె
మాంతీవనాంతాని । మనుచుండ నోట, సా
ధ్వీశిరోమణి పరా । ధీనయయ్యె
గీ॥ ఊర్మిళాదేవియందున । నూర్మిలేక
రాజ్యభోగాదులందు వి । రాగుఁడయ్యె
నింత కాలము నావెంట । నిడుమలొంది
ధాత్రి మూర్ఛిల్లె నేఁడు సౌ । మిత్రిఁ గూడ॥

ఈవిధముగ నెల్లరకు వ్యసనకరుండనై జీవించుకంటె, మత్ప్రాణత్యాగమే మేలని తోఁచుచున్నది. హా! తమ్ముఁడా! సౌమిత్రీ! నీయట్టి నిర్మలాంతరంగుని, నీయట్టి భ్రాతృచరణకమలసేవాపరతంత్రుని, నీయట్టిదివ్యమంగళాకారుని, నీయట్టి రణవిద్యాప్రవీణుని, నీపాలిటఁ గాలుండనై, నిన్ను దండకాటవికిఁ గొనితెచ్చి, నిద్రాహారములకు దూరమొనరించి, నీజీవితమంతయు నాసేవకావృత్తియందు నియోగించి, యలయించిన దానికిందోడు, దశకంఠుని క్రూరనారాచమున మూర్ఛిల్లి, కరకురానేలఁ బండి, మేనెల్ల ధూళిగమ్మ, నోటనురుగులు గ్రక్కుచుఁ బడియున్న నిన్నుఁజూచి, విలపించుమని, నా

నుదుట నలువ పూనుచు పంక్తులుఁ దీర్చి వ్రాసియుండనోపు. హా! సోదరా! మూర్ఛనుండిలేచి నీవు నాదండ నలరుభాగ్య మీయభాగ్యునకున్నదో లేదో కదా? (తూర్పువైపుఁ దిలకించి) అయ్యో! సూర్యోదయమునకింక ఘడియ కాలమున్నది. అరుణోదయమునకుఁ బూర్వమే యాంజనేయుఁడు ద్రోణాద్రిఁగొనివచ్చి నిన్ను సజీవునిఁ జేయునా? మరల రామలక్ష్మణ బాణాగ్నులు విజృంభించునా? లంకానగరము బూదిపాలగునా? సీతారామలక్ష్మణు లయోధ్యకేగునా? విధినిర్ణీతమెట్లున్నదో కదా? హా! అనుజా! సుమిత్రానందనా! (లక్ష్మణునిపైఁ బడును.)

సుగ్రీ—(తనలో) అకటా! తెల్లవాఱుటకుఁ గొంచెముగూడ లేనట్లున్నది. ద్రోణాద్రికరిగిన వాయుపుత్రుని జాడయే కానరాకున్నది. రాముని దుఃఖము మితిమీఱిపోవుచున్నది. ఈవిపత్సాగరమెట్టుల నీదువారమో కదా?

విభీ—సుగ్రీవా! రామచంద్రుఁడుగూడ స్మృతిఁదప్పి పడియున్నవాఁడు. మారుతి జాడలేదు. సూర్యోదయకాల మాసన్నమగుచున్నది. మనకెట్లు తెల్లవారునో కదా?

సుగ్రీ—విభీషణా! ఏమని చెప్పుదును? ఏమి చేయుదును?

రాము—(లేచి) ఓసుగ్రీవాదులారా! ఆంజనేయుఁ డింకను రాలేదుగా?

సుగ్రీ—ప్రభూ! ఈపాటికి వచ్చుచుండును.

రాము—(దిశలఁ బరికించి) హా! హా! ఇంకేమున్నది. తూర్పు రేఖలుఁ దెల్లవాఱుచున్నవి. ఇంకెక్కడి ద్రోణాద్రి? ఇంకెక్కడి సోదరుఁడు. ఇంక మీ మీ దారిఁ జూచుకొనుఁడు. అల్లదే! దిశలంతకంతకుఁ దెల్లవాఱుచున్నవి. కులకర్త యయ్యు, భాస్కరుఁడే నాకపకారము చేయుచున్నాఁడు. కావున, వీనిప్రల్లద మడంచి, రాముని ప్రాణమునకు స్వస్తి చెప్పెదఁగాక. (కోపముతో) ఓయీ! చండకరా! ఏమి నీకండకావరము?

శా. సౌమిత్రుండిలఁగూల, మారుతిజయా । సంరంభుఁడై యద్రి నీ
సీమం జేర్పకమున్న, తమ్ముఁ డుషఃపున । ర్జీవంబులం దాల్చి శ్రీ
రాముం గూడకమున్న, నీవిటుల నా । రా! క్రూరతన్ దోఁచెదే!
భీమంబైన శరాగ్నికీలలను భ । స్మీభూతమున్ జేతునూ! ॥

(బాణము సంధింపఁబోవును.)

సుగ్రీ—రామచంద్రా! శాంతింపుము. శాంతింపుము. అది ద్రోణాద్రి వెలుంగుc గాని, సూర్యోదయముగాదు. అల్లదే వాయుసుతుండద్రిరాజముం గొనివచ్చుచున్నాcడు.

ఆంజ—(ద్రోణాద్రితోc బ్రవేశించి) రామచంద్రా! ద్రోణాద్రిc గొనివచ్చిన వాయునందనుండిదే నమస్కరించుచున్నాcడు.

రాము—(కౌcగిలించుకొని) నాయనా! మారుతీ! భక్తుcడవన నీవేగదోయీ!

సుగ్రీ—సుషేణా! ఆలస్యమేల? ఈ పర్వతంబునంగల విశల్యకరణిచే సౌమిత్రిని సజీవుని జేసి మాకానందమొసంగుము.

విభీ—సుషేణా! త్వరపడుము.

సుషే—అట్లే యొనర్చెదను. (విశల్యకరణి లక్ష్మణుని నాసికములనుంచును.)

లక్ష్మ—(మూర్ఛనుండి లేచును.)

రాము—(కౌcగిలించుకొని) హా! తమ్ముcడా! లక్ష్మణా! ధన్యుcడనయితింగదా! మారుతీ! నీయుపకారములు మరువందగనవి కావుసుమా?

లక్ష్మ—అన్నా! ఆదశకంఠుcడెందున్నవాcడు?

రాము—లక్ష్మణా! ఆదురాత్ముcడు శక్తిబాణమున నిన్ను మూర్ఛిలc జేసి గృహాభిముఖుcడయ్యెను. నేcడే మదీయబాణాస్త్ర ప్రయోగంబున వాని వదన దశకమును దునుమాడి విజయధ్వజము నెత్తించెదంగాక. సుగ్రీవా! విషాద సాగర నిమగ్నులగు వానరులనెల్ల మేల్కొలిపి, రణాభిముఖులం గావించి రణభేరి మ్రోగింపంజేయుము.

సుగ్రీ—చిత్తము.

రాము—హనుమా! ఆ హవభీమా? (అనుబంధము 23)

(యవనిక జారును.)

షష్ఠమ దృశ్యము—పాతాళహోమవాటిక.

[రావణుcడు తపోనిష్ఠయందుండcగ, నంగదుcడు మండోదరి శిరోజములు పట్టుకొని ప్రవేశము.]

మండో—హా! నాథా! అనాథనాథా! దైత్యనాథా! రక్షింపుము. రక్షింపుము.

అంగ—అరే! దురాత్మా! నిశాచరాధమా?

శా॥ మాయామాయాపుఁడవై హరించితివి, రా । మస్వామి యర్ధాంగి నాఁ
డాయుగ్రాటవి నొంటినుండఁగ, రణ । వ్యాపార శీలుండవై
న్యాయాన్యాయములేక; నీయెదుట లం । కారాజ్యలక్ష్మిన్ భవ
ద్ధ్యాయన్, నేనిదెఁ గొప్పువట్టితిని, నీ । చస్వాంతుఁడా! చూడరా!॥

ఓరీ! పాతాళహోమముఁ బాడుగాను. ప్రళయకృతాంత సదృశులగు నరవానరుల ధాటి కోర్వలేక, పందవై పాఱివచ్చి, పాతాళహోమముఁ జేయుచుంటివి గాని,

గీ॥ పట్టపుందేవి, రోదన । ధ్వనులు సేయ
పౌరుషోద్రిక్తవై, ఘను । ప్రాణసవగుచు
పగఱఁ గోడించి, సతిచె । ఱఁబాప వేల?
మనుజభోజన! లజ్జాభి । మానశూన్య?॥

మండో—(దుఃఖముతో) హా! ప్రాణపతీ! నామొఱాలింపవేల? కన్నెదుటఁ బట్టపుందేవి నొక దురాత్ముఁడు కొప్పువట్టి యీడ్చుచుండ నీకేల కనికరము లేదు. పెండ్లము పరవారిచేఁ గటకటఁ బడుచుండ నీకేల జాలిలేదు? జగదేకవీరుండవగు నీయిల్లాలు పరస్థలమున పరునిచేఁజిక్కి యెలుఁగెత్తి యేడ్చుచుండ రక్షణదక్షమగు నీదక్షిణహస్త మేల విజృంభింపదు? అయ్యో! చెవులు వినరావ? కనులుఁ గానరావ? నీహృదయము వజ్రసన్నిభమా? దివ్యాంతఃపురవాసినిని, లంకానగర పట్టమహిషిని, సురాసురాదులకేనిఁ దేరిచూడరాని శుద్ధాంతనివాసిని- సకల దిక్చక్ర వీరవిజయావతార ప్రళయకృతాంత సదృశాసురేశ్వర రావణసార్వభౌమదేవేరిని, తృణప్రాయుఁడగు వానరుఁడు, వానరాధముఁడు, కేశములఁ బట్టియీడ్చుచుండ, పరిభవించుచుండ, బాధించుచుండ, ముప్పతిప్పలు పెట్టుచుండ, వెడలిరావేల? కోతిని జంపవేల? కేశబంధము విడిపింపవేల? అక్కటా! నాథా! కరుణాసనాథ! నాశిరమొత్త వేదన నొందుచున్నది? నీప్రాణతుల్యందిర నిట్లనాథఁ జేసెదవని కలనైనఁ దలంపనుగదా? ఇదేమిన్యాయము? ఇదేమిపాపము? ఇదేటి పౌరుషము, ఇదేటి మానవ్రతము? తుట్టతుదకింతటి నికృష్టజీవితను జేసితివి, నీవిప్పుడసమర్థుఁడవై, నన్ననాథనుజేయనేల? రాముఁడాదినారాయణుఁడని, అవతార పురుషుఁడని, ఆపదోద్ధారుడని, అసురకుల సంహారుఁడని. నెత్తిన నోరుపె

ట్టుకొని మొత్తుకొనినను, నాహితవాలింపక, నరవానరులతో ఢీకొంటివి! భ్రాతృ, పుత్ర, మిత్రసబాంధవములఁ గోలుపోయితివి. పరాజయమునఁ బాతాళముఁ జొచ్చితివి. నన్నీ యధమాధముని పాలొనర్చి యలయింపు చుంటివి. నాథా! నాథా! నేను నీయర్ధాంగిని, మండోదరిని. కన్నులు విచ్చి చూడుము. ఈ భయంకర దృశ్యమునకు గారకుఁడగువానరుని వధింపుము నన్ను రక్షింపుము. నాథా! రక్షింపుము,

రావ—(చూచి మహాకోపముతో లేచి) అరే! పాపాత్మా! ఇదే చచ్చితివి. (అంగదుని గ్రుద్ది మండోదరిని విడిపించును.)

అంగ—అరే! రావణా! ప్రతిఫలము. (వానిని గ్రుద్దును.)

(హనుమత్సుగ్రీవులు ప్రవేశము.)

రావ—(క్రిందఁబడి లేచి తనలో) హా! తుదకు నాకంతగతి పట్టినది. నేనిప్పుడు వెనుకంజ వేయరాదు. (ప్రకాశముగ) అరే! వానరులారా! రావణచక్రవర్తి రణమునకు సిద్ధమైయున్నాఁడు. నేఁటితో మీకాయువు చెల్లెనని తలంచుఁడు.

హను—ప్లవంగేశ్వరా! మన కార్యము నెఱవేఱినది. ఇప్పుడు కర్తవ్యమేమి?

సుగ్రీ—మనము త్వరితముగ రామానుజుల కీవృత్తాంతముఁ దెలియఁబఱచుటే కర్తవ్యము. అంగదా! పోవుదమురమ్ము. (హనుమత్సుగ్రీవాంగదులు నిష్క్రమింతురు.)

మండో—ప్రాణేశ్వరా! ఇంకనైన రణాభిలాష విడిచి, సీతాదేవిని రామచంద్రున కర్పించి, సంధిఁ గావించుకొనుము. నామాటవినుము. నన్ను మన్నింపుము. యుద్ధమనవసరము. సంధి శ్రేయస్కరము.

రావ—(కోపముతో) ఛీ! ఛీ! ఎట్టిదినోక్తులాడుచుంటివి? ఆవలఁబొమ్ము. (ఆమెను ద్రోసివేసి) నేనిదే నరవానరకటకములను మదీయ బాణాగ్నిలో బూదిఁ జేసి రాకున్న నేను రావణుండనా? (నిష్క్రమించును.)

(తెరపడును.)

సప్తమదృశ్యము—సమరప్రదేశము.

[రావణుండు భగ్నమకుటుండై రథముచెంతఁ బడియుండును]

రావ—హా! చిట్టచివర కెట్టి జగజ్జెట్టి యెంతటి యసమర్థుఁడయ్యెను? ఇంద్రాదిదేవతలజయించి, స్వర్గాదిలోకము లాక్రమించి, కుబేరపుష్పకము సంగ్రహించి, పదునాలుగులోకములు నేకచ్ఛత్రముగఁ బాలించి, నాకంటె నసాధ్యుఁడీరేడులోకంబుల లేఁడనుకొంటినిగాని, యిట్టి ప్రచండపరాక్రమ విక్రమాటోపముఁగల నరవానర వీరకేసరులఁ జూచనైతినిగదా? నిర్జితపరాక్రమాఢ్యుండగు కుంభకర్ణుండును, దేవాంతకుఁడగు మేఘనాదుండును సురారాతి వీరవిజయ రక్షోవీరవాహినీ నాయకులును, వైరివీరబాణాగ్నిలోఁ బూదిబుంగలై స్వర్గమలంకరించినారుకదా? సర్వనాశన మొనర్చుకొని నేనిప్పటికిని లెక్కసేయక శాత్రవుల ధిక్కరించి పోరాడి వేసారిపోయితిని. అదేమి పాపమో కాని, నరవానరులతోఁ బోరునప్పుడు, మనసుచెదరియో ధైర్యముసడలియో, దేహమువడఁకియో, మదీయశరజాలములందొక్కటియైనఁ బగతురఁ బీడించినట్లు కనుపట్టదు. రామబాణంబులు మాత్రము మదీయబాహువులను భగ్నంబుఁజేసియో, కవచాదులుఁ జీల్చియో, మకుటంబులఁ బడఁగూల్చియో, శరీరము నొప్పించియో, నానావిధములఁ గష్టపెట్టుచునేయున్నవి. ఎంతని యుద్ధముసేయుదును? సుంతయిన జయము లభింపదయ్యె. (తలపంకించి) హా! విభీషణా? నీనీతిబోధామృతరసంబు నగ్రోలియున్న నాకీదుర్గతి గలిగియుండదుకదా? మీఁదుమిక్కిలి నిన్నుఁ బరిభవించి, కాలఁదన్ని వెడలనడిపినందుల కిదియే ఫలితము గాఁబోలు? అయ్యో! ఈసర్వనాశమునకు నీకయేకదా మూలకారణము. ఇప్పటికైన భూజాత నామహాత్మునకొసంగిన ముప్పుఁ దప్పునుగదా? (యోచించి గర్వముతో) ఛీ! ఛీ! సర్వారిష్టమైనదిగాక, కంఠగతప్రాణుండనై, కేలవజ్రాయుధ మున్నంతవఱకు నరుల శరణుఁ గోరుదునే?

శా॥ లంకారాజ్యముఁ గాల్చినట్టి ఖలు నా । లంబంబుఁ దూలించెదన్
లంకారాధ్యుని నింద్రజిద్ఘ్నుని దు । ర్వారోగ్ర కోదండునిన్
శంకం గొంకును లేకఁ జంపిననరున్ । సౌమిత్రినిం గూల్చి, ని
శ్శంకన్ రాముని నోటఁబుచ్చి జయమున్ । సాధింతురుద్రుండనై॥

[శ్రీరామలక్ష్మణ హనుమత్సుగ్రీవ విభీషణులు ప్రవేశము]

లక్ష్మ—

శా॥ అన్నా! రావణుఁ డీల్గినాఁడని, రణ । వ్యాపారమున్ మాన్పి నా
వన్నా! కన్గొనుమల్లదే రథసమీ । పంబందు సుత్సాహియై
యున్నాఁ డాలము సేయ, వెండియు నెదో । యుక్తిన్ బ్రయోగింపుమన్;
భిన్నప్రాణునిఁ జేయుమా సురలు ని । ర్భీతాత్ములై యుండఁగన్

విభీ—రామచంద్రా! రావణసంహారముఁ గన్నులారఁ జూచి యానందింపవలయు నని నిఖిలదేవగణంబులు వియన్మార్గమునఁ దోఁచుచున్నారు. ఇంకఁ గాలహరణమేల? దురాత్ముని వధావిధానమునకుఁ గడంగుఁడు.

రాము—ఆహా! రావణ నిర్యాణోత్సవమే జగదానందమని, దేవతలెల్లరు విమానారూఢులై చూచుచున్నారుకదా! వీఁడు జగత్కంటకుఁ డగుటచేతనే దిక్పాలురెల్లరుఁ గూడ వరుదెంచి యున్నారు. పాపభూయిష్ఠుఁడగు దశకంఠ విలుంఠనమే నాకిప్పుడు పరమధర్మము. (రావణునితోడ) ఓరోరి! పరాంగనాపహరణచోరిణా! మనుజభోజనా? రావణా! రణంబునకేతెంచి, భయంబునఁ బరికింపుచు సందిగ్ధవైతి వేమిరా?

చ॥ ధనదునిఁ గెల్చి; దిక్పతుల । ధైర్యము దూల్చి; శచీంద్రునోర్చి; స
న్మునులనదల్చి; కందుకము । పోలిక హేమనగంబు మోసి, యా
వనజభవుం దొసంగినన । వారితమేటివరప్రదాన స
ద్ఘనుఁడవునై, రణావని మొ । గంబునఁ ద్రిప్పెదవేల? దీనుఁడా?॥

లక్ష్మ—ఓరీ? రోషలజ్జాపరాక్రమలవదుర్విదగ్ధా!

గీ॥ ఓరి? నీదురహంకార । ముడిఁగెనేని
యిప్పటికినైన సీతమ్మ । నిచ్చివేసి
శరణు గోరుము మా రామ । చంద్రునెలమి
నసులఁ గాచున్న నిలువు మీ । యాహవమున॥

రావ—ఛే? వానరాధములారా! మహావీరులెందఱో మదీయ ప్రతాపాగ్నికి శలభాయమానులై వీరస్వర్గ మలంకరించిరి. మీరననెంత?

గీ॥ గరుడు సాముఁ ద్రుంపఁ బోవ । దలఁచినట్లు
బెబ్బులిం దాఁక వచ్చిన । పిల్లియట్లు

మదపుటేనుఁగు నాసించు । మనుజునట్లు
కాలమా? మీకు మూడెను । కదలిరండు॥

రాము—రాక్షసాధమా! నీప్రతాప మెవ్వరెఱుంగ రనుకొంటివి?

సీ॥ కార్తవీర్యుని భుజా । స్కంధమ్ములం జిక్కి-
యయ్యయో! యంచు న । ల్లాడినపుడు
జానకీపరిణయో । త్సవమందు హరువిల్లుఁ
బైవేసికొని నేల । వ్రాల్చినపుడు
బలశాలియగు వాలి । వాలాగ్రమునను బం
ధించి, నిన్ జలధుల । ముంచునపుడు
అస్మదగ్రియోధు బా । ణానలజ్వాలకో
ర్వఁగలేక, రణమునఁ । బారినపుడు
గీ॥ ఈపరాక్రమ మీశౌర్య । మీబలంబు
నీప్రగల్భము నీపెల్లి । యెందుఁబోయె?
నేను నిన్ జంపి ధరణిజ । నేలకొన్న
రాముఁడను నేనుఁగాను రా । రావణుండ॥

రావ—ఓహో! నీవు నన్నధిక్షేపింప నర్హుండవే. ఏమంటివేని? నీవు.

సీ॥ స్త్రీహత్య, ఘోరమా । దికమంచుఁ గొంకకఁ
దాటకఁ జంపుట । ధర్మమగునె?
భయపడి, రాజ్యంబు । భరతునకర్పించి
వనులఁ గాపురముంటఁ । బౌరుషంబె.
జనకసౌఖ్యములులేక । శతవృద్ధుఁడైనట్టి
మాఁగిచుఁ జంపుట । మగతనంబె?
చెట్టుచాటున డాగి । గుట్టువెల్వడనీక
వాలినింగూల్చుట । సాహసంబొ?
గీ॥ నీప్రతాపము, నీకీర్తి । నీబలంబు
నీదుధర్మము, నీరాజ । నీతిగుణము
లోకమే చాటుచుండఁగ । లోకులనిటు
నిందఁజేసెద వేల? దు । ర్నీతిపరుఁడ॥

భీరుఁడవై పలుపోక లేలఁబోయెదవు? ఈదశాస్యుని బలశౌర్య రణకౌశలాదులింకఁ జవి చూడఁగలవు. యుద్ధసన్నద్ధుఁడవు గమ్ము. (సమరోత్సాహముఁ జూపును.)

రాము—దురాత్మా! ఇదే కడ తేరితివి. చూడుము. (బాణము వేయును.)

రావ—(దానిని ఖండించి) నీవేటేమైనదో చూచితివా? ఈశరముతో నీవు కడ తేరితివి. నిలువుము. (బాణముఁ బ్రయోగించును.)

రాము—(ఆబాణమును తప్పించుకొని) ఓరీ! ఈదెబ్బతోఁ జచ్చితివి.

రావ—(తప్పించుకొని) నీయల్పాశుగములు నన్నేమి సేయఁగలవు? ఇదే మదీయశర జాలంబులఁ బ్రయోగింపుచున్నాను. నీశక్తినింకఁ జూచుకొనుము.

(అనుబంధము 27)

(ఒండొరులు బాణములు ప్రయోగించుకొందురు.)

రాము—(తనలో) ఔరా! ఏమీచిత్రము? మదీయశరాఘాతమున మస్తకములు తెగియు మొలచుచున్నవి. పోరు ఘోరముగనున్నది. వీఁడెటులఁ జచ్చు మార్గమెట్లోగదా (బాణము వేయును.)

విభీ—(స్వగతము) నేనీసమయమున రావణవధోపాయము రామున కెఱింగింపకున్న ద్రోహి నగుదును. (ప్రకాశముగ) రామచంద్రా! వీనిమరణమున కొకయుపాయమున్నది. బ్రహ్మవర ప్రభావమున నమృతము వీని నాభికమలమునఁ జేరుకొన్నది. కావున, పావకాస్త్ర ప్రయోగమున హృదయకలశముఁ బగుల గొట్టిన వీఁడు మడియఁగలఁడు.

(అనుబంధము. 28)

రాము—మంచిది. అరే! రావణా! ఇంకెందుఁబోయెదవు రా బడబానలసంకాశమగు నీపావకాస్త్రమున విగతజీవుఁడవయ్యెదవు కాక.

(పావకాస్త్రముఁ బ్రయోగింప రావణుఁడు నేలఁ గూలును.)

(యవనిక జారును.)

అష్టమదృశ్యము—త్రికూటాచలము.

[రామానుజులు కపులతోఁ గూర్చుండి యుందురు.]

లక్ష్మ—(స్వగతము) 'సీతామహాదేవిని గొని రాఁ జరిగిన రావణానుజుఁ డింకను రాకున్నవాఁడు. సంపూర్ణవిజయుఁడగు రామచంద్రుఁ డీసంతోషసమయమున నేలకో ఖిన్నుఁడై భూమిని నిందించుచున్నాఁడు. వదనముఁ గళదప్పి యున్నది. వీని యాంతరంగికభావములు సముద్రతరంగములవలెఁ బొరలు

చున్నట్లు తోచుచున్నది. ఈమహాత్ముని బలుకరించి కారణ మడుగుటకే భయమగుచున్నది. కారణమేమైయుండునో కదా? (చప్పుడాలించి వెనుదిరిగి చూచి)అల్లదే మాసీతమ్మతల్లిని విభీషణుడు తోడ్కొని వచ్చుచున్నాడు.

విభీ—(సీతతోఁ బ్రవేశించి) శ్రీరామచంద్రా! భవదాజ్ఞానుసారము సీతామహాదేవి యిదె వచ్చుచున్నది.

సీత—(ప్రవేశించి సంతోషాతిశయముతో) హా! ప్రాణకాంతా! ఎంత కాలమునకు మిమ్ము దర్శింపఁ గలిగితిని. (కౌఁగిలించుకొనఁ బోవును)

రాము—(లేచి దూరముగ బోవుచు) సీతా! సన్నిహింపకుము. దూరము నిలుము.

సీత—హా! ప్రాణేశ్వరా! ఇదేమి నిగ్రహాకారము!

గీ॥ కోపమా? లేక నావల్ల । పాపమా? దు।రంతసంతాపమా? యపూర్వంపు దోస
మా? పురాకృత పుణ్యమా? । మానవతిని సీతనిట్టుల దూరాడ । కిది పాడి!॥

రాము—కాంతా! చెప్పెదవినుము. రావణాపహృతవగు నిన్ను, ప్రాకృతునివలె నేనుఁ జేపట్టి, లోకనిందకుఁ బాత్రుండనై, నిష్కళంకమగు రఘుకులాన్వయమునకుఁ గళంకముఁ దేజాలను. ఇక్ష్వాకు వంశజులుఁ బ్రాణహానికైన నొడ్డుదురుగాని, మానహాని సహింపఁజాలరు. కావున, నీవింక నెచ్చటికైనఁ బొమ్ము.

సీత—హా! పరమేశ్వరా! (మూర్ఛిల్లి మరల లేచి) అక్కటా! దైవమా! నాకుఁ బుట్టినట్టి, నాజీవితమిట్టు దుఃఖభాజనము సేయుచుంటివా? నేను, కలుషాసురాపహృతోదంతయని, దారాపరిగ్రహణ విముఖత్వమును మన్నాధునకుఁ గలిగించి నిర్దయత్వము వహింపఁజేసితివా? అస్మత్ప్రాణనాథుని సుచరిత్రమునకేటికి కళంక మాపాదించితినేని, మచ్ఛిరం బీక్షణమున సహస్రశకలంబులు గాకుండునా? హా! ముక్కోటిదేవతలారా! భూమ్యాకాశాది పంచభూతములారా! దేవాదిదేవులారా! సతీసత్య పరీక్ష మీకైనఁ గోచరము గాదా? మీరైన సాక్ష్యమిచ్చి, శ్రీరామచంద్రునితో విన్నవింపరాదా! మీచేతఁ గాకున్నచో, నీపాపాత్మురాలి నింకజీవముతో నుంచనేల? ప్రపంచమునకే భారమగు నాజీవిత మేల నశింపఁజేయరు. పతివలన బహిష్కరింపఁబడిన పాపి నేల భస్మీపటలముఁ జేయరు? హా! ఎంతభయానకము? ఎంతటియాశ్చర్యము? మనోవాక్కాయకర్మంబుల మన్మనంబుఁ శ్రీరామనామామృతపానంబున నొకింత మఱచియుండుట, నాఁడా యాంజనేయుని

ముఖమున వినియున్న మన్నాథుఁడు, రఘురాముఁడు, జానకీ చిత్తచో
రుఁడు, రఘుకులాభరణుఁడు, దశరథరాముఁడే నే నపవిత్రనని పలుక
వినియుంటివా? అవును. చెవులారవినియు నేనింక జీవింపనేల? ఇక్ష్వాకుకులం
బునకుఁ గళంకినగు నేను నశించుటే పరమోత్కృష్టము. సౌఖ్యమా! స్థలాం
తరమునకుఁ బొమ్ము. అనురాగమా! నీవు నానుండి వెడలిపొమ్ము. దుఃఖ
మా! తొలఁగిపొనుము. మోహమా! నన్నుఁ బాసి సాకేతరాముని వరిం
పుము. ఆశాపిశాచమా అంతర్ధానమగుము. జనకా! జనకరాజేంద్రా! ॥
సీతారాజపుత్రిక నింక మఱచిపొమ్ము. తల్లీ! భూదేవీ! నీకడుపునఁ జని
బుట్టినసీతకగు ఱంకు విచారింపకుము. (రామునిఁజూచి) నాథా! పరమకరు
ణాసనాథా! మీరు మీతండ్రియాజ్ఞఁ బాలించితిరి. నేను మీయాజ్ఞ శిర
సావహించెదను. ఇంక నాకీలోకమునఁ దావులేదు. అగ్నిభట్టారకునకు నా
దేహమర్పించెదను. కరుణించి, యగ్నిప్రవేశమునకు నాకనుజ్ఞ నొసంగుఁడు.
మఱఁదీ! లక్ష్మణా! సొదనుఁ బేర్చుము. లెమ్ము. ప్రయత్నింపుము.

లక్ష్మ——(స్వగతము) హా! పాపిష్ఠదైవమా? ఎంతఁ జేసితివి? కలుషాసురానంతర
ముసఁగూడి నీసాధ్వి కట్టిచెట్టగల్పించితివా? ఓబ్రహ్మాదిదేవతలారా!
మీరైన సత్యంబుఁ దేటఁబఱచి యీమహిళాలలామను శ్రీరామానుగ్ర
హపాత్రఁ జేయలేరా! అయ్యో! రామదేవేరిపై మీకుఁగరుణలేదా?

సీత——లక్ష్మణా! నావిషయమై చింతింపవలదు. ముందు చితిఁ బేర్చుము.

లక్ష్మ——అగ్రజా! ఆజ్ఞ.

రాము——ఆమెకోరిక నెఱవేర్పుము.

లక్ష్మ——చిత్తము. (సొదనుఁ బేర్చును. మంటలు ప్రజ్వరిల్లును)

సీత——(మంటలుజూచి) నాథా! కరుణాసనాథా!

గీ॥ చిత్తమేప్రొద్దు మీసేవఁ । నిలుగునేని
జగతియందున నేనొక । సాధ్వినేని
వహ్నిఁజొచ్చియు మీప్రాపుఁ । బడయుదానఁ
బ్రాణములివె గానునాథ! మ । త్ప్రాణనాథ! ॥

(అగ్నిహోత్రుని దరిజేరి) ఓ అగ్నిదేవా!

గీ॥ ఇలను నేనింక దోషభూ । యిష్ఠనేని
సాధ్విగానేని వేగ భ । స్మంబొనర్చి

భూమిభారంబు దీర్చుమో । పుణ్యపురుష !
సర్వమైన పదార్థ మీ । జగతినిండి॥

(అగ్నిం బ్రవేశింప మంటలు జెల్లారి, యందుండి వైశ్వానరుండు సీతతోఁ బ్రత్యక్షమై)

హే ! పరంధామా ! రఘుకుల సార్వభౌమా ! జగదభిరామా ! శ్రీరామా! పతివ్రతాశిరోమణియగు సీతమ్మతల్లియం దెట్టిదోషములులేవు. ఇంకనీ జనకజను బరిగ్రహించి, సాకేతపురంబున కరిగి పట్టాభిషిక్తుండవై, యశోవిశాలుండవై, సర్వమహీమండలముఁ బాలింపుచు నానందవారాశినోలలాడుము. (అగ్నిహోత్రుఁ డదృశ్యుఁడగును. సీత నిలువఁబడి యుండును)

రాము—(సంతోషముతో) హా ! ప్రాణేశ్వరి ! జానకీ! (సీతారాములు కౌఁగిలించుకొనెదరు) జానకీ! దుఃఖింపకుము. నీదృఢాలింగన మహోత్సవమే పట్టాభిషేకము నన్నది. విభీషణా ! నిన్నిలంకా రాజ్యమున కభిషిక్తునిఁ జేసితిని గదా ? దైవానుగ్రహమున శుభోదయము గలిగెనడి. మా వనవాసము గూడ సంపూర్తియైనది! గడువుదాటిన భరతుఁ డగ్నిఁ బ్రవేశింపఁగలఁడు. కావున, మేము పురోన్ముఖుల మగుచున్నాము. నీవును రమ్ము.

విభీ—చిత్తము. (యవనిక జారును)

శ్రీరామచంద్ర పట్టాభిషేకమండపము.

(ఋషులు, వందిమాగధులు, మంత్రులు, సామంతులు మొదలగువారు కొలువుదీరియుండ, శ్రీసీతారామలక్ష్మణ భరత శత్రుఘ్నులు, సుగ్రీవ హనుమద్విభీషణాదులుఁ బ్రవేశము.)

రాము—(ఆంజనేయునిఁ గౌఁగిలించుకొని) ఆంజనేయా ! నీమహోపకారము వర్ణనాతీతముఁ గదా ?

సీ॥ సాధించి, జనకాత్మ । జనుఁ గాంచి, తచ్ఛుభ
వృత్తాంతమును విని । పించితయ్య!
నూరుయోజనముల । వారిధి దాటంగ
సేతువు నిర్మింపఁ । జేసితయ్య!
తెల్లవారకమున్నె । తెచ్చి, సంజీవిని
సౌమిత్రిప్రాణముల్ । సాకితయ్య!

కడుదుర్భరవియోగ । జలధిమున్గెడినాఁడు
సీతనుఁ గూర్చి ర । క్షించితయ్య!

గీ॥ దివిజవైరుల వ్యూహముల్ । ద్రెంచితయ్య?
శాత్రవాళీకములఁబూడి । సలిపితయ్య!
కోరి శ్రీరామ విజయముఁ । గూర్చితయ్య!
భక్తుఁడనఁ నీవె చెల్లుఁగా । పవనతనయ! ॥

వశి—శ్రీరామచంద్రా? పట్టాభిషేకమహోత్సవము నెఱపెదము. సింహాసనమలంకరింపుము.

రాము—చిత్తము. (సింహాసనమునఁ గూర్చుండును.)

వశి—(కిరీటముఁ జేతఁ దీసికొని)

గీ॥ రామ! రాజ్యాదిభోగాళి । రాముఁడవయి
యశఃలితానందకీర్తిఁ జం । ద్రార్కముగను
గలిగి, సత్పుత్రపౌత్రుల । నెలమిఁ గాంచి
రాజ్యమేలుము, దశరథ । రాజతనయ! ॥

(కిరీటమును నెత్తినఁ బెట్టి స్వస్తిఁ జెప్పును)

మంగళము.

అనుబంధములు.

1 దేవతలప్రార్థన — కళ్యాణి, ఆది.

శ్రీవనజాహృదయలోలా — శ్రీరజోద్భవ సురపాలా - శుభకరశీలా - కలుష విదూరా - రిపుహారా॥ శ్రీ॥

నీ మహనీయ చరణా జయజయ సురహితకరుణా - నిఖిలపోషణా - భయ దూరగ కలుషహరణా వారిధిశయనా - అరుణకిరణనయనా అభయమొసగుము॥ శ్రీ॥

2 విష్ణు — బ్యాన్, త్రిశ్రగతి.

శుభముగలుగు సురులనిక నడచెద వెరవమానుడీ - మనుజుడై జనుదెంచెద దేవతలెల్లరు వనచరులై వెలయుడీ - దనుజుల నెల్లను దునుముదు నెలలుడీ॥ శు॥

3 దశరథుడు — సారంగ, ఝంపె.

ఓ రాజఋషివర్య - శ్రీరాముగుణధాము నా రాము నొసగిడియ విడలేను ఘోర॥ నో॥

మనవేడు రాముబాసి బ్రతుకజాల మారకుడని - బ్రహ్మర్షిసత్తమ కృపజూపి - కనుగొనదగునీ॥ నో॥

4 విశ్వామిత్రుడు — బ్యాన్, చతురశ్ర.

ఔరమాటలా హాస్యమా - అసృతంబె చోద్యమా - గుణగణ్య సచివ - దగు మాతో వాదమా - అడిగిన దానగడ నని పలికితి యిపు - డిటు లసృతము నుడువగ దగునా రాజ॥ ఔ॥

5 తాటక — బ్యాగ్, చతురశ్ర

నా వనసమున నిటు - సంచరింప నన్న్వరని తలచితిరో - మీరు మగవారు॥ నా॥
తామసులారా - దాగుగానా - పోరికవా రోకచ్చి నినినా - రాక్షసవేషా ముప్పురనోలిన్ బట్టి హరించెద నా పటిదేవను॥ నా॥

6 దశరథుడు — బ్యాస్, దాదరా

కనుశ్రీ తిగోల్పె హా - నాస్వాంతమందు నా విచారము విషాదము నించెద మెల్లహా॥
ముద్దులీయుమా మోముజూపుమా - విలాసవతీ మన్నింపుము కోమా॥ క॥

7 కైక — బ్యాగ్, చతురశ్ర.

చాలును చాలును పరిహాసములిక నవలబొమ్ము పో మహాత్మా, యిక॥ చా॥
నేనున్నందు మందమతినైతిన్ - యిపుడెఱింగితిని నీతిన్ ఇంక చాలు - నీసాలు సంకేతాలు॥ చా॥

8 సీత—హిందూస్థానితోడి, చతురశ్రి.

మానవతికిని పతియే గాదైవంబను నామనవిని విను శ్రీరఘువంశాన్ - ఓదశరథ నరసుత సీతారామా మహానుభాగా॥ మా॥ నాధా నాకు నీవాత్సల్యం- బేపారంగా నిరిపింపుమనీ పాదాబ్జములె బూజింతున్ - దయగనుమా - దాసరక్షణజనా॥ మా॥

9 శ్రీరాముడు—మోహన, [illegible]జంపె.

ఏలెమ్మా రావనకు - అడవి కాంతి వెన్నెలుగము ఈలీల బెగడొందనేలా సుగుణశీలా॥ ఏ॥
ఆ ఘోరారణ్యములందున నొంటిగా - నడలి పోయెదనని వలదనుచు జెప్పితిని - దుఃఖింపబోకుమీ - సీత - ధరణీపుత్రి విఖ్యాతా సుగుణాలయ - శుభచరిత - వెతలుడుగుము॥ ఏ॥

10 భరతుడు—సింధు[illegible], చాపుతాళము.

ప॥ ఈరాజ్యము నాకేల తీసికొమ్మమ్మా - యింతదోహమా మొనరించితివో!
అ॥ ప॥ ఓ కైకేయీ! దాసీసుతవి: కంటనాశవి: నోచవిదే ఈరాజ్య రమాంపిధరము గానమున నోర్వలేదా సమయన్॥
సాకీ॥ సోదరుల సద్గుణమూర్తి సత్యలోకంబున కీర్తి వహించు ముని మిత్రా ఖండ నారిత రామమూర్తి.
ఆ మహానుభావుని పాద - సేవ [illegible] నాకు - రామునకే యీదేశము పాపి నీవేలు కొనుము॥

11 భరతుడు—బ్యాగ్, త్రిశ్రగతి.

శుభము శుభము మనములనిక జన్మము సుధన్యమూ జయము జయము పాదుకలెంచుయు గుణాకరుని గాంచెన్ ముదమునన్ - వెతలడగెన్ శ్రీవాసుడము రఘువరా॥ శు॥

12 మారీచుడు—బ్యాగ్, ఆది.

ఇది తగదు రావణా - నాపలుకులు వినుసుఖంబు నొందవుమా - దురిత॥ ఇది॥
నిఖిలలోక మాతను గుణవతి సీత నీవిధిగ మూర్ఖత జెఱగొన॥ ఇది॥
జనకజ కామముని పడతిసుమా - దనుజ విరాముండతడు సుమా - విష్ణువము- పను మీకనన్ దురితగతి నడగకన్ - దురితమమా - విరసమా - మరణమూ॥ ఇది॥

13 సీత—సురట, తిత్తాల్.

మనసుబలరెగద కనుంగొనన్ - తళుకులీను బంగారు మృగంబును గనగల గుచే జన్మకు ఫలమా॥ మ॥

కనివినమెప్పుడీ లోకంబుననా - హరిణమిటుల నద్భుతంబు గాలుపన్ శ్వరి
తగితిని మీకరిగెపట్టుడీ - కృపానిలయ చలమింకేల॥ మ॥

14 రాముడు—కాఫీ, తితాల్.

తడయక నిపుడేగువాడ॥ త॥ ఓసతి మత్ప్రాణసతీ సుగుణవతి॥ త॥
పలువిధములు పనుగో - రనాయున కనుగొను మరగడియన్ హరిణముసే
గొని చనుదెంతును - యెప్పుడొక కోరిక గోరక గోరితి విదేహానా ప్రియమొన
గడన్ - వెసజూడుమా॥ త॥

15 లక్ష్మణుడు—హిం॥ తో॥ చతురశ్ర.

ఆమృగిముదరి కరుగకు మదగ్రజ॥ నీవా॥
యెన్నటిపేం ణము సరయము క - ల్పితము జేసె ధృనంబిది ననుజులు॥ నా॥
మోసమయ్యెడిని పోవలదో భాస్కరకులేశా యనువిసదాక్షై - తాృధము లె
ప్వాసు దిరిగెద రరుగకు॥ జా॥

16 రాముడు—శంకరాభరణము, చతురశ్ర.

తెలిపెదను వినుము కనుము యనుజ॥ తె॥
దాని నడచెదను దైత్యుల గెడిపెద॥ తె॥
హరిణముని దె కనుపడి దెత్తును - సతీమణీ మనములర॥ తె॥
రిపులకు గలుగున్ జగంబెటులైన - భయంకరాకృతి నహింపనా సహింతునా-
వారి - లాగుంపనా॥ తె॥

17 సీత—పోని—చతురశ్ర.

హా హృదయేశ్వరా - నన్ బాసితివా॥ హా॥
అడవి నొకంటనై యాపద నొందితివా? యరుగుము మఱంది
నాపతికై - దోగలిగె కష్టముల్॥ హా॥

18 లక్ష్మణుడు—కాఫీ, చతురశ్ర.

మహితదేవదేవులారా॥ మ॥ కృపాపూర్ణులగు మహాత్ములారా ఓదయాళు
లారా॥ మ॥
భయద మహాటవి నొంటిజేసి చనుచుంటిగాన బ్రోవుడీరె॥ మ॥
అనాథరక్షాదక్షులైన మీరనాథ సతిగృపసగయు మంచుడీ - లోకమేలుదు
ముగా - సర్వమును - మీకెగోచరముగా - జానకిని మీస్వాధీనము జేసి -
నేనరుగుచుంటి గరుణ నెటు లరసెదరో॥ మ॥

19 సీత—మధ్యమావతి, చతురశ్ర.

పలుగాకిపనులుసేయకుమ - పాపంబని మదినెంచుమా తులువ॥ ప॥
సచ్చరిత్రతా సాధ్వులతో నీ - సరణినొనర్పన్ జనందగదు॥ ప॥

సాధ్వులనిట్లు జేసిన పాల సహస్రములగు దుర్మదాంధమా వడిజనుమ॥ ప॥
రామచంద్రుడే తెంచిన నినుమాయించును కాల్కొలడిగి పలుగిడుమ॥ ప

20 రాముడు—ఆనందభైరవి, చతురశ్ర.

సురలారా! మునులారా! సతి, సాధుసుశీలను సీతను గనుగొనినారా॥ సు॥
అడవుల వనముల గిరిగుహాలందు - అవనిజజాడం గనిన జెపుడీ॥ సు॥
తరులారా! గిరులారా! వెతగ్గలైవి యోగిపుబాధచేత మనజాలక - నా-
ప్రియసతి - గుణవతి - రఘుకులజునిసతి - కనుగొనినారా - మీరైనక -
అడలుచునేయెడ నిడుములు గుడుచుచు - నుండెనో చెప్పుడీ - యొట్టైనుడీ॥ సు॥

21 లక్ష్మణుడు—బ్యాగ్, త్రిశ్రగతి.

తెలిసె - తెలసె - తులువతనము - గెడపెదనిలురాకుమతి॥ తె॥
దశరథసుతులనగ దుర్బలులటంచు నెంచితో॥ తె॥ [పేర్]
ఓ రాజ్యాంధకార గర్వచిత్తా - మోహాంధకార మత్తచిత్తా [మిశ్ర]
చూడుమా - శరవహ్నిచే - నిను హతమొనరింతురా - కనరా॥ తె॥

22 ఆంజనేయుడు— జంఝూటి, చతురశ్ర.

రామ రామ - సీతారామా - రామ శ్రీరామా॥ రా॥
సాగరంబు దాటనుంటి శుభము లొసగుమా॥ రా॥
దానపోష - పుణ్యపురుష - సత్యభాషణా - నీకృపావలో కనమున
నాకుమోరామా॥ రా॥

23 లక్ష్మణుడు—హంసధ్వని, ఆది.

ప॥ ఛీ! ఛీ! వెన్నె - యిక నిలుమా॥
అ॥ ప॥ మగటిమి - గిలిగిన - తెగవద - రికనికి॥ ఛీ॥
మునిగణంబులను - సనిమిషాదులను
దునిమిన నీపొగ - రణగింతునిక
దనుజలోకమిపుడే - దహించెదక
తృణమున సనిమొన - కనుగొను కుటిలుడ॥ ఛీ

24 ఇంద్రజిత్తు—కాఫీ—చతురశ్ర, ఏకతాళం.

చాల్! చాల్! పరుగిడరా!
సమరతలమునను - స్వర్గముజూడక॥ చా॥
అడవుల నాకల - ములు దిని బ్రతికెడి
వ్యర్థుండవునధ - మాధముండవు
తోడయక వచ్చిన - దారినిబోవక
కళ్లన నిలిచిన - కడతేర్చెదనిద॥ చా॥

25 రాముడు—హిందుస్థానితోడి—చతురశ్రి, ఏకతాళం

ప॥ ఓయనుజా - అసురభిద్రోజా!

అ॥ ప॥ అఖిలలోకపవిత్రా - హా సుమిత్రా సుపుత్రా!

చ॥ హాసుకుమారా - రణజితవీరా - వీరగభీరా - మూర్ఛిల్లితివా॥ ఓ॥
యినకులచంద్రా! సద్గుణసాంద్రా! దనుజ జితేంద్రా!
మనుజదేవేంద్రా!॥ ఓ॥

26 రాముడు—కాఫీ, త్రిపుట.

రాము—ఎంతయు శుభముల నిటుమా - కిచ్చుచున్న యట్టి నిన్నెంతయు నుతి -
యించినసే - మిచ్చినదని యింతునే॥ నె॥

ఆంజ— దేవభవచ్చరణా - జీవములకు దాసుడ్
దేవరకార్యము లొనర్చు - టేవిధి నాకెప్పుడున్॥ దే॥

రాము— దైత్యకులా నీకభిదా - తమ్మునికుప్రాణపోషితా
నిత్యోదయమౌకారా - నీచేతల నల్పమా॥ నెం॥

ఆంజ— రామ! గుణ, స్తోమ! పరం, ధామ! ఘన - శ్యామ! శ్రీ
రామా జగదభిరామా - రామ రాక్షసవిరామ!॥ రా॥

27 రావణుడు—బ్యాన్, తితాల్.

నాధైర్యమును నా సాహసమున్ - నా రణకౌశలమున్ - లోకంబంతయు
నిల్లోలముగా గూఢపుమాపజేయునుగా॥ నా॥
హరిహరాదులను - సురనరులనైనను - రణమునందున్ మున్గుణతుడ్॥ నా॥

28 రాముడు—బ్యాగ్, చతురశ్రి.

ఓయధముడ! యిటు - లేల వదర నన్నెవడని తలచితివో - నీమది॥ నో॥
దానవవంశ - ధ్వంసునితోనా - ఢీకొనగా నాయువు సరిగా - నాకవిరోధీ!
యీదాశరథీ చాపమునంబలి యయ్యెద విదుగో॥ నో॥

29 భరతవాక్యము—బ్యాగ్, చతురశ్రి.

నిగమ వినుతచరితా మంగళమగు॥ విశ్వజనానందిత నమోనమః॥ ని॥
త్రిభువనబలరిపు రావణ దశవదన - నములను దుంచి జగన్నుతిగాంచితివి-
సురల నరులనతి - శోభిలజేసితి - నహాహా భువనములు మనిచితివయ్యా
కౌసలేయసుత వినుతిత చరితా॥ ని॥

సంపూర్ణము.

ఆంధ్ర నాటకములు.

శ్రీరామోద్యోగము	0	8
శ్రీరామవిజయము	0	8
శ్రీరామాశ్వమేధము	0	12
శ్రీకృష్ణతులాభారము	0	12
కనక తార	0	12
శ్రీనివాస కల్యాణము	0	8
లంకాదహనము	0	10
పాదుకా పట్టాభిషేకం	0	12
శతకంఠ రామాయణం	0	12
వేశ్యా మధురం పా 1	1	0
డిటో పా 2	0	12
డిటో పా 3	0	8
వేశ్యాహిత బోధిని	1	0
చతుర చంద్రహాస	0	8
ఆంధ్రపతాకము	0	12
ద్రౌపదీ పరిణయము	0	12
సంగీత సారంగధర	0	12
ఉషాపరిణయము	0	8
విజయబొబ్బిలి	0	12
సంగీత శశిరేఖ	0	12
సావిత్రి	0	12
జయంత జయపాలం	0	8
వైదర్భీవిలాసము	0	12
ప్రమీలార్జునీయము.	0	6
హనుమద్రామ సంగ్రామం	0	10
శమంత పంచకము	0	8
సుశీల నాటకము	0	8
పీష్వానారాయణరావు	0	8
సతీతులసి	1	0
రసపుత్రవిజయం	0	12

ఆంధ్ర నాటకములు.

హస్తినాపురము	0	12
పాండవాజ్ఞాతవాసం	0	8
ప్రతాపసింహ కో॥ చి॥	1	0
మంగతాయి శా॥ బ్ర॥	1	0
శంబుకవధ త్రి॥ రా॥	0	12
కురుక్షేత్ర సంగ్రామం	1	0
తపతీ సంవరణం శా॥ కొం॥	1	0
సంపూర్ణ భారతం పిం॥ స॥	1	4
సుమతీదేవి బ॥ కో॥	0	12
అర్జున ప్రతిజ్ఞ ప్ర॥ వేం॥	0	12
భీమ ప్రతిజ్ఞ క॥ కో॥	0	12
ద్రోణ ప్రతిజ్ఞ జో॥ మృ॥	0	12
అనసూయ శొం॥ గం॥	0	12
రసపుత్రకదనము కొం॥ ల॥	1	0
ప్రభావతీ ప్రద్యుమ్నం హో॥ వేం॥	1	0
సతీ సంయుక్త బా॥ వేం॥	1	0
సువర్ణపాత్ర రా॥ నా॥	1	0
సంస్కారిణి దా॥ పుం॥	1	0
రుక్మిణీ పరిణయం గం॥ సీ॥	1	0
మాళవిక ము॥ చం॥	0	12
కనకతార డిటో	0	12
భక్తతుకారాము త్యా॥ వేం॥	0	12
ససేమిర డిటో	0	12
శ్రీరామ నిర్యాణం బా॥ శి॥	0	8
బుద్ధనాటకము	0	8
తారాబాయి దే॥ తి॥	0	12
మారుతివిజయం కొ॥ పుం॥	0	12
వరవిక్రయం అ॥ నా॥	1	0
కృష్ణసంజయ రాయబారం పె॥వీ॥	0	12

వలయువారు :—

కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

ఆంధ్ర [illegible]లు.

హరిశ్చంద్రాస్యవినోద [illegible]		
[illegible]	0	12
సింహాసనద్వా పం॥ శే॥	1	0
రామరావణ సంగ్రామం ప॥య॥	1	0
[illegible] చంద్రహాస అ॥ పీ॥	0	8
[illegible] సాయకము అ॥ అ॥	0	8
వృద్ధవివాహం గో॥ వేం॥	0	12
రాధాకృష్ణ లీల క॥ వేం॥	0	12
శ్రీమతీదేవి శ్రీ॥ త్రి॥	1	0
[illegible] ॥	0	12
[illegible]మాధవ డం॥ సు॥	0	12
సంపూర్ణరామాయణం మ॥గో॥	1	0
సీతారామ వియోగము	0	12
మాలతీమధుకరం బ॥ స్వా॥	1	0
సీమంతిని ము॥ చం॥	0	12
[illegible]ంగళంగసు కో॥ సూ॥	0	8
[illegible]జయంతీ విలాసం వ॥ శే॥	0	12
[illegible]కళ వ॥ ప॥	1	0
[illegible]ళ పె॥ పీ॥	1	0
బుద్ధిమతీవిలాసం ద్రో	0	12
ఘోరకలి గ॥ సు॥	0	12
సంగీతవిష్ణులీల మ॥ శ్రీ॥	1	0
సంగీత సావిత్రి [illegible]	1	0
పురూరవశ్చక్రవర్తి రాం॥జ॥	1	0
సీతాకల్యాణం బ॥ సీ॥	0	8
ఉత్తరరామచరితం పం॥ సూ॥	0	12
[illegible] ఊటో	0	12
[illegible]రవిలాసము జో॥ వ్యా	0	12
[illegible]		
వేం॥	0	12

[illegible] నాటకములు.

రాణాప్రతాప	1	0

డిటెక్టివు నవలలు.

ప్రతిజ్ఞా పాలనము	1	8
జయాపజయములు	1	8
భూతగృహము పా 1	1	8
భూతగృహము పా 2	1	8
మరకత మంజూష	1	8
రహస్య గోపనము	1	8
మాయావి	1	8
మనోరమ	1	8
మాయావిని	0	12
లక్ష రూపాయిలు	0	12
జీవన్మృత రహస్యము	1	8
సమాన ప్రతిభ	1	8
ఘోరకలి	1	0
గజదొంగ	0	12
బంగారు బరిణె పా 1	1	0
బంగారు బరిణె పా 2	1	0
కాలసర్పము	1	0
పాతాళ గృహము	1	0
వసుంధర	1	0
పేటికాంతర శవము	1	0
వలపులరాణి	1	0
హంతకుడెవడు	0	8
హత్యా విచారము	0	6
దొంగరాముడు	0	12
బుగ్గిరాముడు	0	8
అగ్గిరాముడు	0	8
బతేరాముడు	0	8
సీవేనా	0	12

వలయువారు:— [illegible] రావు,

సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.